## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము : ఇరవై ఏడవ రోజు)

సోమవారము, 22 మార్చి, 1993.

సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది).
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

### ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**REVISED PENSION RULES TO AIDED DEGREE COLLELGE TEACHERS**

217-

"8297-(X)-Q.-Sarvasri B. Venkateswara Pao (Madhira), N. Raghava Reddy (Nakrekal), P. Ramayya (Nidumolu), D. Rajagopal (Achanta), Sivarama Krishna Rao (Badwel), Agisam Veerappa (Nallamada), Gade Venkata Reddy and M. Kodanda Reddy (Musheerabad):- Will the Minister for Higher Education be pleased to state:

(a) whether it is a fact that 1980 Revised Pension Rules are not extended to private degree aided college teachers, despite several assurances by the Government; and

(b) if so, the time by which the Government would issue orders in this regard?

Minister for Higher Education (Sri P. Rajam):- (a) & (b): The issue is under active consideration of the Government. Efforts are being made to issue orders as early as possible.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ మాట అనడం అనేది చాలా రోజుల నుంచి జరుగుతూ వున్నది. దీనిపైన జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వారి సమక్షంలో ఒక మీటింగ్ జరిగి మినిట్స్ కూడా ఉన్నాయి. కావాలంటే చదివి వినిపిస్తాను. విద్యాశాఖమంత్రిగారు అంగీకరించారు. సాధ్యమయినంత త్వరలో చేస్తాము అన్నారు. సాధ్యమయినంత త్వరలో అని ఆనాడు 1991వ సంవత్సరంలో చెప్పారు. దీనిని ఎప్పటి నుంచి వర్తింప చేస్తారు? ఎన్ని రోజులలోగా వర్తింప చేస్తారు? దీనికి సరైన సమాధానం వస్తే అదనంగా అడగవలసిన అవసరం లేదు. ఇది చాలా రోజుల నుంచి వస్తున్నది 1975వ సంవత్సరంలో ప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సును గురించి ఒక ఉత్తర్వు ఇస్తే దానిపైన హైకోర్టుకు వెడితే ఆ సందర్భంలో వచ్చినది. ప్రయివేట్ కళాశాల వాళ్ళకు కూడ వర్తింప చేయాలని అనుకున్నారు. ఇది కోర్టుకు వెళ్ళిన వాళ్ళకు వర్తింప చేశారు. గవర్నమెంట్

*An asterisk before the name indicates confirmation by the Member.

తనకు తాను 58 సంవత్సరాల రిటైర్‌మెంట్ వయస్సును తగ్గిస్తూ చేసింది. అందులో అంతవరకే వర్తింప చేసి వాళ్లకు వర్తింప చేయకపోవడంలో న్యాయం ఏమిటి? దీనిమీద ముఖ్యమంత్రి జనార్దనరెడ్డిగారు గవర్నమెంట్ కాలేజ్ వాళ్ల స్వర్ణోత్సవం సందర్భంలో కూడా చెప్పారు. ఆ తరువాత మీటింగ్ జరిగింది. మినిట్స్ వ్రాయబడి ఉంది. కాబట్టి నేను మనవిచేసేది ఏమిటంటే త్వరలో అన్నారు. ఎప్పటిలోగా వర్తింప చేస్తారు? నిర్దిష్టంగా సమయం చెప్పాలి. టైమ్ బౌండ్ వుండాలి.

శ్రీ పి. రాజం:- అధ్యక్షా. దీనిని సూత్రప్రాయంగా ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది. కొన్ని సాంకేతిక ఇబ్బందుల వలన మేము ఇవ్వలేకపోయాం. వీలైనంత త్వరలోనే ఈ శాసనాన్ని తీసుకువచ్చి అమలుచేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, మంత్రిగారు ఒప్పుకున్నారు. త్వరలోనే అంటే అర్థం ఏమిటో? సాధ్యమయినంత త్వరలో అంటే అర్థం ఏమిటో? ఎన్ని రోజుల లోపల అనేది తెలియులేదు. మంత్రిగారికి అయినా ఇంత సమయంలోపల అని తెలుసునో ఏమో కానీ మాకు మాత్రం తెలియదు. టైమ్ చెప్పడంలో మంత్రిగారికి వున్న ఇబ్బంది ఏమిటి? రెండు నెలలా, మూడు నెలలా, నాలుగు నెలలా ఇంత సమయం అని చెప్పాలి.

శ్రీ పి. రాజం:- అధ్యక్షా, గౌరవనీయ సభ్యులకు ఇప్పుడే మనవిచేశాను. వీలైనంత త్వరలో అని చెప్పాను. అతి త్వరలోనే చెప్పడం జరుగుతుంది. అసెంబ్లీ అయిన తరువాత గౌరవనీయ శాసనసభ్యులు వారి, వారి నియోజక వర్గాలకు వెళ్లి అన్ని గ్రామాలు సందర్శించే లోపల చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- 1980వ సంవత్సరంలో సవరించిన పింఛను నియమావళి లోని అంశాలు ఏమిటి? ఈ అంశాల వలన మన రాష్ట్రంలోని ఏయిడెడ్ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులకు ఎంతవరకు ఉపయోగపడుతున్నది. రివైజ్డ్ పెన్షన్ ఎంత?

శ్రీ పి. రాజం:- అధ్యక్షా, ప్రయివేట్ కళాశాలలోని గ్రాంట్ ఇన్ ఎయిడ్ పోస్టులలో ఉద్యోగముచేస్తున్న వాళ్ల అందరికి ఇది వర్తిస్తుంది. 58 సంవత్సరాలు పూర్తి అయి రిటైర్ అవుతున్న వాళ్లందరికి వర్తిస్తుంది. కోర్టుకు వెళ్లిన వాళ్లకు మాత్రం ఇది వర్తించదు.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- అధ్యక్షా, ఇప్పుడు ఎయిడెడ్ కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీసులో వుండగా పూర్తిగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తున్న మాట వాస్తవమా, కాదా? గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తున్నప్పుడు రిటైర్ అయిన వెంటనే వాళ్ల పింఛను చెల్లించవలయును గదా. ఈ హౌస్‌లో రెండుసార్లు వాగ్దానం చేశారు. వారికి పింఛను ఇస్తామని ఇప్పటికి 13 సంవత్సరాలు అయినది. కాబట్టి ఇస్తే తేదీలతో సహా చెప్పమనండి. లేకపోతే ఎయిడెడ్ కళాశాలలను రద్దు చేసి గవర్నమెంట్ అయినా స్వాధీనం చేసుకోండి. 1980వ సంవత్సరం నుంచీ ఇది నాన్సుడు వ్యవహారం క్రింద జరిగింది. అనేకసార్లు ఈ హౌస్‌లో వాగ్దానం చేయడం జరిగింది. అయినా సరే ఇంకా యాక్టివ్‌గా కన్సిడర్ చేస్తాము అంటున్నారు. పాత పాటే. స్పెసిఫిక్ డేట్ చెబుతారా?

శ్రీ పి. రాజం:- అధ్యక్షా, ఇప్పుడే మనవిచేశాను. కొన్ని సాంకేతిక ఇబ్బందుల వలన దీనిని అమలు చేయలేదు. అతి త్వరలోనే దీనిని అమలుచేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ):- అధ్యక్షా, మంత్రిగారు అంత ఓవెంటిగా మాట్లాడవద్దు. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న వాళ్ళకు పింఛను గురించి అడుగుతున్నాను. కోర్టుకు వెళ్ళిన వాళ్ళకు ఇది వర్తించదు అన్నారు. అంత కక్ష సాధింపు చేయవద్దు. ఎందుకంటే పరిష్కారం కాని విషయాలలో న్యాయస్థానాలకు వెడితే వస్తుందని దానిమీద కోర్టుకు వెళ్ళారు. కోర్టుకు వెళ్ళిన వాళ్ళకు కూడా ఇవ్వండి. రెండవది మంత్రిగారు నియోజకవర్గానికి వెళ్ళి వచ్చే వరకు అన్నారు. దానికి, దీనికి ఏమి సంబంధం. కోర్టుకు వెళ్ళిన వాళ్ళకు ఇవ్వమని అంత కక్షసాధింపు సరైనది కాదు. కోర్టుకు వెళ్ళిన వాళ్ళకు కూడా ఇవ్వాలి.

శ్రీ పి. రాజం:- కక్ష సాధింపు ఏ మాత్రం లేదు. ఎవరయితే కోర్టుకు వెళ్ళారో వారు విత్‌డ్రా చేసుకుంటే వాళ్ళకు కూడా వర్తిస్తుంది

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- 1980వ సంవత్సరంలో ఈ నూతన పింఛను స్కీము పెట్టారు. అంతకు పూర్వం వున్న స్లాబ్ సిస్టమ్ని మార్చి వేశారు. వారు ఎప్పటి నుంచో ఆందోళన చేస్తున్నారు. వయస్సుకు సంబంధించి హైకోర్టుకు వెళ్ళిన తరువాత హైకోర్టు ఒక తీర్పు ఇచ్చింది. వాళ్ళకు అయితే వర్తింపచేశారు. తమాషా అది. 58 సంవత్సరాలకు రిటైర్ అయిన వాళ్ళకు వర్తింప వేయాలి. నేను తేదీతో సహా చెబుతాను. 1991వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో శ్రీ జనార్ధనరెడ్డిగారు విజయవాడలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశంలో మాట్లాడుతూ స్పష్టంగా చెప్పినది ఏమిటంటే 15 రోజులలో వర్తింప చేస్తాము అన్నారు. టైమ్ బౌండ్ ఎందుకు చెబుతున్నాను. అంటే క్రిందటి సంవత్సరం 18.10.91న ఫాక్టో నాయకులతో ఒక సమావేశం జరిగింది. ఆ సందర్భంలో ఆర్డినెన్స్ ద్వారా తేవలయునా, లేక బిల్లుద్వారా తేవలయునా అనేది అడ్వకేట్ జనరల్‌తో ఆలోచించి వెంటనే తీసుకువస్తామని చెప్పారు. ఇది అవునో, కాదో చెప్పమనండి. ఇప్పుడు మరల అదే చెబుతున్నారు. అందుకని నేను మనవిచేసేది ఏమిటంటే ఒక టైమ్ బౌండ్ వుండాలి. ఎప్పటి నుంచి వర్తింప చేస్తారు? యూనివర్శిటీలకు వర్తింప చేశారు. దానికి ఎలా వర్తింప చేశారు అంటే ఎం.సెట్.ను మేము బహిష్కరిస్తామని వాళ్ళు హెచ్చరిక చేసిన తరువాత అప్పుడు వాళ్ళకు వర్తింప చేశారు. 1.4.1992 నుంచి వర్తింప చేశారు. కాబట్టి నేను అనేది ఏమిటంటే వారు మాటలు చెబుతున్నారు. ఇంతకంటే అన్యాయం ఏమి ఉన్నది. 1975వ సంవత్సరం నుంచి నానుతూ, నానుతూ అప్పటి నుంచి ఇప్పటి వరకూ యివ్వకుండా వుండడం అనేది అన్యాయం చేయడం కాదా? ఆనాటి ముఖ్యమంత్రిగారు 1991 ఫిబ్రవరిలో ప్రకటించారు. ఆ తర్వాత 11వ నెలలో జరిగిన ఫ్యాప్టో సమావేశంలో అంగీకరించారు. యూనివర్సిటీలు హెచ్చరిక చేస్తే అంగీకరించారు. కాబట్టి టైం బౌండు వుండాలి. ఎప్పటి నుంచి వర్తింపజేస్తారు?

శ్రీ పి. రాజం:- గౌరవ మాజీ ముఖ్యమంత్రిగారు ఏదయితే చెప్పారో అది నూరు శాతం వర్తింపచేస్తాము. వీలయినంతవరకు గౌరవసభ్యులు వెంకటేశ్వరరావుగారు చెప్పింది సూత్రప్రాయంగా కేబినెట్‌లో అంగీకరించడం జరిగింది. అతి త్వరలో వర్తింపజేస్తాం.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— ఎప్పటి నుంచి? 1–4–92 నుంచా? రెండవ ప్రశ్నకు సమాధానం చెప్పండి.

శ్రీ పి. రాజం:— తేది 1–11–92 నుంచి అమలు చేస్తాం.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— ఇది చాలా అన్యాయం. 1–11–92 నుంచి అమలు చేయడం అన్యాయం.

### చిన్నపావని వ్యవసాయ క్షేత్రాన్ని మూసివేయుట

218—

*8316—సర్వశ్రీ ఎం. మహీధర్ రెడ్డి (కందుకూరు), గాదె వెంకటరెడ్డి, బూర్నగడ్డ వేదవ్యాస్ (మల్లేశ్వరం):— వ్యవసాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లా, చిన్నపావని వ్యవసాయ క్షేత్రాన్ని మూసివేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, దానికి గల కారణములేవి;

(ఇ) ఆ క్షేత్రాన్ని ఏదైనా యితర ఏజెన్సీకి అప్పగించుటకు ఏదేని ప్రతిపాదన కలదా?

వ్యవసాయశాఖామాత్యులు (శ్రీ కె. జానారెడ్డి):— (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) లేదండీ.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి:— అధ్యక్షా, చిన్నపావని వ్యవసాయక్షేత్రాన్ని మూసివేసే ప్రతిపాదన లేదని మంత్రిగారన్నారు. కాని దీనిని గత సంవత్సరంలో 100 ఎకరాలతో విస్తృతపరచాలన్నారు. పోయిన సంవత్సరం 40 ఎకరాలతో వృద్ధి చేస్తే, ఈ సంవత్సరం 18 ఎకరాలకు మాత్రమే లిమిట్‌చేశారు. దీనిని బట్టి చూస్తే దీనిని మూసివేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని రైతులు భావిస్తున్నారు. దీనిని 100 ఎకరాలకు పెంచుతారా లేదా?

రెండవది, ట్రాక్టర్లు, యితర సామగ్రి స్టాకు పరిస్థితిలో వున్నాయి. వాటికి 30వేల రూపాయలు కేటాయించడం జరిగింది. ఆ నిధులు ఎక్కడ ఖర్చుపెట్టారు? దుర్వినియోగం జరిగిన మాట వాస్తవమేనా? కాదా?

మూడవది, హార్టికల్చరు, ఆయిల్ సీడ్, సెరికల్చరు శాఖలకు ఈ విత్తనాభివృద్ధి క్షేత్రాన్ని అప్పగించాలనే ప్రతిపాదన ఏదైనా వుందా? లేదా?

శ్రీ కె. జానారెడ్డి:– అధ్యక్షా, మూసివేసే ప్రతిపాదన ఏదీ లేదు. కాని ప్రాజెక్టులో నీళ్ళు లేనందున, టెయిల్ ఎండులో వున్నందున ఎక్కువ ఎకరాలు చేయడం వీలుపడక తక్కువ ఎకరాలకు పరిమితం చేయడం జరిగింది. అయినప్పటికీ ఫారం మొత్తం ఉపయోగంలోకి తెచ్చి ప్రభుత్వానికి ఆదాయం తేవడానికి డిపార్ట్‌మెంటల్‌గా పనిచేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతోంది. వీలయినంత ఎక్కువ భూమిని సేద్యంలోకి తీసుకువచ్చి, ఫారంను యుటిలైజు చేస్తామని మనవిచేస్తున్నాను. తదుపరి, యింప్లిమెంటు యితర విషయాలన్నీ కూడ పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి:– ప్రకాశం జిల్లా పూర్తిగా వెనుకబడిన జిల్లా. అందుకని, దీనిని 100 ఎకరాలకు అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటారా? అలా చేయడానికి చర్యలు తీసుకుంటారా? అలా చేయడానికి స్పష్టమైన హామీ యివ్వాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:– ఇతర ఏజెన్సీలకు యిచ్చే ప్రతిపాదన ఏదీ లేదు. మొత్తం భూమిని వినియోగంలోకి తెచ్చి, సీడ్ ఫారం బాగా వృద్ధి చేయాలని ప్రభుత్వ ఉద్దేశం. అది చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాం.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):– మనరాష్ట్రంలో విత్తనాల కొరత బాగా వుందన్న మాట వాస్తవమా? అయితే నీటికొరత లేకుండా శ్రీరాంసాగర్, గోదావరి, కృష్ణా, నాగార్జునసాగరుల నది ఒడ్డున ఎక్కడయినా కొత్తగా వ్యవసాయ క్షేత్రాన్ని ప్రారంభించడానికి, విత్తనోత్పత్తి అధికం చేయడానికి, రైతులకు ఇబ్బంది తొలగించడానికి రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తోందా?

శ్రీ కె. జానారెడ్డి:– అధ్యక్షా, యిప్పటికే ప్రభుత్వం యొక్క అధీనంలోను, యూనివర్శిటీ అధీనంలోను అనేక వ్యవసాయ క్షేత్రాలున్నాయి. వాటన్నిటిలో కూడ విత్తనాల అభివృద్ధి జరుగుతోంది. ఉన్న భూమిని పూర్తిగా వినియోగంలోకి తేలేదు. తేవడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. క్రొత్త ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం లేదు.

## బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు దురాక్రమణ

219–

*6459–సర్వశ్రీ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదులో బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు అభివృద్ధికి ప్రత్యేకించిన స్థల విస్తీర్ణము ఎంత;

(ఆ) ఇందులో ప్రత్యేకించిన భూమిలో కొంతభాగం చట్టవిరుద్ధంగా దురాక్రమణ చేయబడిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, వారిని తొలగించుటకు ప్రభుత్వం ఏదైనా చర్యను తీసికొన్నదా;

(ఈ) ఈ ప్రాజెక్టు అభివృద్ధికి 1992–93 సంవత్సరంలో ఏవైనా ప్రత్యేక నిధులను సమకూర్చినారా?

పురపాలకశాఖామంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):– (అ) బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు అభివృద్ధికోసం హుస్సేన్‌సాగర్ చెరువు గట్టు తీర ప్రాంతంపై గల చిత్తడినేల ప్రాంతాలు, జలాశయాలతో సహా 324 ఎకరాల 82 సెంట్లు విస్తీర్ణంగల ప్రభుత్వ భూమిని కేటాయించడమయింది.

(ఆ) అవునండీ.

(ఇ) భూ అన్యాయాక్రమణ కోర్టుతో సహా, కోర్టులలో కేసులను దాఖలు చేయడమయింది. కోర్టులనుంచి ఉత్తరువులు అందవలసి వుంది. కొన్ని కేసుల విషయంలో, అన్యాయాక్రమణదారులను బలవంతంగా ఆ భూముల నుంచి ఖాళీ చేయించడం జరిగింది. అంతేకాకుండా, హుడా/ప్రభుత్వ స్వాధీనంలోగల కొన్ని భూభాగాల విషయంలో, కొందరు వ్యక్తులు ఆ భూములపై తమకు హక్కు గలదని క్లెయిము చేశారు. ఈ విషయం గురించి కోర్టులలో వాదించడం జరుగుతున్నది.

(ఈ) ప్రభుత్వం 1992–93లో ఈ ప్రాజెక్టు కోసం ప్రత్యేక నిధులను నేటిని సమకూర్చలేదు. అయినప్పటికీ, ఫెన్సింగు వేయడం, కాపలాకాయడం, గ్రిల్స్ అమర్చడం వంటి సంరక్షణ పనులకోసం హుడా 1992–93లో దాదాపు రూ.15.00 లక్షల మేరకు నిధులను సమకూర్చింది.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రభుత్వ దృష్టికి ఎన్నోసార్లు తీసుకురావడం జరిగింది. భూములు ఎన్‌క్రోచ్ అవుతున్నాయి. ట్యాంకు బెడ్స్‌ని కూడా వాళ్లు వదలడం లేదు. ఉదాహరణగా, మీరాలం ట్యాంకులో ఎన్నో ఎన్‌క్రోచ్‌మెంట్లు జరిగాయి. పేలసులు కడుతున్నారు. అవన్నీ మీ దృష్టికి తీసుకువస్తే, అక్కడ ఎన్‌క్రోచ్‌మెంట్సు కావడమే లేదని చెప్పడం జరిగింది. బుద్ధపూర్ణిమ సిటీకి సెంటర్లో ఎట్రాక్టివ్‌గా వుంటే ఈనాడు ఎన్‌క్రోచ్‌మెంట్లకు నిలయం అయిపోయింది. రెండవదానికి సమాధానం చెబుతూ కోర్టులలో నడుస్తున్నాయన్నారు. కొందరు ఆక్రమణదారులను బలవంతంగా తొలగించడమయిందన్నారు. మిగతా వాటిని ఎందుకు తొలగించలేదు. ఒకటెన్నరో, రెండో ఎకరాలు ఆక్రమించుకుని జలదృశ్యం పేరుతోను, ఫంక్షనుపేలసు పేరుతోను కొన్ని వచ్చేశాయి. అటువంటివాటిని తొలగించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? వారికి ప్రభుత్వం అండే వుంది. అధికార పార్టీ అండ వుంది. అందుకే నిరాఘాటంగావాళ్లు ఆక్రమించుకుని కూర్చున్నారు. వాటిని తొలగించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నది? ఇన్ని ఫెన్సింగులు, యింత కట్టుదిట్టం చేసినప్పటికీ ఎన్‌క్రోచ్‌మెంట్లు కొనసాగుతూనే ఉన్నాయి. గుడిసెలు వేసుకుంటున్నారు. పరిస్థితి ఏమి మారింది? రెండుమూడు ఎన్‌క్రోచ్‌మెంట్లు తొలగించి, అన్నీ తొలగించామని చెబుతున్నారు. పూర్తి ఎన్‌క్రోచ్‌మెంట్లు తొలగించలేదు. ఎవరికైతే ప్రభుత్వంలో పలుకుబడి వుందో వారిని తొలగించడం లేదు. కాబట్టి రాష్ట్రప్రభుత్వం వీటివిషయంలో ఎటువంటి చర్యలు తీసుకుంటారో మినిస్టరుగారు చెప్పాలి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- గౌరవసభ్యులు అడిగినదానికి సమాధానంగా చెప్పేది సేరుకు మాత్రం ఎలాట్ చేసింది 320 ఎకరాల 57 సెంట్లు. కాని యిదంతా వాటర్‌బెడ్‌తో కూడుకుని ఉంది. The Government has accorded the approal for the project with the main emphasis on providing recreational facilities and to serve as a centre of activity for water sports apart from saving the lake from encroachment. Simultaneously the foreshore pockets falling between proposed necklace road and the existing railway track can be proposed to be developed in ten sectors. నీళ్లలో ఉండే 37ఎకరాలనూ మేము రీ-క్లెయిము చేసుకోవడం జరిగింది. Out of this about 37 acres of land was claimed in three sectors by HUDA so far. Out of this 37 acres, about 8 acres in sector No. 2 was reclaimed by dredging of Hussainsagar lake. The details of the ten sectors is as follows.. వారు అడిగే ప్రశ్నకు సమాధానం, ఎన్‌క్రోచ్‌మెంటు అయినవాటిలో జల దృశ్యం విషయం అడిగారు. అది కోర్టులో కేసు నడుస్తోంది. సుబ్బారెడ్డిగారు, అడిషనల్ ఎడ్వకేట్ జనరల్‌గారు కేసు వాదిస్తున్నారు. ఒకటిన్నర ఎకరాలంటున్నారు కాని, ఎకరా కొన్ని కుంటలు, ఎకరా 23 సెంట్లు. అది హూడా భూమి. అదీకాక, 2 ఎకరాల భూమి కూడ స్వాధీనం చేసుకున్నారు. రెండు కేసులు నడుస్తున్నాయి వారిమీన. అందులో 8.50 కొండాలక్ష్మణ్ బాపూజీగారికి వుంది. జలదృశ్యం కేసు కోర్టులో నడుస్తోంది. ల్యాండు ఉ. గ్రాబింగు ట్రిబ్యునల్‌లో కేసుకూడా నడుస్తోంది. మనకు అనుకూలంగా తీర్పు రావచ్చు. మేము దానిమీదనే వున్నాం. తప్పకుండా ఆక్రమణలను తొలగించే ప్రయత్నం చేస్తాం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మంత్రిగారు చాలా వివరంగా చెప్పారు. చట్టవిరుద్ధంగా దురాక్రమణ జరిగిందా అంటే అవునండీ అన్నారు. అయితే అసలు 324 ఎకరాల భూమిలో ఎన్ని ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారో స్పష్టంగా మంత్రిగారు చెప్పాలి. దురాక్రమణ చేసినవారి సంఖ్య ఎంత? వాళ్ల పేర్లు కూడా తెలపాలి. తర్వాత, జలదృశ్యం అనే విషయం బుద్ధపూర్ణిమ ప్రాజెక్టులో వున్నమాట వాస్తవమా? బుద్ధపూర్ణిమలో యిది అంతర్భాగం అయితే మరి 10 సంవత్సరాల నుంచి కోర్టులో ఉందంటే, మీ దగ్గర వున్న స్టాండింగు కౌన్సిలువాళ్లు ఎందుకు తొలగించలేకపోతున్నారు? ఎందువల్ల, ఏరకంగా జాప్యం జరిగింది. ఆనాడు బుద్ధపూర్ణిమను అంజయ్యగారు ప్రారంభిస్తే, బౌద్ధస్థూపాన్ని నందమూరి తారకరామారావుగారు శంకుస్థాపన చేశారు. బుద్ధుడికి కోపం వచ్చి మునిగి పోయాడు. పైకి వచ్చేశాడు. దానిని ప్రారంభోత్సవం చేసుకోవాల్సిన అవసరం వుంది. దురాక్రమణదారుల్ని తొలగించడానికి ఎన్ని రోజులు పడుతుంది? ఎన్ని సంవత్సరాలు పడుతుంది? 12 సంవత్సరాలయింది యిప్పటికి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- 83 ఎకరాల 34 సెంట్ల భూమిని ఎన్‌క్రోచ్ చేసినట్లుగా క్లెయిము వుంది. ఎవరైతే భూమిని ఎన్‌క్రోచ్ చేశారో వాళ్లకే సరిహద్దులు తెలియవు. చాలామట్టుకు భూమి నీటిలో ఉంది. తర్వాత, కోర్టులో, 22 కేసులు పెండింగులో వున్నాయి. పేర్లు చదవమంటే చదువుతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు మంచివారు సార్. ఆక్రమణదార్లక సరిహద్దులు తెలియక బాధ కలుగుతోంది. సరిహద్దుల్ని మంత్రిగారు గుర్తిస్తారా?

మిస్టర్ స్పీకర్:- 22 మంది పేర్లు చదివితే టైము అయిపోతుంది. టేబుల్ మీద పెట్టించండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అక్కడ సాయిబాబా మందిరం వుంటే పోలీసు ఫోర్సుతో దౌర్జన్యం చేసి దానిని ధ్వంసం చేశారు. కాని దురాక్రమణదారుల్ని ఎందుకు తొలగించలేకపోతున్నారు? తొలగించండి. వారిని ఎందుకు తొలగించలేకపోతున్నారు?

మిస్టర్ స్పీకర్:- 22 పేర్లు వారికి యివ్వండి. సమాచారం వారికి అందించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు 22 ఎకరాలు ఆక్రమించుకున్నారని. అది 87 ఎకరాల 34 సెంట్లు. సరిహద్దులు వారికి కూడా తెలియవన్నారు. ఇది ఎక్కడో కాదు. సెక్రటేరియట్ పక్కనే. అంటే ముఖ్యమంత్రిగారు, మంత్రులు మొత్తం కూర్చునే ప్రదేశం పక్కనే సుమారు 87 ఎకరాలు యిప్పటికే ఆక్రమించుకున్నారు. ఇంతేకాదు, మీకు జ్ఞాపకం వుందో లేదో, ఇదే అసెంబ్లీలో వాళ్ల మంత్రి జనార్ధనరెడ్డిగారు యిందులో యిన్‌వాల్వ్ అయ్యారని సమరసింహారెడ్డిగారు పోడియం దగ్గర కూర్చున్న సంగతి మర్చిపోలేదు. ఇంకా దీనికి ఎన్నివందల సంవత్సరాలు కావాలి? రేపు అసెంబ్లీని ఎన్‌క్రోచ్‌చేస్తే, కబ్జాచేస్తే కూడా మీరు అనుమతిస్తారా? మనం బైటకు పోయి కూర్చోవలసి వస్తుంది. అందుకే మంత్రిగారిని అడిగేది ఎప్పటిలోపున యాక్షన్ తీసుకుంటారు? ఇందులో ఎవరెవరున్నారు? ఆరోజు మంత్రిగారు పెట్టిన అభియోగం వాస్తవమా?

శ్రీ ఎం.నరసింహారెడ్డి:- మంత్రులైనా, ముఖ్యమంత్రి అయినా వారు ఇన్‌వాల్వ్ అయిన కేసులు ఆగవు. కొండాలక్ష్మణ్ బాపూజీగారు యిన్‌వాల్వ్ అయ్యారు. When it was brought to the notice that he has encroached the Government land, under Land Grabbing Act, a case was filed in the Land Grabbing Tribunal for 2 acres and 15 guntas. ల్యాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్‌లో 2 ఎకరాల 15 కుంటలకు కేసు వేశారు. ల్యాండు గ్రాబింగ్ ట్రిబ్యునల్ ఎప్పుడు ఎవరు ఏర్పాటు చేశారో మీకు తెలిసిందే. మొన్ననే ఏర్పాటు చేయడం జరిగింది. అంతకుముందు ఎకరా 23 కుంటలు హుడా స్వాధీనంలో వుంటే అందులోనుండి కొంత వేరే స్వాధీనంలో వుంది. గుంటి ఎల్లయ్య మొదలైన వాళ్లు ఎప్పటినుంచో వున్నారు. 25-30 ఏళ్ల నుంచి వారి స్వాధీనంలో ఉంది. దానిమీద కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టు నిర్ణయించవలసి వుంది. మేము ఆ పనిలోనే ఉన్నాం. ఈ కేసులన్నీ త్వరలోనే డిస్పోజ్ అవుతాయి. సుబ్బారెడ్డి, అడిషనల్ అడ్వకేట్ జనరల్ అన్ని కేసుల్ని వాదిస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జనార్ధనరెడ్డిగారు యిన్‌వాల్వ్ అయినందుకు సమరసింహారెడ్డిగారు పోడియం దగ్గర కూర్చున్నారు. ఆ రోజు వారి ఇన్‌వాల్వ్‌మెంటు వుందా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- మంత్రి అంటే కొండా లక్ష్మణ్‌గారనుకున్నాను. జనార్ధనరెడ్డిగారి పేరు లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు(మెట్‌పల్లి):- మంత్రిగారు చెప్పిన కేసులు కోర్టులో ఎన్ని పెండింగులో ఉన్నాయి? ఈ ల్యాండ్‌గ్రాబింగు యాక్టుక్రింద మీరు ఎవరిమీదన్నైనా ప్రొసీడయ్యారా? మీరు వెంటనే హౌస్ కమిటీ వేయకపోతే గీతారెడ్డిగారి జమానాలోనే విగ్రహ ఆవిష్కరణ జరిగి, దానికింద భూమి కూడ ఎన్‌క్రోచ్‌చేసే ప్రమాదం ఉంది. దాని చుట్టూ ప్రొటెక్షనుందని మంత్రిగారంటున్నారు గానీ, అధ్యక్షా, అక్కడ డాంబరురోడ్లు వేశారు. ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారు. మీరు హౌస్ కమిటీ వేయకపోతే ఈ పెద్దలు మళ్ళీ దాన్ని ఎన్‌క్రోచ్ చేస్తారు. మంత్రిగారు ఫ్రీ అండ్ ఫ్రాంక్ కాబట్టి అంగీకరిస్తారని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- హౌస్ కమిటీ అవసరం లేదండి. దానికి కారణం కూడా చెబుతాను. ఇంతవరకు యాక్చువల్ ఎన్‌క్రోచ్‌మెంట్ ఏమీ లేదు. 9.00 ఉ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కోర్టులో పెండింగులో వున్న కేసులలో ఎన్ని ఎకరాల భూమి ఉంది. అక్కడ రాడ్స్ వేశారా లేదా?

Sri M. Narasimha Reddy:- Ac. 87-34 Guntas claimed as encroached.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ల్యాండ్ గ్రాబింగ్ ఎన్‌క్రోచ్‌మెంట్‌కేసుక్రింద ఫైల్‌కాలేదు. because they want to protect the people.

Mr. Speaker:- He said that there is already a case pending in the Court.

Sri Ch. Vidyasagara Rao:- Sir, A Special Court is constituted and a Judge is appointed. Why are you hesitating to proceed against them?

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- ల్యాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్‌లో కేసు ఉంది. There is already a case pending in the court.

శ్రీ యన్.టి. రామారావు (హిందూపూర్):- అధ్యక్షా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు ఏర్పాటుచేసిన విషయం మీకు తెలుసు. ప్రత్యేకమయిన దురాక్రమణలు ఉంటే, ఎవరయినా, ఏవిధంగానయినా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించు కుంటే వారిమీద సరైన విధంగా సరైన చర్య తీసుకోడానికి సరైన హక్కు అధికారాలతో న్యాయస్థానం ఏర్పాటుచేశాము. ఈ రోజు ఇక్కడ ఈ విధంగా జరుగుతుంటే ప్రభుత్వం సరైన పటిష్టవంతమయిన చర్యలు తీసుకోవడం లేదు. అక్కడే ఎగ్జిబిషన్లు పెడుతున్నారు. అక్కడే కొంపలు కడుతున్నారు. అక్కడే ఫ్లాట్స్ కడుతున్నారు. ఈ విధంగా జరుగుతుంటే

మనం కండ్లతో చూస్తూ ఊరుకోవలసిందేనా? ఏదయినా బలవత్తరమయిన చర్యలు ఈ ప్రభుత్వ ఆస్తులు ఆక్రమించుకునే వారిమీద ఎందుకు తీసుకోకూడదు? 81 ఎకరాలు అన్నారు. ఎకరం ఎంత ఖరీదు చేస్తుంది? గజం ఆరువేలు ఖరీదుచేసే స్థలాలను దిక్కు దివాణం లేకుండా ఈ విధంగా వదలివేయడమే ప్రభుత్వ విధానమా? ఇప్పుడయినా హౌస్‌కమిటీ వేస్తే వారి బాధ్యత తగ్గినట్లు అవుతుంది. న్యాయాన్ని ఉద్ధరించినట్లు అవుతుంది. అందరికి తగిన గుర్తింపు కలుగుతుందని మనవిచేస్తున్నాను. మంత్రిగారు చెప్పాలిఅ హౌస్‌కమిటీ వేయడానికి ఎందుకు భయపడుతున్నారు?

మిస్టర్ స్పీకర్:— కేసు కోర్టులో పెండింగ్‌లో వుంది.

శ్రీ యన్.టి. రామారావు:— ఇప్పుడు శాసనసభ్యులతో హౌస్ కమిటీ వేయిస్తే న్యాయం చేయరండీ? మామీద విశ్వాసం లేదా? ఎందుకు భయపడుతున్నారు అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:— హౌస్ కమిటీ అవసరం లేదు అధ్యక్షా, నేను అప్పుడే చెప్పాను.

శ్రీ యన్.టి. రామారావు:— అయ్యా, అవసరానికి అర్థం ఏమిటి? 81 ఎకరాలు ప్రభుత్వం నోటిదగ్గరి ఆస్థి కొల్లగొట్టుకు పోతుంటే సరైన చర్య ఎందుకు తీసుకోలేక పోతున్నారు? ఎందుకు వారిని సమర్థించే ప్రయత్నం చేస్తున్నారు? హౌస్ కమిటీ అంటే ఎందుకు భయం?

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:— అక్కడ ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఉంటే మేముకోర్టుకు వెళ్లాము. భూమి హ్యాండోవర్ చేశాను. దానికి విరుద్ధంగా, మా భూమి ఇది పట్టా ఉందని, హుడావారు యిచ్చారని వాళ్లు కోర్టుకు వెళ్లారు. ఇది చాలా క్లియర్‌గా ఉంది. దానిగురించి హౌస్ కమిటీ ఎందుకు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ల్యాండ్ ఎన్‌క్రోచర్ చేతుల్లో పెట్టి కోర్టుకు పోయారంటే ఇది అసమర్థత కాదా?

మిస్టర్ స్పీకర్:— కోర్టులో ఈ సమస్య ఉన్నప్పుడు. ఇది వర్తించదు.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):— పాలకపక్షం సభ్యుడు బుద్ధపూర్ణిమ ప్రాజెక్టులో భూమి ఒక మంత్రి ఆక్రమించుకున్నారని వెల్‌లో కూర్చున్న సంగతి కూడా చూశాము.

మిస్టర్ స్పీకర్:— శాసనసభ్యులు ఇష్టంవచ్చినట్లు మాట్లాడి గుడిసెలు పీకితే ఏమవుతూ వుంది?

శ్రీ కె. విద్యాధరరావు:— అధ్యక్షా, పాలకపక్షం సభ్యుడు, ప్రభుత్వంలో బాధ్యత కల వ్యక్తి, మంత్రిగా వున్న వ్యక్తికి బుద్ధపూర్ణిమ భూముల ఆక్రమణకు సంబంధం ఉందని వెల్‌లో కూర్చున్న సందర్భంలో శాసనసభలో చూశాము. ఇప్పుడు హౌస్‌కమిటీ

అక్కరలేదంటున్నారు. మేము చర్య తీసుకుంటాము అంటున్నారు. ఆ వ్యక్తి హౌస్‌లో కొనసాగుతున్నారు. ఇప్పుడు సమరసింహారెడ్డిగారు వారిని సమర్థిస్తున్నట్లుగా ఉంది. హౌస్ కమిటీ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. దయచేసి హౌస్ కమిటీ వేయమని నా సూచన. రెండవది బుద్ధపూర్ణిమ క్రింద నోటిఫై అయిన ఏరియాలో ప్రభుత్వం ఏమన్నా డిటాచ్‌గానీ, డిలేట్‌గానీ చేసిందా? దానికి కూడా సమాధానం చెప్పాలి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఇప్పుడే చెప్పాను అధ్యక్షా. There are 7 cases pending in the High Court and 15 cases in the Civil Courts and in Land Grabbing Courts. There are altogether 22 cases consisting of Ac. 87-34 guntas.

మిస్టర్ స్పీకర్:- లిమిటేషన్‌లో తీసుకోండి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- దీనికి హౌస్ కమిటీ అవసరం లేదు. ఏదయితే కొంత భూమి మీద అక్రమంగా సాయిబాబా టెంపుల్ కట్టినారు గుడిసెలు వేసుకున్నారు. వాటిని తీసివేయడం జరిగింది. తిరిగి ప్రయత్నం చేస్తే కూడా తీసివేయడం జరిగింది. హుడా ల్యాండ్‌మీద ఆక్రమణ లేనే లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఒరిజినల్ బుద్ధపూర్ణిమకు నోటిఫై చేసిన ఏరియాలో మీరేదయినా డిలేట్ చేసినారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ప్రభుత్వం డిలేట్ చేయలేదు. The land is in 10 Sectors. 10 సెక్టార్ల వివరాలు చెప్పాలంటే చాలా ఇబ్బంది. చాలా సమయం పడుతుంది. Sector 1: 75 cents at present is being utilised A.P. Tourist Development Corporation. In another Corner there are 4 acres where Dharna tents are pitched where people demonstrate for their problems. ఈ సెక్టార్‌లోనే నేను చెప్పింది కొండా లక్ష్మణ్ బాపూజీ ఉన్న 1 ఎకరం 23 సెంట్లు ఇది సెక్టార్ 1 లోకి వస్తుంది. దీనికొరకు కోర్టులో కేసునడుస్తున్నది.

శ్రీ కె. విద్యాధరరావు:- కల్యాణమండపం కట్టడానికి ఈ సెక్టారులో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అప్లికేషన్ పెట్టుకుంటే ఈ నోటిఫై చేసిన భూమిలో ఇచ్చారా మీరు. ప్రభుత్వపరంగా కొంతభూమిని కేటాయించిన మాట వాస్తవమా? ఎగ్జంప్షన్ యిచ్చింది వాస్తవమేనా? పాలకపక్షంలో సభ్యుడు వెల్‌లోకూర్చున్నమాట, ప్రభుత్వం మీద ఆరోపణ చేసింది వాస్తవమేనా? మీ మంత్రివర్గ సభ్యుల మీద ఆరోపణ చేస్తూ, He has abetted encroachment. దానికి సమాధానం చెప్పాలి. కనీసం కూర్చున్న మాట వాస్తవమా కాదా చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- దానికి, దీనికి సంబంధం లేదు. కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ శాసనసభలో సమావేశం జరుగుతున్నప్పుడు వెల్‌లో కూర్చున్నమాట వాస్తవమా కాదా చెప్పండి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- వెల్‌లో కూర్చున్నదానికి దీనికి సంబంధం లేదు. పట్టా లేదని ఏదయితే ఎక్విజిషన్ కొరకు మీరు ప్రయత్నం చేసినారో దానికొరకు డబ్బులేదని, పట్టాలేదని ఎక్వయిర్ వేయడానికి వీలులేదని ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్‌డ్రాప్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- కోర్టులో పెండింగ్‌లో ఉంది కేసు. మిగిలినవి 1.60 వచ్చింది. 81.63 గురించి యాక్షన్ తీసుకుంటున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నోటిఫై చేసిన ఏరియాలో ఎగ్జంప్షన్ ఇచ్చారా? లేదా?

మిస్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ ఇచ్చారు. He has already informed.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇందులో ఒక క్యాబినెట్ మినిష్టరు ఇన్‌వాల్వ్ అయినా మీరు చర్యలు తీసుకోలేదు. ఈ రోజు ఇది వదిలిపెడితే రేపు సెక్రటేరియట్ కూడా ఆక్యుపై చేస్తారు. దయచేసి అంత సమర్థులే మీరు.. కాబట్టి మేము కోరేది హౌస్ కమిటీ వేయండి. ఎవరు దాంట్లో ఇన్‌వాల్వ్ అయితే వారు......

శ్రీ ఎం.నరసింహారెడ్డి:- కోర్టులో కేసే వున్నాక హౌస్‌కమిటీ ఎట్లా వేస్తారు. 15 cases are covered by Stay Orders. How can you ask for a House Committee? I am telling you that there is no encroachment. Whereover there are encroachments, they are all removed.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎ.పి. మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో కేసు ఉండగా కూడా అదనంగా వాస్తవాలు బయటకు తీసుకురావడానికి హౌస కమిటీ వేశారు. చెబుతున్నారు కోర్టులో ఉండగా హౌస్ కమిటీ వేయడం ఏవిధంగా సమంజసం అని. There are precedents. For example - A.P. Mineral Development Corporation.అధ్యక్షా, ఎ.పి.మినరల్స్ 9.10
డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో జరిగిన అవకతవకల గురించి సుప్రీంకోర్టులో కేసు ఉండగా ఉ మనం హౌస్‌కమిటీ వేసి, అడిషనల్ ఇన్ఫర్మేషన్ ఇవ్వడంవల్ల దానిమీద చర్య తీసుకోవడం జరిగింది. వాస్తవం కాదా చెప్పండి. When there is a case of precedence in addition to what you have expressed,మీరు ఎక్స్‌ప్రెస్ చేసిన దానికి అడిషనల్‌గా ఇన్ఫర్మేషన్ ఇవ్వడానికి హౌస్ కమిటీ వేయడానికి, మీకు అభ్యంతరం ఏమిటి?

Sri M. Narasimha Reddy:- I have already told you that the cases which are pending in the Courts - off the courts' decision, all of them will be affected. I have already told you that there are no....

(అంతరాయం)

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):– అధ్యక్షా, మహబూబ్ మాన్షన్‌లో దురాక్రమణ జరిగిన సందర్భంలో, కేసు సుప్రీంకోర్టులో ఉన్నప్పటికీ కూడా ఇక్కడ హౌస్ కమిటీ వేయడం జరిగింది. ఈ హౌస్‌లో జరిగింది. ఈ హౌస్‌లో ప్రిసిడెంట్స్ ఉన్నాయి. సుప్రీంకోర్టులో కేసెస్ ఉండగా ఇచ్చినప్పుడు, హైకోర్టులో, సివిల్ కోర్టులలో ఉంటే తప్పేమిటండి?

Mr. Speaker:- It is not necessary i.e., constituting a House Committee.

శ్రీ ఎన్. యతిరాజారావు:– నేను అడుగుతున్నాను. మంత్రిగారు సాంప్రదాయం లేదు. అవకాశం లేదు అంటే నేను చెబుతున్నాను.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు మహబూబ్ మాన్షన్ కేసు సుప్రీం కోర్టులో జరిగినా దానికి హౌస్ కమిటీ వేశారు అంటే, ఇక్కడ– Sir, . there are clear cases in Supreme Court and unless the cases are decided, the House Committee will not be constituted.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇదే శాసనసభలో కొండా లక్ష్మణ్‌గారి ఆక్రమణ, కుముదినీ దేవిగారి ఆక్రమణ అది 1967 నుంచి ఇప్పటిదాకా వింటున్నాను. ఈ 20 ఏళ్ల నుంచి ఏమీ యాక్షన్ తీసుకోలేదు. చర్చ మాత్రం చేస్తున్నారు. అదేవిధంగా మరో సంగతి, వారు ఇప్పుడు కోర్టుకు పోయిందన్నారు. కోర్టుకు ఎప్పుడు పోయింది? అసలు కోర్టు నుంచి తొలగించడానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంతవరకు చేస్తున్నారు? కోర్టుకు పోయింది అన్న పేరుమీద ఊరుకుని ఉంటారండీ? ఏళ్లకొద్దీ నడుస్తున్నది. ఎప్పటి నుంచి? 1967 నుంచి. ఇప్పటికి ఎన్ని ఏళ్లయిందో లెక్క చెప్పండి. అప్పటి నుంచి, ఇంకో ఎకరంన్నర ఆక్రమించుకున్నారు. మరి క్రొత్తవాళ్లు అని చెబుతున్నారు. అసలు వాస్తవం ఏమిటి? అసలు ఎట్లా ఊరుకున్నారు? దీనిమీద హౌస్‌కమిటీ వేయండి.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:– అధ్యక్షా, లాండ్ గ్రాబింగ్ కేస్ నెం. 120/87 కొండా లక్ష్మణ్ బాపూజీగారి మీద ఉన్నది. ఇది 1987లో కేసు ఫైల్ అయింది. అలాగే, రిట్ పిటిషన్ నెం. 5039/87. ఇది కూడా హైకోర్టులో 1980 నుంచి ఉంది.

(అంతరాయం)

స్పెషల్ అడ్వొకేట్‌ను పెట్టాము. వుయ్ ఆర్ నాట్ రెస్పాన్సిబుల్ ఫర్ దెం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ప్రభుత్వం ప్రయత్నం చేయ్యద్దా?

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, కోర్టులో మేటర్ సాక్ష్యం ఏమీ ఇవ్వడం లేదండి. మనం అడిషనల్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి, ప్రభుత్వం హస్తాలను బలపరుద్దామంటే, ఇక్కడ వారు అంగీకరించరేమిటి? why they are not accepting (House Committee).

మిస్టర్ స్పీకర్:– మేము ఇమ్మీడియెట్ యాక్షన్ తీసుకుంటామని వారు చెప్పారు·

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, ఏమి ఇమ్మీడియెట్ యాక్షన్? ఏమిటి సర్, ఎన్నాళ్ళు? వాళ్ళ రిపోర్టు రాగానే 10, 20, ఏళ్ళ నుంచి పెండింగ్‌లో ఉన్నాయి· ఇంత వరకు all are still pending...ఇంతవరకు ఏమీ పరిష్కారం కాలేదు· వారిని గుడిసెలు వేయనీయం· మనం మాత్రం బిల్డింగులు, మహల్స్ కట్టుకోవడానికి అవకాశం ఇస్తాం· ఏమిటండీ ఈ న్యాయం?

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:– అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను· All the 22 cases are there. There are one or two cases where the land could be identified. ఇప్పుడు జలదృశ్యం–కొండా బాపూజీగారిది 1·23 సెంట్స్ ఏదైతే ఉందో, అడిషనల్ లాండ్ ఆఫ్ 2 ఏకర్స్ కూడా లేండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్‌లో ఉంది· అది కలెక్టరు ఫైల్ చేశారు· లాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్‌లో, ఈ 2 కేసెస్, they are in the argument stage and the cases will be decided soon, they are being decided and we are expecting in the Government's favour. దానికొరకు ఏమీ అభ్యంతరం లేదు· We are expecting... and all the 22 cases land cannot be physically identified totally.. అసలు ఫైల్ చేసిన వారికే ఆ లాండ్ ఎక్కడ ఉందో తెలియదు· there are no encroachments as such–

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, రెండు కేసులు మాత్రం లాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్‌కు రిఫర్ చేశామని మంత్రిగారు ఒప్పుకున్నారు· 18 మంది మొత్తం ఉన్నారు· మిగిలిన 16 కేసులు రిఫర్ చేయలేదు· ఆ 16 మంది పేర్లు చెప్పమనండి· మేము క్లియర్‌గా చెప్పాం· వీళ్ళు అంతా జనార్ధన్‌రెడ్డిగారి మనుషులు· అందుకనే వీరు ప్లేడ్ చేస్తున్నారు· కాదని చెప్పమనండి?

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:– అధ్యక్షా, 18 కేసులు కాదు, 22 కేసులు·

| | | |
|---|---|---|
| కె· రమాదేవి | ··· | 3 సెంట్లు |
| కె· వామనరావు | ··· | 4 సెంట్లు |
| ఎం· కౌసల్య అండ్ ఆర్ శంకర్ | ··· | 15 సెంట్లు |
| ఎం· రాం ప్యారీబాయి | ··· | 3 సెంట్లు |
| టి·పి· సులోచన | ··· | 5 సెంట్లు |
| టి· కళావతి | ··· | 4 సెంట్లు |
| కొండా లక్ష్మణ్ బాపూజీ | ··· | 1 ఎకరం 23 సెంట్స్ |
| కలెక్టర్, హైదరాబాదు | ··· | 2 ఎకరాల 13 సెంట్లు |

(అంతరాయం)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– కలెక్టర్, హైదరాబాదా?·····

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:- ఐ యాం సారీ, కొండాలక్ష్మణ్ బాపూజీగారికి ఏగ్జెనెస్‌గా కలెక్టర్, హైదరాబాదువారు లాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్‌లో కేసు ఫైల్ చేశారు·

మిస్టర్ స్పీకర్:- (ప్రతిపక్ష సభ్యులవైపు చూస్తూ) కలెక్టర్ హైదరాబాదు, ఈ కేసు ఫైల్ చేశారు·

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:- వి·జి·రెడ్డి - 90 ఎకరాల 23 సెంట్లు ఇది వాటర్‌లో ఉంది· వారికి తెలియదు· అసలుదాని డిమార్కేషన్ ఏమిటో·

| | | |
|---|---|---|
| నరహరి సాయిరాం | ·· | 2 ఎకరాలు |
| శ్రీధర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ | | 5 ఎకరాల 50 సెంట్లు |
| ఎస్·టి· సత్యనారాయణ | | 85 సెంట్లు |
| సి· జిజ్జిబాయి | | 10 ఎకరాలు |
| వై·పోచయ్యఅండ్ అదర్స్ | | 20 ఎకరాలు |
| డి· మనోహర్ బాయి అండ్ అదర్స్ | | 7 ఎకరాల 55 సెంట్లు |
| సి· ఎం· కళావతి | | 10 సెంట్లు |
| టి· పద్మారావు | | 17 ఎకరాల 19 సెంట్లు |
| ఎం· సత్యయ్య | | 82 సెంట్లు |
| ఎం· రామచంద్రయ్య | | 5 ఎకరాల 35 సెంట్లు |
| పి· బాబూరావు | | 4 ఎకరాల 35 సెంట్లు |
| బిటాక్రీ | | 15 సెంట్స్ |
| గుంటి లక్ష్మి | | 2 ఎకరాల 38 సెంట్లు |

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- పి·జె· రెడ్డి అంటే పి· జనార్ధనరెడ్డి కదా?

శ్రీ ఎం· నర్సింహారెడ్డి:- పి· జనార్ధన్‌రెడ్డి పేరు నాకు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్‌లో లేదండి·

(అంతరాయం)

శ్రీ ఎన్·టి· రామారావు:- అధ్యక్షా, సిటీలో లాండ్ సీలింగ్ ఉంది కదా? మరి సెంటర్‌లో 10 ఎకరాలు నా సొంతం అంటే ఎలా ఊరుకుంది ప్రభుత్వం? Is there land ceiling Act or not? Is there Urban Land Ceiling, effectively being implemented in the city or not?

శ్రీ ఎం· కోదండరెడ్డి:- సర్, బుద్ధపూర్ణిమ విషయంలో స్వర్గీయ టంగుటూరి అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ భూమిని అంతా ఎక్వైర్ చేసి, ఒక పర్యాటక కేంద్రంగా చేయాలని అనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది· ఉద్దేశ్యం మంచిదే· మొన్ననే శ్రీకె· విజయభాస్కరరెడ్డిగారు రు· 18 కోట్ల ఖర్చుతో హుస్సేన్‌సాగర్ నీటిని బాగుచేసి, ఆ ప్రాంతం వాతావరణ కాలుష్యం లేకుండా చేయడానికి కూడా ప్రభుత్వం ఎంతో డబ్బు ఖర్చు చేయడానికి నిర్ణయం తీసుకున్నది· ఇది వాస్తవమే· ఈ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన అవసరం ప్రభుత్వంపైన

ఎంతైనా ఉంది. నేను తమరిద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా ఉన్న భూమిని అన్యాక్రాంతం కాకుండా, గట్టిచర్య తీసుకోమని, అదేవిధంగా నగరంలో, నాచారంలో గాని, గండిపేటలో గాని, ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు, వారు స్టూడియో గురించి గాని, లేకపోతే గండిపేటలో ఉన్న ఆశ్రమం గురించి గాని, మీరు దానిని నిజంగా ప్రభుత్వం వారికి కేటాయించిందా? అని....

(అంతరాయం)

**Sri N.T. Rama Rao:-** Sir, all the Members are demanding for a House Committee and let there be a House Committee.

**Sri M. Narasimha Reddy:-** Sir, let me answer, or not?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- హైదరాబాదు సిటీలో అర్బన్ ల్యాండ్ సీలింగు యాక్టు ఉంది. హైదరాబాదు సిటీలో ఉన్న భూములు అన్నిటిపైనా కూడా హౌస్ కమిటీ వేయమని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎవరూ కూడా దీనికి మినహాయింపుగా ఉండరాదు. అన్ని స్థలాలపైనా, అన్ని భూములపైనా సభాసంఘాన్ని వేయమని చెప్పండి. నాచారం, గండిపేటలలో కూడా మీరు సభాసంఘం వేయండి. అన్ని భూములను కూడా దృష్టిలో పెట్టుకుని సభా సంఘం వేయమని కోరుతున్నాను.

(అంతరాయం)

(ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల నుంచి లేచి నిలబడి హౌస్ కమిటీ వేయండి అని కోరసాగారు).

మిస్టర్ స్పీకర్:- వారు మాట్లాడుతుంటే మీరు "ఆయన ఇర్రెలవెంట్" అన్నారు. మాట్లాడి హౌస్ కమిటీ అంటే "హీ ఈజ్ రెలవెంట్" అన్నారు. హౌ కెన్ ఇట్ బీ ఇర్రెలవెంట్ ఫర్ వన్.

(అంతరాయం)

శ్రీ ఎమ్. నరసింహారెడ్డి:- నన్ను సమాధానం అడిగారు. నేను చెప్పాలా వద్దా? ఇప్పుడు గండిపేట భూములకు, నాచారం భూములకు, ఏ భూములకు దీనికి సంబంధం లేదు. నేను సమాధానం చెబుతాను, వినండి. ఏ భూములకు అయినా వేస్తే వేరే ప్రశ్న వేసుకోండి. నాకు సంబంధం లేదు. నేను చెప్పేది ఏమంటే, రెండు రకాలయిన కేసులు ఉన్నాయి. ఒకటి గవర్నమెంట్ ఫైల్‌చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ అగెనెస్ట్‌గా ఎందుకంటే ఆయన చేతిలో ఎన్‌క్రోచ్‌మెంట్ ఉండింది. హుడా ఒక కేస్ ఫైల్ చేసింది హైకోర్టులో, గవర్నమెంట్ ఒక కేస్ ఫైల్ చేసింది గవర్నమెంట్ ల్యాండ్ విషయంగా. అక్కడ ఇంకో కేస్ లేదు. మిగతావారు వారంతటవారే ఎప్పుడయితే హుడాకి ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ అయ్యాయో ఖాళ్ళు కోర్టుకి వెళ్ళారు. మేము వెళ్ళలేదు. ఇప్పుడు కొండాలక్ష్మణ్ బాపూజీ ఎన్‌క్రోచ్‌మెంట్ తప్ప.... ఇదివరకు చెప్పాను. టూరిజమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి బోటింగ్

కోసం కొంత ల్యాండ్ ఇచ్చారు. జాయ్ స్పోర్ట్స్ కోసం 75 సెంట్స్ ల్యాండ్ అది తప్ప మిగతాది అంతా మా కబ్జాలోనే ఉంది. దానికోసం ఎన్‌క్రోచ్‌మెంట్ కాకుండా అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, నా పేరు ఎత్తడం జరిగింది. బుద్ధపూర్ణిమ స్థలం దగ్గర ఏదో నేను ఎన్‌క్రోచ్ చేసి కబ్జాచేస్తానని చెప్పడం జరిగింది. సమరసింహా రెడ్డి హోడియం దగ్గర కూర్చోవడం జరిగిందని అంతకు ముందు ఇవన్నీ నేను రాకముందు చెప్పడం జరిగింది. అసలు అక్కడ ఒక సాయిబాబా గుడి ఉంది. దానిని హుడా వారు తీసేసి నప్పుడు ఖైరతాబాద్ కార్యకర్తలూ అన్ని పార్టీలవారు కలిసి అక్కడ హుడా ఆఫీస్‌కి పోవడం జరిగింది. నాకు దానిలో ఎటువంటి సంబంధం లేదు. మీరు ఏ ఎన్‌క్వయిరీకి అని చెప్పినా నేను సిద్ధమే. ఇంతకుముందు నేను అప్పుడు ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు రామారావుగారికి చెప్పడం జరిగింది. వారు రామకృష్ణా స్టూడియో కట్టారు. అక్కడ ముస్లిం గ్రేవ్‌యార్డ్ ఉంది. అది రామకృష్ణా స్టూడియో వారు కబ్జా చేయడం జరిగింది. దానికి అప్పుడు కూడా చెప్పడం జరిగింది. వారు కబ్జాదార్లుగా ఉండి మమ్ములను అనడం తప్పు. మేము ఎన్‌క్వయిరీకి అయినా సిద్ధంగా ఉన్నామని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– రామకృష్ణా స్టూడియో కట్టింది ఎప్పుడు? ఎన్ని సంవత్స రాలప్పుడు కట్టినారు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– కట్టినప్పుడు చెప్పాను. ఇప్పుడూ చెబుతున్నాను.

(అంతరాయం)

వారు గండిపేట దగ్గరా కబ్జా చేశారు. నాచారం చెరువూ సగానికి కబ్జా చేశారు.

Sri K. Vidyadhara Rao:– Ramakrishna Studio కట్టింది ఎప్పుడో మీకు తెలియదా? When he makes an allegation, he must be sure at House Committee వెయ్యండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– మేము రెడీగా ఉన్నాము. దేనికయినా సిద్ధంగా ఉన్నాము. రామకృష్ణా స్టూడియోవద్ద ముస్లిం గ్రేవ్‌యార్డ్ కబ్జా చేశారు.

(అంతరాయం)

Mr. Speaker:- I have given four times also. Now, Sri B. Venkateswara Rao to speak please. I have given you (Mr. Vidyadhara Rao) but you have nt been given an answer.

(Sri P. Ashok Gajapathi Raju was on his legs).

Mr. Speaker:- You know very well Mr. Ashok Gajapathi Raju, please resume your seat.

శ్రీ కె. విద్యాధరరావు:- రామకృష్ణా స్టూడియో కట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని సంవత్సరాలు అధికారంలో ఉంది. అప్పటి నుంచీ దాని ప్రస్తావనకు ధైర్యం లేకపోయింది. ఈనాడు ఏదో వచ్చి ఆరోపణలు చెబితే ఎలా? నేను సూటిగా అడుగుతున్నాను. బుద్ధ పూర్ణిమ కబ్జా విషయంలో హౌస్‌కమిటీ అడిగాము దానికి అంగీకరించండి, లేదా మెజిస్ట్రీరియల్ ఎన్‌క్వయిరీ కావాలా? మంత్రిగారు ఒప్పుకుంటే, మేము సిద్ధంగా ఉన్నాము. దానికి వీరికి ధైర్యం లేదు. ఏదో ఆరోపణ చేసుకుంటూ కూర్చుందాము అనుకుంటే సరిపోయిందా? వీరిమీద ప్రత్యేకంగా వీరి సభ్యులే వెలిబుచ్చుతున్నారు. They wanted a House Committee. I am also demanding for a House Committee.

Sri N.T. Rama Rao:- Sir, Unnecessarily my name has been dragged. So, it is a matter of my concerned. About the property of Ramakrishna Studio, I personally request you to constitute a House Committee to verify the things. I am demanding for a House Committee - and I am asking.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఈ పబ్లిక్ ప్రాపర్టీకి సంబంధించినంతవరకూ సభ్యుల ఆందోళనను విన్నారు. మంత్రిగారు సమాధానం చెప్పారు. ఈ ఆరోపణలూ, ప్రత్యారోపణలూ అధికారపక్షం నుంచి కూడా వచ్చాయి. నా విన్నపం ఏమంటే, ప్రతిపక్షం అంగీకరించింది. రెండిటి మీద సభాసంఘాన్ని అంగీకరించండి. నా అభిప్రాయం నేను వ్యక్తపరిచాను. ఈ రెండిటి మీద వేయండి. దానికీ, దీనికీ కలిపి సభాసంఘాన్ని వేయండని తమద్వారా మంత్రిగారిని సవినయంగా అడుగుతున్నాను. ఆరోపణలూ, ప్రత్యారోపణలూ వద్దు.

Sri M. Narasimha Reddy:- Sir, I have got with me a full sketch of the land which has been allotted and I have already told you, as to what are the encroachments there - and I have already told you, as to how much land is available with us... కొన్ని వాటర్ ఏరియాస్ ఉన్నాయి. కొన్ని కోర్టు కేసులు ఉన్నాయి. దీనిలో హౌస్ కమిటీ ఎందుకు వేయాలో నాకు చెప్పండి. హౌస్ కమిటీకి పని ఏముంది? వేరే హౌస్ కమిటీ వేయించుకోండి కానీ దీనిలో...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- తోటి సహచర మంత్రి అడిగారు. వీరు ఎందుకు వెనక బడ్డారు.

(అంతరాయం)

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- సాయిబాబా గుడి అక్కడ నుంచి తీసాము. దాని తరువాత ఒక పార్టీ వస్తే కూడా దానిని తీశాము. మళ్లీ పోలీస్ బలగంతో తీసివేయడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇప్పుడు అధికార పార్టీ సభ్యుడే హౌస్ కమిటీ కోరినారు. అంతేగాకుండా గతంలో సమరసింహారెడ్డి ఇక్కడ కూర్చున్న సంగతి తెలుసు. అప్పుడు ఆయన మంత్రిగారు కాదు. మీరు డైరెక్షన్ ఇవ్వండి. మంత్రిగారు ఒప్పుకుంటారు. మీరు విన్నారు. మంత్రిగారు He is compelled to only one earlier question about the encroachment. వారు కూడా ప్రతిపక్ష నాయకుణ్ణి ఛాలెంజ్ చేశారు. ఈ రెండు అంశాలమీద హౌస్ కమిటీ వేయండి. దీని తరువాత రెండవ ప్రశ్న పోతోంది దానిలో 119 కోట్ల రూపాయలు కుంభకోణం ఉంది మమ్ములను రక్షించండి.

మిస్టర్ స్పీకర్:– సమాధానం ఇస్తే ఉపయోగించుకోలేదు, నేను ఎప్పటి నుంచో చెబుతున్నాను మీ ప్రశ్నలు పోతున్నాయని.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రభుత్వానికి డైరెక్షన్ చేయండి. చేసి రెండవ ప్రశ్న తీసుకోండి.

Mr. Speaker:- You are doing wrong thing and there are people I have yet to ask. There are other members also who want to ask.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వచ్చే ప్రశ్న వేయండి. మీరు ఇంతకు ముందు దానిమీద ఒక డైరెక్షన్ ఇవ్వండి. It is a very serious question and that is sufficient.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– నేను రామకృష్ణా స్టూడియో గురించి అడగలేదు. నేను ప్రస్తావన తెచ్చింది నాచారం, గండిపేట, బుద్ధపూర్ణిమ అనే మాట అన్నాను తప్పితే రామకృష్ణా స్టూడియో ప్రస్తావన చేయలేదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– రామకృష్ణాస్టూడియో, నాచారం తరువాత గండిపేట చెప్పాను...

(అంతరాయం)

Mr. Speaker:- Has he not got a right to speak? వారికి మాట్లాడే హక్కు లేదా అని అంటున్నాను. What can I do then?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– చాలా సందర్భాలలో నాచారం, గండిపేట చర్చకు వచ్చాయి. సమయం వృథా కావడం మంచిది కాదు. మీరు డైరెక్షన్ ఇవ్వండి, మంత్రిగారికి. శ్రీ ఎన్.టి.రామారావుగారి ఆస్థి గురించి ప్రతి కాంగ్రెస్ సభ్యుడూ మాట్లాడే విధంగా అవకాశం ఇస్తే అది గంటసేపు అయినా అవుతుంది. ఈ ప్రశ్న రిలవెంట్ కాదు. బుద్ధపూర్ణిమ దానిలో ఏమయినా ఎన్‌క్రోచ్‌మెంట్ ఉంటే చెప్పండి. Let us only confine to Buddha Purnima. బుద్ధపూర్ణిమలో ఏమైనా ఎన్‌క్రోచెస్ ఉంటే చెప్పమనండి సార్, అందుకని రెండుగంటల చర్చ పెట్టండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఎన్.టి.ఆర్.గారి ఆస్థులు, ఎన్.టి.ఆర్. దురాక్రమణల గురించి చెపితే ఒకరోజు సరిపోదు.

మిస్టర్ స్పీకర్:- ఎవరి దురాక్రమణలు అనేవి రాకూడదు.

శ్రీ పి. నాగేశ్వరరావు(ఖమ్మం):- ఈ పరస్పర ఆరోపణలు అన్నీ జరిగాయి. Which is not healthy కాని, in the larger interest of the State వారు చెప్తున్నారు, వీరివైపు నుంచి చెబుతున్నారు. రెంటిమీద ఒక హౌస్ కమిటీ వేయండి. Let us have the House Committee, so that we may decide it.

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగిన దానికి కోర్టులు ఉన్నాయి. సత్వర పరిష్కారం చేయమన్నది ఒకటి ఉంటుంది. కోర్టుల గురించి మీకు తెలుసు నాకు తెలుసు. మన అడ్వకేట్లు ఏమిచేస్తారో మనకు తెలుసు....

Sri P. Nageswara Rao:- I request you to accept the Challenge.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ ప్రశ్న బుద్ధపూర్ణిమలో దురాక్రమణ గురించి ప్రారంభమైనది. బుద్ధపూర్ణిమ ఏరియాలో ఆక్రమణలు అన్నీ ఈవేళ వచ్చినవి కావు. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్న 7 సంవత్సరాలలో కూడా వారు వెకేట్ చేయించడానికి ప్రయత్నం చేశారు. కానీ కోర్టులనండి, న్యాయపరమైన చిక్కులనండి. వాటివల్ల సాధ్యం కాదు. అలాగే ఈ ప్రభుత్వం కూడా ఆక్రమణలన్నింటినీ తొలగించడానికి చిత్త శుద్ధితో అరమరికలు లేకుండా ప్రయత్నిస్తున్నది. అయినా ఇంకా కొంత వ్యవధి పడుతుంది. ఇందాక పెద్దలు రాఘవరెడ్డిగారు అన్నారు. కోర్టులో ఉంటే మీరు ఏమి చేస్తున్నారు నాలుగు సంవత్సరాల నుండి అని. కోర్టులో ఉన్న సమస్యలను పరిష్కరించ డానికి కోర్టుద్వారా మేము తీసుకోవలసిన చర్యలు ప్రభుత్వపరంగా తీసుకొంటున్నాం. అయినప్పటికీ కూడా ఈ ఆరోపణలు అంతటితో ఆగకుండా అటు ఇటు వచ్చాయి. హౌస్ కమిటీలు చాలా వేసుకొన్నాము. హౌస్ కమిటీలో అయినా తేలేది ఏమీ లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను అనేది ఏమంటే బుద్ధపూర్ణిమ ఆక్రమణ గురించి స్పష్టముగా మంత్రిగారు జవాబు చెప్పారు. ఇది కోర్టులో పెండింగ్ ఉంది. హౌస్ కమిటీ వేయవలసిన అవసరం లేదని చెప్పారు. కానీ హౌస్ కమిటీ వేయాలి. అలాంటి ప్రిసిడెంట్లు ఉన్నాయి. అంటున్నారు ఇటువైపు కొందరు మిత్రులు, అటువైపు కొన్ని ఆరోపణలు చేశారు. నేను చెప్పేటటువంటి సలహా అవసరం లేదు అని ఇంకా కాదు, కావలసినదంతే మంత్రిగారు లిస్ట్ అవుట్ చేసి ఏ ఏ ఇస్యూల మీద హౌస్ కమిటీ వేయాలో స్పష్టంగా హి విల్ రిప్లై.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- బుద్ధపూర్ణిమ మీద హౌస్ కమిటీ అవసరం లేదు, ఎందుకండీ, ఎంక్రోచ్‌మెంట్ విషయంగా కబ్జా Everything is crystal clear,

అది ఎంతో దూరములేదు. సెక్రెటేరియట్ ప్రక్కనే ఉంది. కావాలంటే మన ఫ్లోర్ లీడర్లం అందరం కలిసి వెళ్ళి పూర్తిగా ఇన్‌స్పెక్ట్ చేసి చూద్దాం. When every detail is here, why House Committee on Budhapoornima Project.మీరుతీసుకోండి కావాలంటే రామకృష్ణా సినీ స్టూడియో మీద.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము వేయడం ఏమిటండీ.

(అంతరాయం)

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- If the opposition so insists, if the Members so insist. ఒక్క బుద్ధ పూర్ణిమ కాదు, రెండు దిక్కుల నుంచి రెఫరెన్స్‌లు వచ్చాయి కనుక రామకృష్ణా స్టూడియో కానీయండి, నావారం కానీయండి, గండిపేట కానీయండి, నాల్గింటిమీద హౌస్ కమిటీ వేయండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జనార్ధనరెడ్డిగారి ల్యాండ్ గ్రాబింగ్ ఉంది, వాటి మీద కూడా వేయండి.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, దయతో లీడర్ ఆఫ్ ది హౌస్ సూచనలు చేశారు. అల్టిమేట్‌గా మినిస్టర్‌గారు యాక్సెప్ట్ చేశారు. ఐ థాంక్యూ వెరీమచ్ అండ్ ఆల్ సో ది లీడర్ ఆఫ్ ది హౌస్. రెఫరెన్సులో ఇప్పుడుఅనేక ఆరోపణలు ప్రత్యారోపణలు వచ్చాయి. రోశయ్యగారు అన్నారు మేము అన్నాం టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో అవి కూడా ఇంక్లూడ్ వేయండి. జనార్ధనరెడ్డిగారిది అందరిదీ.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇందాక ప్రశ్న అనుబంధ ప్రశ్నలు వేసిన సందర్భంలో మిత్రులు చంద్రబాబునాయుడుగారు, జనార్ధనరెడ్డిగారు బుద్ధపూర్ణిమలో ఆక్రమణలు అన్నీ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పంజాగుట్టలో అక్కడ టెంపుల్ ల్యాండ్ ఎన్‌క్రోచ్ చేశారు...

శ్రీ కె. రోశయ్య:- రికార్డులు చూడండి. రికార్డులలో ఉంటే...

(అంతరాయం)

అధ్యక్షా, హౌస్ కమిటీ అన్నది నేను వద్దన్నా, కావాలని ఇన్‌సిస్ట్ చేస్తే మంత్రిగారు అంగీకరించారు. హౌస్ కమిటీ వచ్చేవరకు ఏ ఆరోపణలు అయితే రికార్డుల్లో ఉన్నాయో వాటి అన్నిటిమీద వేద్దాం. నూతనమైన ఆరోపణలమీద హౌస్‌కమిటీ పరిమితి రాదు, అప్పటి వరకు చేసిన ఆరోపణలు అన్నీ కవర్‌చేద్దాం.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు ఒప్పుకొన్నారు సార్. రోశయ్యగారు ఎందుకు అడ్డు పడుతున్నారు. హౌస్ కమిటీని మేము ఒప్పుకొంటున్నాం. చాలా సంతోషం. జనార్ధనరెడ్డిగారు ల్యాండ్‌గ్రాబింగ్...

మిస్టర్ స్పీకర్:- 8253...చంద్రబాబునాయుడు...

(అంతరాయం)

— శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- హౌస్ కమిటీ అయిపోయింది. రోశయ్యగారు చెప్పినట్లుగా మంత్రిగారు అనౌన్స్ చేసేముందు చర్చ వచ్చిందో దానిమీద టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ కానీ, ఆ వ్యక్తుల మీద ఉంటుంది. నెక్స్ట్ సబ్జెక్ట్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- 8253 చంద్రబాబు,

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 118 కోట్ల రూపాయల సమస్య అధ్యక్షా,
మిస్టర్ స్పీకర్:- చంద్రబాబునాయుడుది మొదటి పేరు ఉంది. ఐ కాంట్ హెల్ప్...

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, దీనిని పోస్టుఫోను చేయండి. మనే పెట్టండి. యిది చాలా యింపార్టెంటు యిష్యూసార్.

మిస్టర్ స్పీకర్:- ఇదేనా నా డ్యూటీ. మీరు యింతసేపు తీసుకోవడం. పోస్టుపోను చేయమనడం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నా రిక్వెస్టు సార్ ఇది పోస్టుపోను చేయండి. యిది చాలా యింపార్టెంటు విషయం సార్. రాష్ట్రంలో గిరిజనులకు సంబంధించినటువంటిది. 118 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు సహాయంతో...

మిస్టర్ స్పీకర్:- ఎవరు ఏది అడిగితే దాన్ని ఎప్పుడుబడితే అప్పుడు పోస్టుపోను చేయమని అడిగితే ఎలా? మీకు ఆలోచన లేదా? దీన్ని పోస్టుపోను చేస్తే ఈ సెషన్‌లో రాదు. నాకు యింకా చాలా క్వశ్చన్స్ వున్నాయి. నేను రేపటికి యివ్వను. నా డిస్క్రెషన్‌మీద విడిచి పెడితే ఈ సెషన్‌లో రాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు మేము ఏదో పొరపాటు అన్నట్లు అంటారు. యింక మూడురోజులే వుంది సార్. యిది చాలా ఇంపార్టెంటు యిష్యూ. మాకు అవకాశం ఇవ్వండి. మై నేమ్ ఆల్సో దేర్.

మిస్టర్ స్పీకర్:- ఆల్ క్వశ్చన్స్ ఆర్ డీమ్డ్ టు బి ఆన్సర్డ్. నేను ఒప్పుకోను. మీకు ఛాన్స్ యిచ్చాను. ప్లీజ్ మీరు కూర్చోండి. నథింగ్ విల్ గో ఆన్ రికార్డ్స్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— అధ్యక్షా, మేము క్లియర్‌గా అడిగినప్పుడు మైకు రాలేదు. జనార్ధనరెడ్డి బుద్ధపూర్ణిమ విషయం గూర్చి వేరుగా చెప్పాము. అదే విధంగా హైదరాబాదులో...

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— మేము చెప్పింది రికార్డులోకి రాలేదు. అందుకని చెపుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:— దేరీస్ నో యామ్‌బిగ్యుటీ. ఐ హావ్ మేడ్ యిట్ యాంప్లీ క్లియర్. దేరీజ్ యాన్ ఎండ్ ఆఫ్ ది మాటర్. రికార్డ్సు మీద వున్నాయి. వాటిని కలిపి చూద్దాం. హౌస్ కమిటీ వేద్దాం. హౌస్ కమిటీ అకకర లేదు ఏదో తొందరపడి అన్నాము అంటారా? దెన్ వుయ్ కెన్ కన్‌సిడర్.

**జాతీయ పట్టుపరిశ్రమ ప్రాజెక్టువే యంత్రాల కొనుగోలు చేయుటలో దుర్వినియోగం**

220—

*8253—సర్వశ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, ఎం. రఘుమారెడ్డి, (నల్గొండ) కె. రమాకాంత్ (బోధన్), శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి), ఎన్. అంజనేయులు (ఎల్లారెడ్డి), సిహెచ్. విద్యాసాగరరావు, ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి, వి. జయపాల్ (పరకాల) డా. టి రాజేశ్వరరావు (వర్ధన్నపేట):— గ్రామీణాభివృద్ధి, చేనేత, జౌళి, పట్టుపరిశ్రమల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రపంచబ్యాంకు సహాయంతో పనిచేస్తున్న జాతీయ పట్టుపరిశ్రమ ప్రాజెక్టులో యంత్రాలు కొనుగోలు చేయు సందర్భములో భారీయెత్తున దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దుర్వినియోగం చేయబడిన సొమ్మెంత; అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసికొన్న చర్య ఏమి?

శ్రీ డి. శ్రీనావాస్:— (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, ఈ సందర్భంగా వినండి. ఈ సెరికల్చర్‌లో ఇండో స్విస్ ప్రపంచబ్యాంకు సహాయంతో ....

మిస్టర్ స్పీకర్:— నేను సప్లిమెంటరీలు ఎలా చేయను. నో సప్లిమెంటరీస్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరు సప్లిమెంటరీస్‌లో డిక్లేర్ చేసిన దానిని అడుగుతున్నాను. మీరు అగ్రీ అయిందే యిది. సమస్యకు ప్రాధాన్యం యివ్వాలి. మీరు టెక్నికాలిటీస్‌కు ప్రాధాన్యత యిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:– అలా ఏమీ జరగడంలేదు. మీరు సప్లిమెంటరీలు క్లోజ్ చేయండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– జనార్ధనరెడ్డిగారి గూర్చి కూడా వచ్చిందని నా అభిప్రాయం. అతను రిప్లై ఇవ్వాలనుకుంటున్నాడు...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు మిగతా ప్రశ్నలన్నీ పూర్తిచేస్తారా? మీరు అడిగినప్పుడు పోస్టుఫోన్ చేయమంటే ఎలా? మీకు మైకు ఎందుకు? మీరు అడిగినప్పుడు యివ్వాలనే హక్కులేదు. యిలా చేయడం సబబు కాదు. మీరు వారిని అడిగే హక్కు లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, లీడర్ ఆఫ్ ది హౌస్ సభాసంఘాన్ని వేయాలని మీరు అడిగినప్పుడే వున్నది అది. అప్పటికే జనార్ధనరెడ్డిగారిమీద వస్తే ఆయన ఆన్సరు చేయడానికి కూడా యిష్టపడ్డారు. కానీ ఆన్సరు చేయడానికి యిష్టపడవద్దని, ఏదైతే అప్పటిదాకా వుందో రిగార్డింగ్ బుద్ధపూర్ణిమ , తదితర పరస్పర ఆరోపణలు వచ్చాయో వాటికి సంబంధించిన వాటిని గురించి రికార్డుల్లో ఉన్నాయి. కొత్త అంశాలు అవసరం లేదు. అప్పటివరకు ఎవరిపేర్లు మెంన్షను చేయబడ్డాయో, రోశయ్యగారు చెప్పినట్లు రికార్డులలో వున్నాయండీ. రోశయ్యగారు ఆన్సరు చేసిన దాకా ఎంత రికార్డులో వుంటే అందుకు హౌస్ కమిటీ వేయండి. ఐ అగ్రీ, సర్. వుయ్ స్టాండ్ బై యిట్. మీరు రికార్డు చూసి వేయండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, వివాదం వుండవలసిన పని లేదు. మీరు, మేము అందరం కూడా అంగీకరిస్తున్నాం. హౌస్ కమిటీ అనౌన్స్‌మెంటుకు ముందు ఎవరిని గురించి అయితే మెంక్షనుచేశారో వాటిమీద పెట్టాలని అన్నారు. అంతే అయి పోయింది. యింక దానిని గురించి ఫర్దర్‌గా అక్కరలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, యిందులో ఒక సప్లిమెంటరీ యిచ్చారు...

మిస్టర్ స్పీకర్:– ఎవరి పేరు వుంటే వాళ్లకు యిస్తారు. మీరు ఏ రూల్ అవలంబిస్తున్నారో నాకు చెప్పండి. సప్లిమెంటరీలు యిచ్చే హక్కు లేదు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, రాష్ట్రంలో ఈ పరిశ్రమ సేరిట ఇండో స్విస్ ప్రపంచ బ్యాంకు సహాయంతో 118 కోట్ల రూపాయలు

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:— 9.30 తరువాత క్వశ్చన్స్‌కు నేను ఎలా చేయను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, ఇది గిరిజనులకోసం ఏర్పాటు చేసిన పథకం. దీనికి 118 కోట్ల 44 లక్షల రూపాయలతో స్విస్‌బ్యాంక్ పథకం ఏర్పాటు చేసింది. 118 కోట్ల రూపాయలు అధికారులు స్వాహా చేశారు. 60 లక్షలు పెట్టి మినర్వా కాంప్లెక్స్‌లో షోరూమ్ తీసుకున్నారు. గతంలో ముఖ్యమంత్రిగా యన్.టి. రామారావుగారు ఒక జి.ఓ.ను ఇచ్చారు. దానిప్రకారం ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు నిర్ణయం చేయాలి. కానీ ఈ పట్టు పరిశ్రమకు సంబంధించిన వాటి గూర్చి జి.ఓ.లో వున్న నిబంధనలను అతిక్రమించి అధికారులు, జిల్లాలో అధికారుల ప్రమేయం లేకుండా నేరుగా హైదరాబాదుకు వచ్చి ఆర్డర్సు యిచ్చారు. 300 కార్లకు లోన్సు యిచ్చారు. వందలాది రిఫ్రిజిరేటర్స్ కొని పనిలేకపోతే వాటిలో ఫైల్స్ పెడుతున్నారు. ఒక అధికారి అనంతపురం జిల్లాలో ఆర్.ఐ.డి. 69 లక్షల రూపాయలు 1991 మార్చి నెలాఖరుకు తీసుకున్నారు. దాని గూర్చి ఆడిట్ అభ్యంతరాలను వస్తే, ఆయన మత సంఘర్షణలు అవుతున్నాయి. దేశంలో రాజకీయ నాయకులు శాంతియుత విధానం వల్ల సెటిల్మెంట్స్ రావడం లేదు. ఆ డబ్బు ఖర్చు పెట్టకపోతే రియంబర్స్‌మెంటు రాదు కాబట్టి సొంతంగా తీసుకుని ఖర్చు పెట్టు కున్నారు. అదికూడా రియంబర్సుమెంటు క్లెయిమ్ చేసుకోడానికి మాత్రమే అబ్జర్వు చేసినది యిది. 118 కోట్ల రూపాయలు గిరిజనులకోసం చేపట్టబడిన పథకం కోసం యివ్వబడినది. దాన్ని సర్వనాశనం చేశారు. కాబట్టి మీద్వారా మంత్రిగారికి చెపుతున్నాను. రికార్డు వుంది. ఆర్డర్స్ పెట్టినప్పుడు అందులో కమీషను కూడా యిచ్చినట్లు స్పష్టంగా వున్నాయి. కంపెనీ ఆర్డర్స్ చూస్తే అందులో చాలా స్పష్టంగా వున్నాయి. స్పష్టంగా 3,700 రూ. అడ్వాన్స్ కమిషను యివ్వాలని బొంబాయిలో వున్నటువంటి తమ కంపెనీకి యిక్కడ వున్న ఏజెంట్స్ రాశారు. ఇందులో వున్న సంబంధిత అధికారులకు కమిషను యివ్వాలి అంటే 100 శాతం కమీషను మనకు రావాలి అని అఫీషియల్ లెటర్స్‌లో రాసుకున్నారు. దీనిమీద మంత్రిగారు అంగీకరించి హౌస్ కమిటీని ఒప్పుకోవాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— రూల్ లేదు. రెగ్యులేషను లేదు. మీ ఇష్టం

శ్రీ డి. శ్రీనివాస్:— అధ్యక్షా, స్విస్ ప్రపంచ బ్యాంకు సహాయంతో 118 కోట్ల 9.50
రూపాయల సిరికల్చర్ ప్రాజెక్టు రాష్ట్రంలో నడుస్తున్నమాట వాస్తవం. ఈ కార్యక్రమాలు ఈ 5 సంవత్సరాలకు స్కీమ్ అయివున్నాయి. 1993–94లో పూర్తి అవుతుంది. ఈ ప్రాజెక్టు బేసిక్‌గా మల్బరీ డెవలప్‌మెంటుకు తీసుకున్నది. దీనివిషయంలో విద్యాసాగరరావుగారు ఎంతో ఆందోళన పడుతున్నారు. నాకు కూడా ఆందోళనగా వుంది. కానీ 118 కోట్ల రూపాయలు స్వాహా అంటే మాత్రం నాకు భయం వేస్తున్నది. ఈ ప్రశ్నను అర్థం చేసుకుంటే, దీంట్లో అసలు మెషినరీ పర్చేజెస్‌కు సంబంధించినదిగా యిది వుంది. మరి మెషినరీలను చూసినట్లయితే గత నాలుగు సంవత్సరాలనుంచీ కోటి 40 లక్షల రూపాయల మెషినరీ కొనడం జరిగింది. మరి దానికి కూడా స్పెసిఫిక్‌గా టెండర్స్ కమిటీ వుంది. ఈ టెండర్స్ కమిటీ కేవలం సిరికల్చర్ పథకాలనే కాకుండా, అదనంగా, టెక్నికల్ ఎడ్యుకేషను డిపార్టు మెంటునుంచీ ఒక ప్రతినిధి, అగ్రికల్చర్ డిపార్టుమెంటు నుంచి ఒక ప్రతినిధి వీరు కూడా వుండి, ఈ కమిటీ ద్వారా పర్చేజెస్ చేయడం జరిగింది. అయితే వారు ఆరోపిస్తున్నా రంటే, ఈ రికమండేషన్స్ భిన్నంగా పర్చేజెస్ చేశారంటున్నారు. మరి యిది నాకు కూడా

ఒక యిన్ఫర్మేషను. అది వాస్తవం అయితే, లేదా వారి దగ్గర పేపర్స్ ఉన్నాయి అంటే.......

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మినర్వా కాంప్లెక్స్‌లో 60 లక్షల రూపాయలతో షోరూమ్ తీసుకున్నారు.

మిస్టర్ స్పీకర్:- నేను వినడం లేదు. మీ యిష్టంతో మీరు చెపుతున్నారు. మీకు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ వద్దు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారిని వ్యక్తిగతంగా అడగడం లేదండీ. వారిపై ఆరోపణ కాదు. డాక్యుమెంట్స్‌ను...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మెంబర్స్ మీరు అయితే సిద్ధాంతం ప్రకారం మీరు కూర్చోవాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పేపర్స్ వున్నాయి. ఆన్సర్స్ వున్నాయి. మంత్రిగారిమీద వ్యక్తిగత ఆరోపణకాదు. హౌస్‌కమిటీ వేయాలని అడుగుతున్నాం. గిరిజనులకు వాళ్ల హక్కుల పరిరక్షణకు కృషిచేయాలి.

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, 60 లక్షలు ఏదైతే షోరూము కొన్నారు అంటున్నారో న్యాయంగా చెప్పాలి. యిది ప్రభుత్వ దృష్టికి రాలేదు. అటువంటిది ఏదైనా జరిగివుంటే, రూల్స్‌కు వ్యతిరేకంగా జరిగివుంటే దానిమీద చర్య తీసుకోక తప్పదు. మరి అది ఏ విధంగా జరిగిందో, నాకు దాని గురించి అయిడియా లేదు. వీటి గురించి యిది వరకు కూడా కంప్లైంట్స్ వచ్చాయి. దీనిపైన జనరల్ అడ్మినిస్ట్రేషన్ విజిలెన్స్ అండ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఎంక్వయిరీ చేస్తున్నారు. మరి వారు ఆరోపణ యిచ్చిన తరువాత If I am convinced that there is prima facie and there are really some established mis-appropriations going on I have no objection for a House Committee. Let it be established and let I am convinced that there is need for House Committee. If that is done, I have no objection.

(Interruptions)

Mr. Speaker:- I made it clear. I declared it already that there will be no further supplementary. I request all the Members to co-operate. Nobody can comment on the Speaker. Vidyasagara Rao, you know the rule very well.

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఇన్స్ట్రక్టర్ల పదవులను అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా మార్పుట.

221–

*8342 సర్వశ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్), డి. కిరణ్‌కుమార్ (అచ్చంపేట), టి. పురుషోత్తమరావు (వరంగల్లు), వి. మోహన్‌గౌడ్ (నాగర్‌కర్నూలు):– వ్యవసాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆం.ప్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 300 ల ఇన్స్ట్రక్టర్ల పదవులను అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా మార్చిన విషయం వాస్తవమేనా; అయినచో, వారికి మొదటిలో ఎంత వేతనం ఇస్తారు, వారందరూ అసిస్టెంట్ ప్రొఫెసర్ల పదవులలో ఉండుటకు ఆవశ్యక మైన అర్హతలు కలిగియున్నారా;

(ఆ) దానికొరకు ఐ.సి.ఎ.ఆర్., యు.జి.సి. ల అనుమతిని పొందినారా;

(ఇ) ఆ విధంగా మార్చబడిన సదరు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సీనియార్టీని వారిని అసిస్టెంట్ ప్రొఫెసర్లగా మార్చిన తేదీనుండి లెక్కించెదరా?

వ్యవసాయశాఖా మంత్రి (శ్రీ కె. జానారెడ్డిగారు):– (అ) అవునండీ. పోస్టుగ్రాడ్యుయేషన్ అర్హత కలిగి ఉండి, 1–1–86 తేదీ తరువాత 3 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసినట్టి ఇన్స్ట్రక్టర్ల కేడర్‌లోని 340 అధ్యాపకులను అసిస్టెంటు ప్రొఫెసర్లుగా మార్చడం జరిగింది. అసిస్టెంటు ప్రొఫెసర్లుగా నియామకం పొందిన పిదప వారి వేతనాన్ని రు. 2,200–4000 యు.జి.సి. వేతన స్కేలులో రూ.2,200ల కనీస వేతనంగా నిర్ణయించడమైనది. ఈ ఉద్యోగస్తులందరూ అసిస్టెంటు ప్రొఫెసర్ల పదవులు నిర్వహించేందుకు కావలన అర్హతలను కలిగియున్నారు.

(ఆ) అవునండీ. భారతీయ వ్యవసాయ పరిశోధనా పరిషత్ నుండి అనుమతికోరడం జరిగింది. అసిస్టెంటు ప్రొఫెసర్లుగా 1–1–86 తేదీ తరువాత ప్రమోట్ అయిన సిబ్బంది సభ్యులకు అయ్యే ఖర్చును రాష్ట్రప్రభుత్వమే భరించాల్సి వుంటుందని భారతీయ వ్యవసాయ పరిశోధనా పరిషత్ తెలియజేసింది.

(ఇ) ఈ పదవిలో నియమించిన తేదీనుండి సీనియారిటీని పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:– మంత్రిగారు యిచ్చిన సమాధానం సరిగానే వుందండీ. నాకీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

## అంబావరం గ్రామంలో పాలరాయి సర్వే

222–

8362 శ్రీ వి. శివరామకృష్ణారావు (బద్వేలు):– గనులు, చిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడపజిల్లా, టి. కోడూరు మండలం, అంబావరం గ్రామంలో భారీ పరిమాణాలలో పాలరాయి లభ్యమగునను విషయము వాస్తవమేనా;

(ఆ) దానిని వెలికి తీయుటకు ఏదైనా సర్వేను నిర్వహించినారా; లేనిచో, ఎప్పుడు సర్వేను నిర్వహిస్తారు?

గనులు, చిన్నతరహా పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ సిహెచ్. వి. హరిరామజోగయ్య)
(అ) అవునండీ.

(ఆ) ఇప్పటివరకు పద్ధతి ప్రకారం భూగర్భ సర్వేను నిర్వహించలేదు. త్వరలోనే సవివరమైన సర్వే, దర్యాప్తులను చేపట్టడం జరుగుతుంది.

## ద్వైమాసిక బిల్లింగు పద్ధతి

*8339–సర్వశ్రీ డి. కిరణ్‌కుమార్, సి. నర్సిరెడ్డి, టి. పురుషోత్తమరావు, వి. మోహన్‌గౌడ్, ఎ. మోహన్ రెడ్డి (మదనపల్లె) :– ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1992 సెప్టెంబరు మొదలుకొని హైదరాబాదు నగరంలో స్లాబ్‌రేట్లప్రై వసూలు చేయు పద్ధతి స్థానంలో ద్వైమాసిక బిల్లింగు పద్ధతిని ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) 1992 డిశంబరు వరకు బిల్లులను ఇవ్వని విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) బిల్లులను ఇవ్వుటలో జాప్యం వలన వినియోగం పెరిగి తరువాత స్లాబ్‌రేటుకు చేరుటవలన పన్ను చెల్లింపుదారులు వారి తప్పు లేకున్నా బాధలకు గురౌతున్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, నిర్ణీత తేదీలలో బిల్లుల నిచ్చుటకై ఎ.పి. యస్. ఇ. బి. తీసుకొన దలచిన చర్యలెవ్వి? ఆ విధంగా చేయలేక పోయినందుకు ప్రతిపాదించబడిన సహాయమేది?

శ్రీ కె. రోశయ్య:– (అ) స్లాబ్ విధానానికి బదులుగా, 1992, నవంబరు వినియోగపు నెలనుండి హైదరాబాదు నగరంలో రెండు నెలలకు ఒకసారి బిల్లులు జారీచేసే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

(ఆ) రెండునెలలకు ఒకసారి బిల్లులు జారీచేసే విధానం క్రింద వచ్చే అన్ని సర్వీసులను ఎ, బి గ్రూపుల క్రింద గుర్తించడమయింది. గ్రూపు–ఎ క్రిందికి వచ్చే సర్వీసులకు, ఈ కొత్త విధానం క్రింద 1992, నవంబరు వినియోగపు బిల్లులను 1992, డిసెంబరులో జారీ చేయడమయింది. ఆ విధంగానే గ్రూపు–బి క్రిందికి వచ్చే సర్వీసులకు 1992, డిసెంబరు వినియోగపు బిల్లులను 1993, జనవరిలో జారీచేయడమయింది. వినియోగదారులు అందరు రెండునెలలకొకసారి తమ బిల్లులను పొందుతారు.

(ఇ) కాదండీ, వినియోగం రెండు నెలలదైనప్పటికీ, బిల్లులను జారీ చేసేటప్పుడు వినియోగాన్ని నెలసరి ప్రాతిపదికపైననే లెక్కించడం జరుగుతుంది. అమలులోవున్న టారిఫ్ రేట్లను అనుసరించి బిల్లులు జారీచేయడం జరుగుతుంది.

(ఈ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌సంస్థ కొన్ని ప్రాంతాలకు బిల్లులను పోస్టులో పంపడంతోపాటు వినియోగదార్లకు బిల్లులు సకాలంలో అందడానికి వీలుగా మెసర్స్ సెట్విన్ వంటి ప్రయివేటు ఏజెన్సీలకు కూడా బిల్లులను అందచేసే పనిని అప్పగించింది. సర్వీసు కనెక్షను తొలగింపుకు పాల్పడే ముందు వినియోగదారునికి తెలియచేయడం కూడా జరుగుతుంది.

## అర్బన్ రిక్రియేషన్ ఫారెస్ట్రీ

224-

*7974-శ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం) :- అటవీశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పట్టణాలు, నగరాలలో 'హరితహారము' లను పెంచటానికి అటవీశాఖలో "అర్బన్ అండ్ రిక్రియేషన్ ఫారెస్ట్రీ" విభాగాన్ని ఏర్పాటు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ పథకాన్ని ఏ ఏ పట్టణాలు, నగరాల్లో ఎక్కడెక్కడ అమలు చేశారు, ఇంతవరకు సాధించిన ఫలితాలేవి?

అటవీశాఖ మంత్రి (శ్రీ కె.వి. సిహెచ్. మోహన్‌రావు):- (అ) (ఆ) అటవీ శాఖలో 'పట్టణ, వినోద అటవీ పెంపకం' విభాగాన్ని ఏర్పాటుచేయాలని ప్రతిపాదించలేదు. అయినప్పటికీ, హైదరాబాదు, తదితర ఎంపికచేసిన పట్టణాల చుట్టుపట్లగల పట్టణ ప్రాంతాలలో దశలవారీగా చెట్లను పెంచాలని ప్రతిపాదించడమయింది. ఇందు నిమిత్తం ఒక పథకం పరిశీలనలో ఉంది.

శ్రీ జి. నాగిరెడ్డి:- అధ్యక్షా, 1993-94 సంవత్సరములో సామాజిక అడవుల 10·
పెంపకం కొరకు ఎంపిక చేసిన శివారు పట్టణాలు ఏవి? రాష్ట్రములో, ముఖ్యంగా రాయల ఉ·
సీమలో అపారంగా బీడుపడి ఉన్న రిజర్వు ఫారెస్టులో, ఏపుగా పెరిగే అటవీ వృక్షాలను పెంచడానికి చిన్నకారురైతులకు లేకపోతే అసలు భూమి లేని పేద వ్యవసాయ కార్మికులకు దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద కేవలం చెట్లు పెంచడానికి కౌలుకు యిచ్చే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ కె.వి.సిహెచ్. మోహన్‌రావు:- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు, హైదరాబాదు చుట్టుప్రక్కల మునిసిపల్ ఏరియాస్‌లో వున్న గ్రామాలలో సామాజిక అడవుల క్రింద చేయడం జరుగుతుంది. అర్బన్‌ఫారెస్ట్రీ క్రింద - తరువాత రెండవ దానికి, ఏ విధమైన అడవి భూములను కూడ లీజుకు యిచ్చే ప్రతిపాదన లేదని మనవి చేస్తున్నాను.

## ప్రపంచ వాణిజ్య ఫెయిర్

225-

*7921-శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి (బాలకొండ), చక్కెర, వాణిజ్యశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదులో 1993, ఫిబ్రవరిలో, ప్రపంచ వాణిజ్య ఫెయిర్‌ను నిర్వహించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ ఫెయిర్‌కు ఎట్టి ప్రతిస్పందన వచ్చినది, మరియు అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

చక్కెర వాణిజ్యశాఖ మంత్రి (శ్రీ మహ్మద్ జాని):- (అ) హైదరాబాదులోని మెసర్స్ నెట్‌వర్క్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడు వారు 1993, జనవరిలో హైదరాబాదు వద్ద వరల్డ్ ట్రేడ్ ఫెయిర్‌ను నిర్వహించాలని మొదట్లో ప్రతిపాదించడం జరిగింది. దరిమిలా ఈ వరల్డ్ ట్రేడ్ ఫెయిర్‌ను ఢిల్లీలో నిర్వహించడమవుతున్నదని వారు తెలియజేశారు.

(ఆ) ఈ ఫెయిర్‌కు ఎటువంటి ప్రతిస్పందన లభించిందో ప్రభుత్వానికి తెలియదు.

**Sri K.R. Suresh Reddy**:- Mr. Speaker, Sir, seeing the potentiality of Hyderabad the then Chief Minister, Sri N. Janardhana Reddy announced that Hyderabad would be made the City of Science. Subsequently, we had a lot of technological parks sprang up in Hyderabad. Now, a World Trade Fair, as told by the Hon'ble Minister, was contemplated by a private company called M/s. Network consultancy Services Private Limited, Hyderabad. Now, this Private Company wanted to have the World Trade Fair at Hyderabad Keeping the magnitude of M/s. Network Consultancy Services Private Limited, Hyderabad, if the fair were held in Hyderabad definitely, we would have attracted a lot of important entrepreneurs from India and abroad. Subsequently, the Minister announced that this World Trade Fair would be conducted at Delhi. Since an idea was given to the Government to have such fairs which would highlight not only potentiality and availability of the material in Hyderabad - will the Hon'ble Minister, taking this as a clue, organise from the Government side any such fairs or seminars to highlight the potentiality of Hyderabad for industrial growth?

శ్రీ మహమ్మద్ జానీ:— అధ్యక్షా, ఈ నెట్‌వర్కు కన్సల్టెన్సీ సర్వీసు అనేది ప్రైవేటు సంస్థ. కేంద్రప్రభుత్వాన్ని ఎప్రోచ్ అయింది. హైదరాబాదులో వరల్డ్ ట్రేడ్ ఫెయిర్‌ని నడుపుతామని కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి తగిన సదుపాయాలు చేయుమని చెప్పడం జరిగింది. మేము ఆ ప్రయత్నం చేసేలోపల, హైదరాబాదులో కన్నా ఢిల్లీలో బాగుంటుందను కున్నారు; వారు. అందుకని ఢిల్లీలో పెడుతామని చెప్పడం జరిగింది. అది యిక్కడ పెట్టడం జరుగలేదు. ఇకముందు వారు ముందుకు వచ్చి హైదరాబాదులోనే మేము వరల్డ్ ట్రేడ్ ఫెయర్ పెడుతాము అని చెబితే ప్రభుత్వం తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకుంటుంది. చేయవలసిన సహకారం చేస్తుంది. అంతేగాకుండా, సురేష్‌రెడ్డిగారు అన్నట్లుగా ప్రభుత్వములో వున్న కామర్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ డిపార్టుమెంటు ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాదు తదితర ప్రాంతాలలో వున్న యిండస్ట్రీస్‌ను గాని ఎగ్రో యిండస్ట్రీస్ ట్రైవ యిండస్ట్రీస్ గాని ప్రపంచానికి పరిచయం చేయడం కొరకు అనేక కార్యక్రమాలు తీసు కుంటుంది. వాటిల్లో సెమినార్స్ గాని లేకపోతే ఫెయిర్స్ గాని లేకపోతే ఢిల్లీలో జరుగబోతున్న ఆల్ ఇండియా ట్రేడ్ ఫెయిర్ గాని — ఫాల్గొని ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్పత్తులన్నింటిని ప్రదర్శించి ప్రపంచములో వున్న వ్యాపారస్తులను ఎట్రాక్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. అంతేగాకుండా రాష్ట్రప్రభుత్వం తరఫున బెస్టు ఎక్స్‌పోర్ట్స్ ఎవార్డు యీ రోజు మేము కూడ యివ్వబోతున్నాము. ఆ కార్యక్రమము యీ రోజు సాయంత్రం జరుగు తుంది. ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమాలు అన్ని సవ్యంగా చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

## ప్లాస్టిక్ సర్జన్ల నియామకం

226—

*8298—(జడ్) శ్రీ వై. రామకృష్ణుడు (తుని):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మూడు సంవత్సరాలకు పైగా అనధికృత గైర్‌హాజరులో వున్న కొందరు ప్లాస్టిక్ సర్జన్లను వారిపై ఎటువంటి క్రమశిక్షణా చర్యను గైకొనకుండా వారి ఉద్యోగంలో అంతరాయాన్ని క్రమబద్ధం చేయుచూ, వారి పునరావాసానికై ఏర్పాటు చేసిన మూడు విభాగాలలో నియమించుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) తిరుపతి వైద్యకళాశాలను, విజయవాడ సిద్ధార్థ క్యాన్సరు ఆసుపత్రిని విస్మరించి హైదరాబాదు, వరంగల్లులో రెండు విభాగాలను ఎట్లా మంజూరు చేసినారు?

ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థికశాఖమంత్రి (శ్రీ కె. రోశయ్య):— (అ) లేదండీ.

(ఆ) ప్లాస్టిక్ సర్జరీ యూనిట్లను సికిందరాబాదులోని గాంధీ ఆసుపత్రిలోను, వరంగల్లులోని ఎం.జి.ఎం. ఆసుపత్రిలోను ఈ సంవత్సరమే క్రొత్తగా ఏర్పాటు చేయడ మయింది. హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జరీ రెండవ యూనిటును ఏర్పాటు చేయడమయింది. ఈ ఆసుపత్రిలో మైక్రోసర్జికల్, స్పెషియో మాక్సిలరీ ట్రామాసర్వీసులను అహర్నిశలు సమకూర్చడానికి గల పనిభారాన్ని దృష్టిలో

ఉంచుకొని ప్రస్తుతమున్న సిబ్బందిని పరికరాలను పటిష్టపరచే నిమిత్తం ఈ యూనిటును ఏర్పాటుచేయడమయింది.

విజయవాడలోని సిద్ధార్థ వైద్య కళాశాలకు అనుబంధించి వున్న సిద్ధార్థ క్యాన్సర్ ఆసుపత్రి అనే పేరు గల ఆసుపత్రి ఏదీ లేదు. వైద్య విజ్ఞాన శాస్త్ర పరిషత్తు నియంత్రణ క్రింద గల ఆసుపత్రులలో ప్లాస్టిక్ సర్జరీ యూనిటును మంజూరు చేసేందుకు ఆ పరిషత్తు నుండి ప్రతిపాదన ఏదీ అందలేదు.

శ్రీ వై. రామకృష్ణుడు:– అధ్యక్షా, చాలామంది డాక్టర్లు– ఇది ప్లాస్టిక్ సర్జన్స్‌కు సంబంధించిన క్వశ్చన్ – అందులో ప్లాస్టిక్ సర్జన్స్ లీవ్ అప్లయి చేయకుండా కొన్ని సంవత్సరాల తరబడి ఇతర దేశాలలో బాగా డబ్బు ఆర్జించిన తరువాత మన రాష్ట్రానికి రావడం, వచ్చిన తర్వాత ప్రభుత్వానికి అప్లయి చేసుకొని – రెగ్యులరైజేషను అవకుండానే పోస్టింగ్స్ వచ్చేవిధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వారి అనాథరైజ్డు ఆబ్సెన్స్‌లో యిక్కడ చేయవలసిన వర్కు సఫర్ కావడం ఒక ఎత్తు, లీవ్ అప్లయి చేయకుండా వెళ్లడం, వచ్చిన తరువాత పోస్టింగ్ యివ్వడం ఒక ఎత్తు, అలాంటి డాక్టర్లు స్పెషలిస్టు ప్లాస్టిక్ సర్జన్స్ ఎంతమంది వున్నారు? అనాథరైజ్డ్‌గా ఆబ్సెంట్ అయిన వారు– వారి మీద ఏమి చర్య తీసుకోబోతున్నారు, వారికి రీయిన్‌స్టేట్‌మెంట్ యిస్తున్నారా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నా వద్ద వున్న సమాచారము ప్రకారము డాక్టరు ఠాకూర్ అమీర్‌సింగ్, డాక్టరు జి.వి. సుధాకర్, వీరిద్దరు ప్రొఫెసర్లుగా ప్రమోట్ కావడం ఆనాడున్న పరిస్థితులలో, తరువాత బయట వున్నటువంటి వారు చేరినప్పుడు, వారికి ఒక స్థాయి తగ్గడం జరిగింది. వారికి ఒక స్థాయి తగ్గగానే లీవ్ అప్లయి చేసి బయటకు వెళ్లారో ఎక్కడికి వెళ్లారో గాని లీవ్‌మీద వున్నటువంటి మాట వాస్తవం. ఠాకూరు అమీర్ సింగ్‌కు సంబంధించినంతవరకు వారు లీవ్ ఎక్స్‌టెండ్ చేయమని అడిగారు. కాని వారి రిక్వెస్టును రిజక్టు చేశారు. ఇప్పుడు వారిమీద ఎంక్వయిరీ ఆఫీసరును ఎపాయింటు చేశారు. వారి రిపోర్టు రావలసిన అవసరముంది. డాక్టరు జి.వి. సుధాకరరావు ప్రొఫెసరుగా ప్రమోటీ అయి కర్నూలులో ఎపాయింటు అయినారు. అక్కడి నుండి వారు లీవ్ మీద వెళ్లారు. కొంతకాలం లీవ్ శాంక్షన్ అయింది. సబ్సీక్వెంట్‌గా లీవ్ శాంక్షన్ గాకుండా వుంది. వారిని కూడ అసిస్టెంటు ప్రొఫెసరుగా డిమోట్ చేసిన తరువాత ప్రొఫెసరుగా వేస్తేనే జాయిన్ అవుతాను లేకపోతే కాను అంటున్నారు. వారిమీదకూడా ఎంక్వయిరీ ఆఫీసరును వేయడం జరిగింది. గౌరవసభ్యులు రామకృష్ణుడుగారు చెప్పిన మాటతో ఏకీభవిస్తున్నాను. ప్లాస్టిక్ సర్జన్స్ అనే కాదు. వేరే ప్రావీణ్యం కలిగినటువంటి అనేకమంది డాక్టర్లు, వారికి ఎక్కడైతే స్థానం కావాలని కోరుకుంటారో, అక్కడ యివ్వకపోతే చేరడానికి యిష్టపడడం లేదు. ఈ సమస్యలు వున్నవి. ఎన్.జి.వో. సర్వీసురూల్సు వున్నవి. ఏ చర్య తీసుకోవాలో అవి అన్నీ
10 తీసుకోవడం జరుగుతోంది. ఈ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఏమైనా వారికి సర్వీస్ రూల్స్–అవన్నీ ఉన్నాయి. మనం ఏ చర్య తీసుకోవాలని అన్నా ప్రొపర్ ఎంక్వయిరీ కండక్టుచేసి సర్వీసు రూల్సుకు అనుగుణంగా తీసుకోవలసి ఉంటుంది తప్ప మరొకరకంగా తీసుకునేదానికి వీలు లేదనే మాట మనవిచేస్తున్నాను.

## సంగం ఫ్యాబ్రిక్స్‌కు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధిసంస్థ ఋణము

189-

*8294-శ్రీ ఎన్. యతిరాజారావు:- భారీపరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలోని సంగం ఫ్యాబ్రిక్స్ లిమిటెడ్‌కు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఒక కోటి ఏబది లక్షల రూపాయల ఋణాన్ని ఇచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ పరిశ్రమ ఏ తేదీన ప్రారంభించబడినది, దానిలో ఎటువంటి సరుకుల ఉత్పత్తి జరుగుతున్నది;

(ఇ) ఆ పరిశ్రమ ఇప్పుడు కూడా పనిచేయుచున్నదా;

(ఈ) ఇంతవరకు ఋణం ఎంతమొత్తాన్ని రాబట్టారు; మిగిలియున్న బాకీ మొత్తమెంత?

భారీపరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి):- (అ) ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఈ యూనిట్‌కు రూ.82.37 లక్షల మేరకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

| | రూ. లక్షలలో |
|---|---|
| ఈక్విటీ | 10.40 |
| కాలిక ఋణం | 59.58. |
| సీడ్ కాపిటల్ | 12.39 |
| మొత్తం | 82.37 |

(ఆ) ఈ కంపనీ 1982లో ఉత్పత్తి కార్యకలాపాలను ప్రారంభించింది. సంవత్సరానికి 69 లక్షల మీటర్ల స్థాపిత శక్తితో ఈ కంపెనీ కాటన్/పాలియస్టర్ గ్రే వస్త్రాన్ని ఉత్పత్తి చేస్తున్నది.

(ఇ) మెస్సర్స్ టిబ్రేవాలా బ్రదర్స్‌కు చెందిన మెస్సర్స్ సిద్ధివినాయక సింథటిక్స్ ప్రయివేట్ లిమిటెడ్‌వారు ఈ యూనిట్‌ను 1988 సంవత్సరంలో స్వాధీనం చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా, కొత్తూరు గ్రామంలో మెస్సర్స్ సిద్ధివినాయక సింథటిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో ఈ యూనిట్ పనిచేస్తూనే వున్నది.

(ఈ) ఈ రోజుకు బకాయివున్న మొత్తం:

| | |
|---|---|
| అసలు+వడ్డీ | రూ.50.24 లక్షలు |
| వసూలైన మొత్తం | రూ. 1.19 లక్షలు |

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, నేను సంగం ఫ్యాక్టరీకున్న లిమిటెడ్‌మీద ప్రశ్న వేసాను. దానిని మెస్సర్స్ సిద్ధివినాయక సింథటిక్స్ ప్రయివేట్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది. అసలు ఈ సంగం ఫ్యాక్టరీకున్న లిమిటెడ్ పెట్టినప్పుడు దాని పార్ట్‌నర్స్ ఎవరు? వారి పేర్లేమిటి? వారికి ఏ సంవత్సరంలో లోను ఇచ్చారు? ఎంత ఇచ్చారు?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, మొట్టమొదట ఈ సంగం ఫ్యాక్టరీకున్న లిమిటెడ్‌ను ఐ.డి.సి. సహకారంతో 1980లో స్థాపించారు. ఇది ఒక సంవత్సరం ఆలస్యంగా 1982లో ఉత్పత్తి ప్రారంభించింది. దాని తరువాత కార్యకలాపాలు సరిగ్గా నడవకపోవడంవల్ల 1985లో కంపెనీ మూసివేయబడింది. దాని తరువాత ఎస్.ఎఫ్.సి. యాక్టులోని సెక్షను 29వ నిబంధన మేరకు దీనిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. తరువాత దానిని మెసర్సు టిబ్రివాలా ట్రేడర్సు ప్రయివేటు లిమిటెడ్‌వారు మార్చి 1988లో కొనుగోలు చేశారు.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, నేను అడిగింది అది కాదు. అది స్థాపించి నప్పుడు దానిలోని భాగస్వాములు ఎవరు?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- ఇది ఐ.డి.సి. సహకారంతో స్థాపించారు అనేమాట చెప్పాను.

శ్రీ ఎన్. యతిరాజారావు:- ఇది జాయింటు వెంచరు కదా. దానిలో పార్ట్‌నర్సు ఉంటారు కదా. వారి పేర్లు ఏమిటి?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- శ్రీ జి. శంకర్‌రావు అనే వ్యక్తి చీఫ్ ప్రమోటర్‌గా ఉన్నారు. దీనికి ఐ.డి.సి. సహకరించింది. నేను ముందే చెప్పినట్లు ఐ.డి.సి. ఈక్విటీ 10 లక్షల 40 వేలు, రుణం 59 లక్షల 58 వేలు, సీడ్ కాపిటల్ 12 లక్షల 39 వేలు. మొత్తం 82 లక్షల 37వేల రూపాయలు. మొత్తం కోటి 50 లక్షలు ఇచ్చారని వారు అంటే కోటి 50 లక్షలు కాదు 82 లక్షల 37 వేలు అనే మాట చెప్పాను.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, మంత్రిగారు ఎందుకు దాస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. వారి పేర్లు బహిరంగపరచడానికి మంత్రిగారికి ఇష్టం లేదనుకుంటాను. ఇందులో ముగ్గురు పార్ట్‌నర్సు ఉన్నారు. శ్రీ ఎన్.వి.ఆర్.ఎస్.రెడ్డి, శ్రీ ఎన్. నరేష్ రెడ్డి, శ్రీరామసాహెబ్ రఘురామిరెడ్డి, ఈ ముగ్గురూ దానిలో పార్ట్‌నర్సు. ఈ ముగ్గురూ కలిసి ఈ పరిశ్రమను స్థాపించడం జరిగింది. దాదాపు ఆ పరిశ్రమ పేరుమీద వారు కోటి 50 లక్షలు వారు తీసుకున్నారని మేము అంటున్నాము. మంత్రిగారు 82 లక్షల చిల్లర అని అంటున్నారు. ఈ 82 లక్షల చిల్లర తీసుకొని పరిశ్రమను స్థాపించకుండా వారు ఆ విధంగా గడుపుతూ ఉంటే 1982లో ప్రారంభించారని చెబుతున్నారు అది సరైనది కాదు. ఇది టిబ్రివాలాకు ఎట్లాగ పోయింది. ఎందుకుపోవలసి వచ్చింది? ఈ లోను తీసుకునేప్పుడు వారు భూములు ఏమైనా సూరిటీ పెట్టారా? ఇప్పుడు ఆ భూముల పరిస్థితి ఏమిటి?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, నా దగ్గర ఉన్నటువంటి సమాచారాన్నిబట్టి వారు చెప్పిన ఆ మూడు పేర్లు నా దగ్గర లేవు. శ్రీ జి. శంకర్‌రావు అనే వ్యక్తి మాత్రం

చీఫ్ ప్రమోటర్‌గా ఉన్నారు. నష్టాలు వచ్చాక, సిక్ అయ్యాక, దానిని టిబ్రివాలా బ్రదర్సుకు ఇవ్వడం జరిగింది. దాని తరువాత సిద్ధివినాయక సింథటిక్స్ అని పేరు మార్చుకొని కొన్ని రోజులు నడిపారు. అది మళ్లీ ఇప్పుడు సిక్ అయింది. వారుచెప్పినట్లు ఇంకా బకాయీలు పేర్కొని ఉన్నాయి. వీటిని వసూలు చేసే బాధ్యత ఎస్.ఎఫ్.సి. మీద ఉంది. ఇది ఎవరి చేతిలోకి పోకుండా మేము - ఎస్.ఎఫ్.సి. స్వాధీనం చేసుకొనడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పాలియస్టర్ గ్రే వస్త్రాన్ని ఉత్పత్తి చేయడానికి ఈ సంఘం ఫాబ్రిక్స్ లిమిటెడ్‌కు లైసెన్సు ఇవ్వడం జరిగింది. మంత్రిగారిని నేను సూటిగా అడుగుతున్నాను. వీరు ఆ క్లాత్ మాన్యుఫ్యాక్చర్ చేయకుండా రా మెటీరియల్ బదులు మాన్యుఫాక్చర్ క్లాత్ తీసుకొని వచ్చి డై చేసి ప్రింటుచేసి మార్కెటింగు చేసిన మాట వాస్తవమేనా? ఈ విధంగా ప్రభుత్వాన్ని మోసం చేసిన మాట వాస్తవమేనా? 1982లో ప్రొడక్షనులోకి వెళ్లిందని, 1985లో సిక్ అయిందని మీరు అన్నారు. 1982 నుంచి 1985 వరకు టర్నోవర్ ఏమిటి? సెక్షను 29 ప్రకారం అది రీఆక్షను అయిన తరువాత సిద్ధివినాయక సింథటిక్ ప్రయివేట్ లిమిటెడ్‌వారు హ్యాండోవర్ చేసుకున్నారు. ఇప్పుడు అది సిక్ అయిందని అన్నారు. సిక్ అయి ఎన్ని సంవత్సరాలు అయింది? ఈవేళ బకాయీలు ఉన్నాయి. దీనిని రికవరీ చేయుటకు మీరు తీసుకున్నటువంటి చర్యలు ఏమిటి? Did the unit start manufacturing or is it cheating the Government by only marketing the cloth imported?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, టిబ్రివాలా బ్రదర్సు ప్రయివేట్ లిమిటెడ్ వారు దీనిని మార్చి 1988లో కొనుగోలు చేసారు. దీనిని 65 లక్షల 31 వేల రూపాయలు చెల్లించడానికి ఒప్పందం జరిగింది. ఆ తరువాత కేవలం రూ.7 లక్షలు మాత్రమే చెల్లించారు. మిగిలిన రు. 58 లక్షల 31 వేలు టరం లోనుగా పరిగణించబడింది. ఎ.పి.ఐ.డి.సి., ఎస్.ఎఫ్.సి., ఆంధ్రాబ్యాంకు తరఫున ఇది టరంలోనుగా పరిగణించ బడింది. అందులో ఎ.పి.ఐ.డి.సి. షేరు 35 లక్షలు మాత్రమే.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, 58లక్షల రూపాయలకు టిబ్రివాలా కొన్నారని చెప్పారు.

ఎస్. సంతోష్‌రెడ్డి:- 65 లక్షల 31 వేలకు.

Sri K. Vidyadhara Rao:- The difference of amount which is being financed to Sangam Fabrics and the amount realised from Tibrewala-- దాని రికవరీకి మీరు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పండి. అది రికార్డు చేయడానికి వెళితే ఊరిలోకి ఎమ్.ఆర్.ఓ.ను రానీయలేదు. ఎంక్వయిరీ జరగ నీయలేదు. ఇచ్చిన లాండు -. The land given in surety for this amount is not the land owned by the people who have given in hypothecation. They cheated the Government. Is it not a fact?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, ఇంతవరకు టోటల్‌గా వారు చెల్లించినటువంటి డబ్బు–ఇన్‌క్లూడింగు డౌన్ పేమెంట్సు 7 లక్షలు– 26 లక్షల 57వేలు మాత్రమే. మిగిలిన 26 లక్షల 33 వేలు ఇంకా ఇవ్వవలసి ఉంది ఇంటెరెస్టు కాకుండా. దాని విషయంలో రేపు బోర్డు మీటింగులో చర్చిస్తారు. ఇది ఒక్క ఎస్.ఎఫ్.సి. ఇన్‌వాల్వుమెంట్ కాకుండా ఐ.డి.సి., ఆంధ్రాబ్యాంక్ కూడా ఉన్నాయి కనుక వారి ముగ్గురితో చర్చించి రెండు మాసాలలోగా మొత్తం రికవరీ చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఒకవేళ రికవరీకి ఏమైనా ఇబ్బందులు ఉంటే దానిని మళ్ళీ సీజ్‌చేసి ఎస్.ఎఫ్.సి. స్వాధీనం చేసుకొనడానికి చర్యలు తీసుకొంటుంది.

శ్రీ కె. విద్యాధరరావు:– నేను అడిగింది అది కాదు. ఈ సంఘం ఫాబ్రిక్సునుంచి మీరు ట్రాన్స్‌ఫర్ చేసాక The amount which is not realised from the new party-- సంగం ఫాబ్రిక్సునుంచి మీరు సిద్ధివినాయక్ సింథటిక్స్ ప్రయివేటు లిమిటెడ్‌కు సేల్ చేశారు. మీరు సేలు చేసినప్పుడు మీకు 65 లక్షలే రియల్జైజు అయింది. 65 లక్షల రూపాయలే అయింది కనుక ఆ డిఫరెన్సును రియల్జైజు చేయడానికి మీరు రికవరీ చేసారా? చేయకపోతే చేయడానికి మీరు తీసుకొంటున్నటువంటి చర్యలు ఏమిటి?
10.20 తెలిసిచేసినప్పుడు – 65 లక్షల రూపాయలు రియల్జైజ్ అయినదా? 65 లక్షల రూపాయలు
ఉ. రియల్జైజ్ చేయడానికి ఆ డిఫరెన్సు వసూలుచేసి రికవరీ చేశారా? చేయకపోతే ఆ విధముగా చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ యస్. సంతోష్‌రెడ్డి:– సామాన్యంగా–సిక్ అయినప్పుడు జనరల్‌గా జరుగుతున్నది ఏమిటంటే మూతపడితే యస్.యఫ్.సి. గాని, మా ప్రమోటింగు ఏజెన్సీస్ ఐ.డి.సి. గాని, ఆక్షను చేస్తాయి. ఆక్షను చేసినప్పుడు కొంత వేల్యూ కడతారు. ఆ వేల్యూ ప్రకారం చేస్తారు. ఆక్షను బిడ్ చేయడం అనేది మొదటిసారి చేస్తారు? అనుకున్న ఎమౌంట్ రాకపోతే రెండవసారి చేస్తారు. రెండవసారి రాకపోతే మూడవసారి చేస్తారు. అప్పటికి రావలసిన డబ్బు రాకపోతే అమ్మివేయడం జరుగుతుంది. ఆ విధముగా యిక్కడ జరుగుతున్నది. రికవరీకి ఇన్షియేట్ చేస్తున్నాము. రెండు మాసాల లోపల రాబట్టడానికి ప్రయత్నం చేస్తాము. కాకపోతే స్వాధీనము చేసుకోవడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ యస్. యతిరాజారావు:– అధ్యక్షా, . . .

మిస్టర్ స్పీకర్:– 11.20 ని.లకు 304లు అయిపోవాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అట్లాగయితే ఎట్లాగు. మేము సహకరిస్తాము.

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్ తీసి వేయండి. ఆ విధముగా సహకరించండి.

Sri S. Santosh Reddy:- The amount due from Sangham Fabrics and A.P.I.D.C. is Rs. 128 lakhs 84 thousand, S.F.C. Rs.103 lakhs 33 thousand. Total Rs. 230 lakhs 21 thousand. This is inclusive of interest also.

శ్రీ యన్. యతిరాజారావు:- కొన్ని పేర్లు దాచుతున్నట్లుగా కనపడుతున్నది. కావాలని దాచుతున్నట్లుగా కనపడుతున్నది. ఐ.డి.సి. వారికే డబ్బు రావాలనే ఉద్దేశ్యంతోనే నేను ఈ సప్లిమెంటరీ అడుగుతున్నాను. యం.ఆర్.ఒ. వరంగల్ జిల్లా మానికొండలో భూముల వెరిఫికేషను గురించి వెళ్లారు. ఎ.పి.ఐ.డి.సి. వారికి రావలసిన 50 లక్షల గురించి యం.ఆర్.ఒ.ను అక్కడ భూముల వెరిఫికేషను కొరకు వెళ్లమని కోరితే ఆయన పురుషోత్తపురం వెళ్లితే ఆయనను ఆ ఊరిలోనికి రానివ్వకుండా ఆ ఊరి బయట నుంచే తిప్పి పంపించి వేశారు. ఆయన ఆ గ్రామము భూముల వెరిఫికేషను గురించి వెళ్లారు. అది భూస్వాముల చేతుల్లోకి పోతున్నది. ఆయన భూముల వెరిఫికేషను చేయలేక తిరిగి రావడం

శ్రీ యస్. సంతోష్‌రెడ్డి:- ఇందాక నేను మనవిచేసినట్లుగా అన్ని చర్యలు తీసుకుంటాను.

## స్వల్పవ్యవధి ప్రశ్న

### DEVELOPMENT OF SPORTS GROUNDS IN OLD CITY OF HYDERABAD.

226-A-

SNQ. 8299-L.-Sri Mohd. Virasat Rasool Khan (Charminar)

Will the Minister for Tourism and Culture and Sports be pleased to state:

(a) whether it is a fact that there are number of Sports grounds specially in Charminar Constituency for improving the sports facilities in old city.

(b) whether the Government consider to start coaching camps for children in old city by selecting boys/girls and speed up to develop the grounds etc; and

(c) if not, the reasons therefor?

...... Minister for Tourism & Culture and Sports (Smt. J. Geetha Reddy):- (a) Yes, Sir.

(b) Yes sir.

(c) Not applicable.

Sri Mohd. Virasat Rasool Khan:- Mr. Speaker Sir, I thank the Hon'ble Minister for agreeing that there are grounds in old city which require development and that there are

Children in old city which require development and that there are children in old city who have to be encouraged and the Sports Authority has to spend some money on those grounds for their development. The Hon'ble Minister belongs to Twin Cities. She knows all the problems regarding sports and I request her to spend some money for the development of grounds in the old city. We have got talented children. The only problems is that they do not have proper sports facilities. So, I request the Hin'ble Minister to declare in the House and earmark some amount for the development of grounds and other facilities for the sports loving children of Old City.

Dr. J. Geetha Reddy:- Sir, I would also like to say that the Hon'ble Member is a very good sportsman himself and he has performed excellently yesterday, thereby contributing to the success of CM's XI. He betted very well. I am not surprised that the question of this nature has come through him. He is well aware that there are so many play-grounds in the old city and talking about his own Constituency, Charminar I would like to take this opportunity to tell the House through you Sir, that in his Constituency there is a play-ground by name Devdi Khursheed Jah at Chowk and of course there are lot of other play-grounds. I would like to take this opportunity again to inform the House through you sir that near the Chowk we have Falaknuma Junior College ground where Football and Tenny Koit are played. In Malakpet there are Chanchalguda Junior College for Football ground and Mumtaz College Football Ground which are run by Quli Qutub Shah Stadium. Some other grounds are: City College Football grounds, Mallepalli Football Playground, Quli Qutub Shah Urban Residential School Tenny Koit ground and in Machili-kaman there is Darul-ul-oom School and Junior College Kho Kho ground, Saroornagar Tenny Koit ground. At Shamsheer Gunj there is Prasanna Gajaanana School and Junior College where there is Khokho ground. There is Government Juvenile Home for Boys run by the Jail Department, Saidabad for Volley Ball playground. There are two proposed grounds. One is in City College for Basket Ball and one in Quli Qutub Shah Residential School for Volley Ball. Apart from this, there are lot of other playgrounds run in the Golconda area by the Sports Authority of India and we have a feeling that all these grounds are well developed and lot of coaching is going on here. Tournaments are being conducted. We want to improve and encourage the competitive spirit between the players. Therefore, there are regular competitions going on the coaching is part-time during school days and during holidays it is full-time. There is honorarium given to the Coachers @ Rs.300/- per month. If there is any specific ground that is not developed, I would request the Hon'ble Member to tell me through you Sir. Thank you.

Smt. Christine Lazarus (Nominated):- Mr. Speaker Sir, you are well aware that sports build body, mind and soul. There are many grounds all over the State that need to be developed for sporting talent. I request the Hon'ble Minister through you to see that these grounds are developed with facilities to coach the students during the summer caps during May, after examinations.

Dr. J. Geetha Reddy:- Sir, the question was regarding the grounds of the old city and of Charminar. I request the Hon'ble Member to put a separate question specifying which play-grounds in the States are to be developed.

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- Speaker Sir, the Hon'ble Minister was very kind to tell us a few names of the grounds. Sir, what I would like to know from her is what is the area of all these grounds put together and what is the sportsmen population which these grounds are expected to serve? Does these conform to any ratio if the Government has fixed any ratio?

Mr. Speaker:- You are not coming to play for the grounds. You will come for neither Cricket nor any other game.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, in the old city there are lot of grounds. What is the total area? What is the population of sportsmen, whom they are expected to serve? If there is any ratio fixed by the Sports Authority, what is that? Is it a shortfall or excess? If it is a shortfall, what is the Government going to do to fill up the shortfall?

Dr. J. Geetha Reddy:- There are about 1,000 young children being coached in this area, Sir. There is no ratio fixed.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, is the Hon'ble Minister trying to tell us that the total population of sports children in the Old City is 1,000? What is the total area of grounds available and the population that it is expected to serve? If these two are not understood properly, we do not know where we stand.

Dr. J. Geetha Reddy:- Sir, I request the Hon'ble Member to put a separate and specific question.

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, do you think that it is not a specific question ? If you think it is not a specific question, I have nothing to say. If you think it is a specific question and the Minister is not answering, please make the Minister answer. Or in protest I will sit down.

Dr. J. Geetha Reddy:- Sir, I hope the Hon'ble Member has read the question. It does not talk about the specific requirement as he has mentioned.

Sri P. Ashoka Gajapathi Raju:- Is that a general supplementary or not, Sir? You should come to the rescue of the Member. If you think that this is not a genuine supplementary arising out of the main question, you say so.

Mr. Speaker:- She has no answer. She wanted a separate question.

Dr. J. Geetha Reddy:- We are allowing anybody to come and play. Why does he curtail it to a number only? Any one is welcome to come and play.

.30 Sri P. Ashoka Gajapathi Raju:- Is it not a general supplementary? You should come to the rescue of the Member. If you think that it is not the general Supplementary out of the question......

Mr. Speaker:- She wants a separate question.

Dr. J. Geetha Reddy:- We are allowing anybody to come and play.

Sri P. Ashoka Gajapathi Raju:- I am asking about the infractructure.

Mr. Speaker:- On that infrastructure, put a separate question, not in this.

Sri K. R. Suresh Reddy:- The demand and supply is never proportionate not only in the Sports Ministry but in other Ministries also. What I Would like to request through you is that the grounds which are already made available not only in Charminar area but throughout the State, the condition of the play grounds is deteriorated. Has the Government got any specific programme or is the Government contemplating any programme for improving all these play grounds? Have the Government any proposals wherein sporting population can be identified and encouraged? Is the Government giving such facility?

Dr. J. Geetha Reddy:- Sir, I Would request the Hon'ble Member that if he has any particular ground, he can bring it to my notice and he can ask a separate question on this.

నా

## శ్రీ మహమ్మద్ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి శాసనసభ ఎం.ఐ.ఎం. పార్టీ నాయకునిగా ఎన్నుకోబడ్డారు.

Mr. Speaker:- Sri Mohd. Ibrahim Bin Abdulla Masqati has been elected as Floor Leader of the Majlis Ittehadul Muslimeen Legislature Party. I treat him as Leader of the M.I.M. Legislature Party.

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- 304....

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- జీరో అవర్ ఉంది సార్.

మిస్టర్ స్పీకర్:- అప్పుడప్పుడు ఏమెత్తుకు పోయింది అంటే నల్ల తలకాయలు ఎత్తుకుపోయాయి చిన్న ఎలుకలు అన్నట్లు ఉంటుంది ఇది. జీరో అవర్ ఎలా అంటే 304, అన్నీ 11-20 కి అయిపోవాలి. అప్పుడు ఎడ్జరన్ చేస్తాను. అప్పటికి అన్నీ కంప్లీట్ కావాలి.

Sri N.T. Rama Rao:- There are some important issues to be presented during the zero hour.

మిస్టర్ స్పీకర్:- నేను ఏమి చేయలేను. నేను అందుకనే జీరో అవర్‌లో పాతవి ఎత్తకండి కరంట్ సబ్జక్ట్ మీదకే లిమిట్ కమ్మని చెపుతున్నాను. అన్నీ 11-20 కి కంప్లీట్ చేయండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- మద్యపాన నిషేధం విషయంలో మరి ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోంది. ఎందుకు ప్రజలు కోరే విధముగా వారి విధానాన్ని ప్రకటించలేక పోతున్నారు. గవర్నరుగారి స్పీచ్‌లో కేవలం త్వరలో ప్రకటిస్తామని అన్నారు. రేపటితో అయిపోతుంది మన అసెంబ్లీ. మరి ఎప్పుడు ప్రకటిస్తారు? అదే విధంగా లీడర్ ఆఫ్ ది హౌస్ కూడా చెప్పారు. ఈ సెషన్ ముగియక ముందే ఈ హౌస్‌లోనే ప్రభుత్వ సిద్ధాంతము ఏమిటో తెలియచేస్తామని చెప్పారు. మీకు తెలిసిన విషయమే. మరి ఈనాడు ప్రజలందరు ఎదురు చూస్తున్నారు. ఏమిటి ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటి, సిద్ధాంతము ఏమిటి? ఒకచోట ఏమో, మరి ముఖ్యముగా ఈ బడ్జెటులో ఈ రేట్లు పెంచడం వల్ల ఆదాయం సుమారుగా రు. 62 కోట్లు వస్తుందని అన్నారు. ఒక ప్రక్కన నిషేధించాలని, ఒక ప్రక్కన ఆదాయం వస్తుందని అంటే దీనిని ప్రజలు ఏవిధంగా నమ్మాలో నిర్దిష్టంగా చెప్పవలసిన అవసరం ఉందని తమ ద్వారా ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. గౌరవనీయులైన లీడర్ ఆఫ్ ది హౌస్‌కి తెలియజేస్తున్నాను. వారి యొక్క ప్రభుత్వ విధానం ఏమిటి. మరి కోట్ల కొలది ఆడబిడ్డలు బజారున పడ్డారు. వారందరిని అరెస్టులు చేస్తున్నారు, లాఠీ చార్జీలు చేస్తున్నారు. ఈ విషయములో ఏమని వారందరికి కూడా ప్రభుత్వం...

(ఇంటరప్షన్స్)

కాబట్టి, దీని విషయములో నిర్దిష్టంగా మీ విధానం ఏమిటి, ఏమి చెపుతారు అది చెప్పవలసిన అవసరం ఉందని కూడా మనవి చేస్తున్నాను· అదే విధంగా రిపబ్లిక్ డే స్పీచ్‌లో కూడా గవర్నరుగారు నేను సపోర్టు చేస్తున్నాను మద్యపానాన్ని నిషేధించవలసిందే, ఆడబిడ్డల గోడు వినవలసిందే అని చెప్పారు·

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో అది చెప్పారు, వారి స్టేట్‌మెంట్లు ఇప్పుడు లేదు·

శ్రీ యన్·టి· రామారావు:–ఇవన్నీ చెప్పవలసిన అవసరం ఉంది బిఫోర్ ది సెషన్· This is the time that we should come and bring it to the notice of the Government. ఇప్పటికైనా సరే చెప్పవలసిన అవసరం ఉంది·

మిస్టర్ స్పీకర్:– ఉన్నా కూడా జీరో అవర్‌లో సమాధానం ఎట్లా రావాలి దానికి?

శ్రీ ఎన్·టి· రామారావు:– అయ్యా, ముఖ్యమైన విషయం· మరి జీరో అవరో ఇంకోటో· ఎప్పటికప్పుడే డాడ్జి చేస్తున్నాము, మన సిద్ధాంతాలు ధైర్యముగా ప్రకటించ లేక పోతున్నాము so, through you I am demanding that let the Leader of the House get up and announce the policy of the Government; what they are going to take; what they are deciding about prohibition in the State. చెప్పమనండి వారి సిద్ధాంతము·

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో ఏమి చెప్పమన్నారు···

శ్రీ ఎన్·టి· రామారావు:– ముఖ్యమైన సమస్య కాదంటారా?

శ్రీ పి· నాగేశ్వరరావు:– రోశయ్యగార్లు చెపుతున్నారు·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· రోశయ్య:– గౌరవ ప్రతిపక్ష నాయకులు చేసినటువంటి మెన్షన్‌ను నోట్ చేసుకున్నాను· తగినటువంటి చర్య తీసుకుంటాము·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఏమి చేయమన్నారు, ఎట్లా స్టేట్‌మెంటు ఇస్తారు?

శ్రీ కే. రోశయ్య:- జీరో అవర్‌లో ఇతకంటె మేము చెప్పదగినది కాని సాంప్రదాయం కాని ఏమి ఉంది. వారు జీరో అవర్ యూజ్ చేసుకొని ఒక ఇష్యూ రెయిజ్ చేశారు. I said very promplty, 'we have noted down', 'we will take action' అని చెప్పాను. మరొక ఫొరమ్‌లో ఏదైన పస్సే అట్‌ర్నేట్. Government has to come out with a reply. అది కాకుండా జీరో అవర్‌లో మెన్షన్ చేసినప్పుడు తాము రూలింగ్ ఇవ్వండి. మంత్రిగా ఇంతకంటె చెప్పదగింది కాని చెప్పవలసింది కాని ఏమి ఉంది.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I have already given a ruling. There cannot be a reply in the zero hour. It is my decision....

(ఇంటరప్షన్స్)

జీరో అవర్ తీసుకొని ఆరుగురు లేవడం ఒకేసారి మాట్లాడడం ఇంకా మంచిగా లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- జీరో అవర్ ప్రస్తావన అంటే, ఏదైనా మరొక ఫొరమ్‌లో ఇస్తే సమాధానం చెపుతామని అన్నారు మంత్రిగారు. దీనికి వేరే మోషన్ అవసరం లేదు. కారణం ఏమిటంటె గవర్నర్ గారి స్పీచ్‌లో ప్రభుత్వ పాలసీ గురించి స్పష్టముగా చెప్పడం జరిగింది. లీడర్ ఆఫ్ ది హౌస్ హౌస్‌లో చెప్పడం జరిగింది ఈ సెషన్ ముగిసే లోపల మేము పోలసీ స్టేట్‌మెంటు చేస్తామని. బి.ఎ.సిలో, దీని మీద డిస్కషన్ అక్కరలేదు మేము చెపుతామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. మేము 304 నోటీసు ఇచ్చినా బహుశా పోస్ట్ చెయలేదు, దానికి కారణం ప్రభుత్వం ఇచ్చిన ఎస్యూరెన్స్...

మిస్టర్ స్పీకర్:- కాదు, కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ ఉద్దేశంతోనే బహుశా ఈ రోజువరకు పోస్టు చేయలేదు. అందుచేత మరి అనకూడదు కాని ప్రభుత్వం మట్టిగడస నేపలా కూరుకుపోకుండా, బొమ్మిడాయిలా బురదలోంచి దూసుకుపోకుండా - రోశయ్యగారు అర్థం కానట్లు నటిస్తున్నారు. రోశయ్యగారికి మా అందరి కంటె జలపుష్పాల సంగతి తెలుసు. ఆ విధంగా సమాధానం దాటవేయకుండా సుస్పష్టంగా చెప్పాలి. యావత్ ఆంధ్ర రాష్ట్రమే కాకుండా భారతదేశం అంతా ఎదురుచూస్తోంది ఈ ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకోబోతుందని చెప్పి. మీరు స్పష్టంగా చెప్పారు. ఈ సెషన్ ముగిసేలోగా ప్రభుత్వ 10.40
విధానాన్ని ప్రకటిస్తామని చెప్పారు. కాని ప్రభుత్వ విధానాన్ని ప్రకటించకుండా కేవలం ఉ. టెక్నికాలిటీస్ మీద తప్పించుకోవడం సమంజసం కాదు. ఇది ప్రజల్ని మోసగించడం తప్ప మరొకటికాదని హెచ్చరిస్తున్నాను. కమిటీ రిపోర్టు ఉందన్నారు. అది ఏమైంధో చెప్పమనండి...

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, జీరో అవర్‌లో సమాధానం చెప్పాలని కంపల్షన్ ఏమీ లేదు. కాని మా అందరి ఆదుర్దా ఏమిటంటే సెషన్ అయ్యేలోగా చెపుతామని అనడంలో తప్పులేదు. ఇది పాలసీ మేటర్, అయినా రాష్ట్రమంతా అట్టుడికి పోతున్నట్లు ఉడికిపోతున్నది కాబట్టి దయచేసి ఏమైనా చెపితే మంచిది...

శ్రీ పి. నాగేశ్వరరావు:- మూడవ తారీఖు తరువాత చెపుతామని అంటున్నట్లు వినవస్తోంది, అందువల్ల ఇప్పుడే చెప్పమంటున్నాం...

శ్రీ కె. రోశయ్య:- నాకు తెలిసినంతవరకూ శాసనసభా బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో డిసైడ్ చేసిన ప్రకారం ఈరోజు ఆఖరి రోజు కానే కాదు...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆఖరి రోజు అవుతే పారిపోతారు...

మిస్టర్ స్పీకర్:- ఎవరూ పారిపోరు, ఈరోజు ఆఖరి రోజు కాదు, ఆఖరి రోజు వరకు వేచిచూడాలి.

శ్రీ కె. రోశయ్య:- చంద్రబాబునాయుడుగారికి ఎన్నోసార్లు చెప్పాను, అయ్యా, నువ్వు తెల్లవారు ఝామున లేచి రెండు గంటలు రోడ్ల వెంబడి పడి జాగింగ్ నేర్చు కోవడం జనం వెంటబడితే పారిపోవడానికే తప్ప మరొకందుకు కాదు. నేను కూర్చోవడం తప్ప పరిగెత్తే ప్రశ్నలేదు, పరిగెత్తే వయసు కూడా కాదు. కాబట్టి ఎక్కడికీ పోను, నీకు భయం అక్కరలేదు. ఇక విద్యాధర్‌రావుగారు చాలా ఇబ్బంది పడుతున్నాట్లు ఉంది. బొమ్మిడాలు, చేపలు దొరకడంలేదు అంటున్నారు. ఇక్కడ మాట్లాడేటప్పుడైనా వేరే లాంగ్వేజీలో మాట్లాడితే బాగుండేది. వారు మట్టలు అని, ఇంకా ఏదేదో చెవుతున్నారు, నేను ఆ బాపతుకాదు, స్వచ్ఛమైన వెజిటేరియన్ తీసుకొనేవాడిని. వారు అనుకొన్నట్లుగా మట్టలాగా జారిపోవడం, గీరిపోవడం ఏమీ వుండదు.

(అంతరాయము)

**Government will make a statement before the end of the Session as promised.**

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, మేము రైతుల సమస్యగురించి, భూముల సమస్యగురించి 304 ఇచ్చాం, కాల్‌ఎటెన్షన్ నోటీసు ఇచ్చాం. షార్ట్ నోటీసు క్వశ్చన్ ఇచ్చాం...

(సభలో తీవ్ర గందరగోళం)

శ్రీమతి కె. ప్రతిభాభారతి(ఎచ్చెర్ల):- లాస్టు డేనాడు ఎడ్జార్న్ చేసి వెళ్ళిపోతారు...

మిస్టర్ స్పీకర్:- విఠల్‌రెడ్డిగారు, 304 రేపటికి పోస్టుచేశాను...

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అయిలాపూర్, దుండిగల్ - ఈ రెండింటికి సంబంధించి ఇచ్చాం...

(ఈ సందర్భంలో శ్రీ డి. చినమల్లయ్య, శ్రీ యంబి. చౌహాన్, శ్రీ జి. యాదగిరిరెడ్డి, శ్రీమతి కె. ప్రతిభాభారతి, శ్రీమతి పి. అరుణమ్మ, శ్రీమతి డి. నాగావళి, శ్రీమతి టి. సరస్వతమ్మ మొదలైన సభ్యులు ఒక్కుమ్మడిగా మాట్లాడడం ప్రారంభించారు)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, భూమి సమస్య గురించి ఇచ్చాం అడ్మిట్ కూడా చేశారు, పోస్టు చేయవలసి ఉంది...

శ్రీ డి. చినమల్లయ్య(ఇందుర్తి):- అధ్యక్షా, మా పార్టీకి అన్యాయం జరుగుతోంది.

(సభలో తీవ్ర గందరగోళం)

మిస్టర్ స్పీకర్:- ఎవరు ఏమి మాట్లాడుతున్నారో నాకు వినపడడంలేదు, ఏమి మాట్లాడుతున్నారో భగవంతుడికే, మీకూ తెలియాలి...

(ఈ సందర్భంలో శ్రీమతి కె. ప్రతిభభారతి, శ్రీమతి పి. అరణమ్మ, శ్రీమతి డి. నాగావళి శ్రీమతి టి. సరస్వతమ్మ గౌరవ స్పీకర్ టేబుల్ వద్దకు వచ్చి వాదించసాగారు.)

మిస్టర్ స్పీకర్:- మీరు ఏమి మాట్లాడుతున్నారో ఎవరికి తెలియడంలేదు, మీరు ఈవిధంగా చేస్తే నేను చర్య తీసుకోవలసివస్తుంది. I have to name in person. It does not look nice. లాస్టుడేనాడు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారుకదా? ఈ విధమైన అత్యాచారం పనికిరాదు, నేను ఇంకా పదాలు వాడితే బాగుండదు, లేడీస్ అని వదలిపెడితే ఇలా చేయడం మంచిది కాదు, నేను నేమ్ చేస్తే మీరు బాధపడతారు, ఎల్లుండి స్టేట్ మెంట్ ఇస్తానన్నాక అయిపోయింది. Please go and occupy your seats. I cannot help. Is this the way? మీరు కొఆపరేట్ చేయకుంటే సభ ఎట్లా నడుస్తుంది? ఎల్లుండి చెపుతానని అన్నాక మీ లీడర్సు కోఆపరేట్ చేయకపోతే ఎవరు చేస్తారు. మీకు నోరు వుండి ఏదిపడితే అది విద్యాధర్‌గారు, ఇట్ డజ్‌నాట్ లుక్‌నైస్...

శ్రీ కె. రోశయ్య:- ఇట్లా ప్రభుత్వాన్ని వత్తిడిచేస్తే స్టేట్‌మెంట్ చేసే ప్రశ్నే లేదు. తగు సమయంలో స్టేట్‌మెంట్ చేస్తామన్నాము. వారు వత్తిడి చేస్తే మేము స్టేట్‌మెంట్ చేసే వాతావరణం లేదు. మీరు సభను నడిపించండి.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:-శ్రీమతి కె. ప్రతిభాభారతి మరియు స్పీకర్‌గారి బల్లవద్దకు వచ్చిన ఇతర సభ్యురాండ్రను ఉద్దేశించి It is not good on your part. It is not good on your part. Nothing will go on record. One should become a law maker but not a law breaker.

శ్రీ కె. విద్యాధర్‌రావు:- అధ్యక్షా, వారి ఆందోళనను అర్థం చేసుకొని 304 నోటీసును రేపటికి పోస్ట్‌పోన్‌చేయండి...

మిస్టర్ స్పీకర్:- నేను పోస్ట్‌పోన్‌చేయం లేదు, ఎల్లుండి వారు స్టేట్‌మెంట్ చేస్తామన్నారు. అది అయిపోయింది. లాస్ట్ డే నాడు స్టేట్‌మెంట్ ఇస్తానన్నారు. యూ కాంట్ డిమాండ్. ఎల్లుండి అంటే ఆఖరి రోజున వస్తుంది...

(టి.డి.పి. కి చెందిన నలుగురు మహిళా సభ్యులు శ్రీమతి కె. ప్రతిభాభారతి, శ్రీమతి పి. అరుణమ్మ, శ్రీమతి డి. నాగావళి, శ్రీమతి టి. సరస్వతమ్మ గౌరవ స్పీకర్ బల్లవద్ద గల మెట్లపై కూర్చొనియుంచారు)

మిస్టర్ స్పీకర్:- నేను ఆఖరి రోజున స్టేట్‌మెంట్ ఇప్పిస్తానన్నాను. మీరు ఇలా లేడిమెంబర్స్‌ను రెచ్చగొడితే బాగుండదు...

శ్రీ కె. రోశయ్య:- సర్, ఈరకంగా ఫోర్స్‌చేస్తే నేను ఇచ్చిన ఎస్యూరెన్స్‌ను విత్‌డ్రా చేసుకొంటున్నాను. I have no business to make any statement. Go on. కమాన్, ఏమి జరుగుతుందో జరగన్వండి...

(కాంగ్రెస్ పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

శ్రీ కె. విద్యాధర్‌రావు:- మమ్ముల్ని త్రెటెన్ చేస్తున్నారు...

శ్రీ కె. రోశయ్య:- నేను త్రెటెన్ చేయనుగాని మీరు త్రెటెన్ చేస్తారా? ఆడవాళ్లను ముందు పెట్టి, మీరు వెనక కూర్చుని మాపై వత్తిడి చేస్తారా? మీరు వెనక కూర్చుని, నలుగురు ఆడవాళ్లను ముందుకు పంపి వత్తిడిచేయడం మీ పనా? మా పనా? ఏడు సంవత్సరాల పాటు బజార్లలో కాలువలు పెట్టి పారించిన మీరా మాట్లాడేది? అధ్యక్షా, అడ్డం వచ్చిన సభ్యులను నేమ్ చేసి సభను నడిపించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: (శ్రీ కె. విద్యాధర్‌రావుగారిని ఉద్దేశించి):- మీరు చెప్పిన అంశం అయిపోయాక, ఇతర సభ్యులువేరే అంశాలను ప్రస్తావించడం జరిగింది. సరే, ఇప్పుడు అవకాశం ఇస్తాను, వారిని వెళ్లి సీటోల్లో కూర్చోమనండి...

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీసభ్యులు నిలిచి వున్నారు) 10.5' ఉ.

మిస్టర్ స్పీకర్:- రెండవ సారి యివ్వను. ఇంక - క్లారిఫికేషన్ అయిన తరువాత.

(శ్రీమతి కె. ప్రతిభాభారతి, శ్రీమతి జయమ్మ, శ్రీమతి అరుణ
తెలుగుదేశం సభ్యులు పోడియంలో. కూర్చుని ఉంటారు.)

మిస్టర్ స్పీకర్:- మీ సభ్యులను పిలుచుకోండి - (ప్రతిపక్షనాయకుని ఉద్దేశించి.) రెండవ సారి యివ్వను - క్లారిఫికేషన్ అయింది. మళ్లీ ఎట్లావచ్చారు? యిట్ యిట్ నాట్ రైట్....

శ్రీ కె. విద్యాధరరావు:- అన్‌వారిటెబుల్ రిమార్కు...

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- మీ యిష్టం వున్నట్లు మాట్లాడతారా మీరు? నో.నో. యు కాంట్‌సె. వీరిని తమ సీట్లలో కూర్చోమని, తరువాత మాట్లాడండి?

(ఇంటరప్షన్)

నేను ఒక్కమాట అంటాను - విద్యాధరరావుగారు, ఆన్సర్ అయిన తరువాత ఎట్లా వచ్చి కూర్చున్నారు? దీనికి సమాధానం చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:- బిఎసిలో ఒప్పుకున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్...

మిస్టర్ స్పీకర్:- లెట్ ది లేడి మెంబర్స్ రెజ్యూమ్ దేర్ సీట్స్... మీరు 304 గాని స్టేట్‌మెంటుగాని ఏదైనా అనండి, కాని యీవిధంగా చేస్తే మిగతావి ఏవి రాకుండా వుంటుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- తమకు తెలుసు, శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే, బిఎసి సమావేశం అయినప్పుడు తెలుగుదేశంపార్టీ, తక్కిన ప్రతిపక్షపార్టీలు చేసిన ప్రతిపాదన - 304 కింద చర్చ తీసుకోవాలని అడిగినప్పుడు తమరు అనుమతి కూడా యివ్వడం జరిగింది. ఆ సందర్భలో ముఖ్యమంత్రిగారు కూడ చెప్పారు - నేను స్టేట్‌మెంటు చేస్తాను - చర్చ అవసరం లేదు అన్నారు. మీరు ఎనౌన్సు చెస్తామన్నారు. గవర్నరు ఎడ్రెస్‌లో కూడా మీరు పొందుపరిచారు. నా ప్రభుత్వంయొక్క పాలసీ - 'వెరి సూన్ మేక్ ఎ స్టేట్‌మెంటు' అని చెప్పడం జరిగింది. యిది ప్రస్తావిస్తే లీడర్ ఆఫ్‌ది హౌస్, శాసనసభ సమావేశాలు ముగించే లోపల స్టేట్‌మెంటు యిస్తాను అన్నారు. ఈ రోజు ఏమో ఆఖరు రోజు అని ఒకసారి, మరొకసారి యివ్వను అని - మంత్రులందరూ చర్చించుకుని ఎలక్షన్ కమీషన్ అడిగిండి యిది: ఎలక్షన్ జరుగుతున్నది; తరువాత స్టేట్‌మెంటు అని కప్పదాటు మాటలు వినిపిస్తున్నాయి. ఒక్కమాట - ఆఖరు రోజు ఇస్తామంటున్నారు - ఆఖరు రోజు కూడా తప్పించుకుపోయే ఆలోచన చేస్తున్నారు. ఒక్క విజ్ఞప్తి - ఈనాడు సహచర శాసన సభ్యులు బిఎసి మెంబర్సు ఎవరు అయితే వున్నారో వారిని చెప్పమనండి? ...

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- లాస్ట్‌డే స్టేట్‌మెంటు యిస్తాను అన్నప్పుడు - మీరు కూర్చున్న తరువాత శ్రీ పి. నాగేశ్వరరావుగారు లేచి క్లారిఫికేషన్ వున్నదని అడిగారు - 304 నేను అడ్మిట్ చేశాను అని వారికి చెప్పాను. తరువాత జీరో అవర్ జరుగుతుంటే, లేడి శాసనసభ్యులు వచ్చి మళ్లీ మాది ఏమయిందని అడగడం వల్ల మిగతా వారికి జీరో అవర్ ఎలా చేయకుండా చేయడం బాగాలేదు. లాస్టు డే స్టేట్‌మెంటు రాకుంటే అడగాలి. స్టేట్‌మెంటుకు సంబంధించి, ప్రతివారు బాధ్యులు అవుతారు. గవర్నమెంటులోవున్నవారు లాస్టు డే స్టేట్‌మెంటు యిస్తామన్నారు. జీరో అవర్ దాటిపోయారు. రెండవది వచ్చింది.

శ్రీ కె. విద్యాధరరావు:- 304 ప్రతిపాదించినప్పుడు అంగీకరించారు. అంగీకరించి నప్పుడు అడగడం తప్పా అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- తప్పు లేదు. ఆఖరి రోజు వారు స్టేట్‌మెంటు యిస్తామని చెప్పినప్పుడు కూర్చోవాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- సార్, 304 క్రింద వోస్టు చేస్తారాచెప్పండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, సంబంధితశాఖమంత్రిగా నేను కొన్ని విషయాలు మనవిచేయాలి. తమముందు యినాడు నేను జవాబు చెప్పడానికి అని...

(ఇంటరప్షన్)

I am the concerned Minister as far as legislation is concerned on this issue.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు(పుత్తూరు):- నేను సంబంధించిన మంత్రి అంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- లెజిస్లేచర్‌కు సంబంధించిన మంత్రి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సింపుల్ విషయం కూడా తెలియకపోతే ఎట్లా? అధ్యక్షా, యిప్పుడు సభాకార్యక్రమాలు నడుపుతూ తమరు రూల్సు క్రింద తాము ఏ నిర్ణయం తీసుకుంటే దానికి మేము బద్ధులం అవుతాము. These people sir (the TDP) can't dictate us terms. We will never allow these people to dictate.

We have been asked by the people to run this administration and we are here. They have no business to dictate us to do this or that. It is upto us to make a statement or not to make - now or later. They cannot go on speaking things they like on the Floor of the House.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్ డి.కె. సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు వారిని పరిపాలనలోకి పంపించారు. ఎట్లా పరిపాలించాలి, ఎట్లా పరిపాలన చేస్తున్నారో, చెప్పడానికి మాకు అధికారం వున్నది. వారి యిష్టం - కాని నేను ఒక చిన్న విషయం - బిఏసిలో 304 కింద నోటీసు యిచ్చాము. గవర్నమెంటు తరపున స్టేటుమెంటు యిస్తామన్నారు. అందుకు మేము అంగీకరించాము. యిప్పుడు అంటున్నారు. రోశయ్యగారు లాస్టు డేకుయిస్తామంటున్నారు. చిన్న కోరిక లాస్టు డే అంటే 26న మనీ బిల్లు వున్నది. పోని రేపు యిప్పించండి. మీ ద్వారా వారిని రెక్వెస్టు చేస్తున్నాము. యిట్ మెబి ఏక్సెప్టెబుల్ ఆర్ నాట్ బట్ వి డిమాండు యిట్. మా జీరో అవర్‌లో ఈ రజబలిగారు రేజ్ చేస్తారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, బిఏసిలో మొట్టమొదట ముఖ్యమంత్రిగారు హాజరయ్యారు. ఆ సమావేశంలో 304 యిస్తే వారు పాలసీ విధానం - మేము ప్రకటిస్తాము అన్నారు. యిప్పుడు అడిగితే రోశయ్యగారు అంగీకరించారు సంతోషమే. కాని, ఆఖరి రోజు అవుతోంది; ఏమైనా చెప్పడానికి వీలుండదు; దయచేసి రేపు ప్రకటన చేస్తే బాగుంటుందని సూచన.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు తేల్చి చెప్పవలసిన విషయాలు ఒకటో, 11.00
రెండో వున్నాయి. జీరో అవర్‌లో రామారావుగారు మెన్షన్ చేసినప్పుడు నేను ప్రాంప్టుగా ఉ.
చెప్పేను. We have taken a note; we will look into it. అని. శాసనసభ ఆఖరి సమావేశం లోపల చెప్పండి అంటే దానికిచెప్పేను, ఈ రోజు ఆఖరి రోజు కాదు అని ఇంత జరిగిన తరువాత, ఎవరయినా సరే డిక్టేట్ చేసి, ఉన్న పళాన స్టేట్‌మెంట్

చేయాలనే ఒత్తిడి చేసే ప్రయత్నం చేస్తే, నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను. నేను ఆలోచిస్తాను ఒత్తిడికి ఎంతవరకు లొంగాలో, లేదో. ఒకమాట అన్నారు వారు. 304 క్రింద బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో ఒప్పుకున్నారు అని. 304 బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో డిస్కెడ్ చేసేదా సర్? మీకు, వారికి మధ్య ఏమి జరుగుతున్నదో, నాకు తెలియదు.

(అంతరాయం)

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, . . .

మిస్టర్ స్పీకర్:– అందరూ కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య:– వారు మాట్లాడినప్పుడు నేను కూర్చున్నాను.

మిస్టర్ స్పీకర్:– వారు స్టేట్‌మెంట్ యిస్తానన్నారు. కూర్చోండి. వారిని మాట్లాడ నీయండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, . . .

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– రోశయ్యగారిని మాట్లాడనీయకపోవడం తప్పు. మంచిది కాదు. వారిని మాట్లాడనీయండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– వినండి సర్. మీరే బిఎసిలో ఒప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్:– రోశయ్యగారు ముందు మాట్లాడతారు. రామారావుగారు ఓపికతో కూర్చున్నారు. మీరూ కూర్చోండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– ఎందుకు వెనక్కి పోవాలి సర్? మాకు జీరో అవర్‌లో అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో ఒకరికి తప్ప అందరికి యివ్వకూడదు. . . ప్లీజ్, కూర్చోండి నేను మీకు యివ్వడం లేదు.

యన్. చంద్రబాబునాయుడు:– మాకు కూడా ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- మీ యిష్టం వచ్చినట్లు చేసుకోండి, నేను యివ్వను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఐ యాం సారీ టు మేక్ దిస్ కామెంట్. జీరో అవర్‌ను జీరో అవర్‌గా వాడుకోవడం లేదు. నలుగురు, ఐదుగురు కూర్చొని ఒత్తిడి చేసి గవర్నమెంట్ నడవాలంటే నడిచే గవర్నమెంట్ కాదు, సాధ్యం కాదు. అధ్యక్షా, నేను ఒకటే మనవి చేస్తున్నాను. 304 క్రింద కానివ్వండి, మరొక దాని క్రింద కానీయండి, మీరందరు మాట్లాడుకొని ఏమి అండర్ స్టాండింగ్‌కు వచ్చారో నాకు తెలియదు కానీ ".మీరు ఒప్పుకున్నారు. మేము యిచ్చాము, మాట్లాడాము" అని వారు చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- బి.ఎ.సిలో మీరు కూడా వున్నారు.

Sri K. Rosaiah:- It is not the business of the B.A.C. to admit or reject 304s, Questions, etc. అది కానే కాదు. అక్కడ బిజినెస్ మనం అట్లా నిర్ణయించుకుంటాము. ఇప్పుడు విద్యాధరరావుగారు ఒక గొప్ప మాట చెప్పారు. ఎన్నికలట, దానికి అడ్డం వస్తుందట అని అన్నారు. ఇది కూడా ఎగ్జామిన్ చేయాలి. వారు చాలా అమూల్యమైన సలహా చెప్పారు, నాకు తట్టలేదు. వీటన్నింటినీ చూచి, గవర్నమెంట్ ఉచితమైన రీతిలో, ఉచితమైన సమయంలో, చెప్పిన మాట ప్రకారమే మేము ఏమి చేయాలో, ఏమి చేయాలనుకున్నామో పరిస్థితి వివరిస్తాము తప్ప యిక్కడ కూర్చొని మీరు రావాలి, చెప్పాలి, కావాలి అంటే జరిగే మాట కాదు. విద్యాధరరావుగారు మాట్లడుతూ 'కప్పదాట్లు' అన్నారు. 'కప్పదాట్లు గొర్రెదాట్లు' రెండూ కాదు. ఏ దాటుడూ అక్కరలేదు. ఉన్నచోట వున్నాము. మనుషులుగానే ప్రవర్తిద్దాము. మీరు మాట్లాడిన దానికి జవాబు చెప్పవలసిన సమయంలో చెబుతాము. మిత్రులు నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ చెప్పారు 'అధికారం ఎలా వుందో చూడడానికి మేము వున్నాము' అని ప్రతిపక్షాల పాత్రను గురించి నాకు, మీకు, అందరికీ తెలుసు. ఎవరి పాత్రను వారు నిర్వహిద్దాము. మా పాత్రను మీరు నిర్వహించడానికి పూనుకుంటే కష్టం.

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావుగారూ, జీరో అవర్ స్టార్ట్ చెద్దాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రజబ్ అలీ గారు మాట్లాడతారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, రేపు స్టేట్‌మెంట్ చేయాలి.

మిస్టర్ స్పీకర్:- లాస్ట్ డే చేస్తామన్నారు. విద్యాధరరావుగారూ, అందరికి తెలుసు. వారు స్టేట్‌మెంట్ యిస్తామన్నారు. విత్‌డ్రా చేసుకునే అవసరం లేదు. ఆఖరి రోజు యిస్తారు.

(ఇంటరప్షన్స్)

జీరోఅవర్‌లో సమాధానం కూడా వచ్చింది. రామారావు గారికి ఓపిక వుంది. మీకూ వుండాలి.

(ఇంటరప్షన్స్)

ప్లీజ్. అందరూ కూర్చోండి. ఆఖరునాడు యిస్తామన్నారు. ఊరుకోండి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్):— అధ్యక్షా, రాష్ట్రంలో 58 పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు దాదాపు రెండు కోట్లమంద మంది వున్నారు. వారి విషయంలో కనీసవేతనాల చట్టాన్ని సవరించి వేతనాలను పెంచవలసిందిగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాపితంగా పికెటింగ్స్ జరుగుతున్నాయి. సెక్రెటేరియట్ ముందు కూడా పికెటింగ్ జరుగుతోంది. గవర్నమెంట్ వారి స్టేను ఆధారంగా తీసుకొని, కనీస వేతనాల చట్టాన్ని రివైజ్ చేయకుండా, ఆ సాకుతో కాలయాపన చేస్తున్నారు కనుక ఈ విషయంలో మా పార్టీ నాయకులైన బొల్లూరి నాగేశ్వరరావుగారి నాయకత్వంలో ఉద్యమం జరుగుతోంది. ఎంతో ప్రాముఖ్యత కలిగిన కార్మిక సమస్య అయినందున సంవత్సరం తీసుకువచ్చిన స్టే ఆర్డర్‌ను తక్షణమే వెకేట్ చేయించి, కార్మిక సంక్షేమం కోసం ప్రభుత్వం కనీస వేతనాల చట్టాన్ని రివైజ్ చెయవలసిన అవసరం వుంది. ఏ రకంగా అయినాసరే రెండు కోట్ల మంది కార్మికుల సంక్షేమం కాపాడబడుతుంది అని హామీ యివ్వవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయంలో ఏమాత్రం ఆలస్యం చేయకూడదు. వ్యవసాయ రంగంలో 4 కోట్లమంది వ్యవసాయ కార్మికులు వున్నారు. వారు యిందులో కలవలేదు. ఈ రెండుకోట్ల మంది అసంఘటితంగా వుండి, చాలీచాలని తిండితో కాలం గడుపుతున్నారు. యజమానులు వీరి పొట్టలు కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పొట్టలు కొట్టే ప్రయత్నానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాపితంగా తీవ్రస్థాయిలో వుద్యమం జరుగుతోంది. దాన్ని నివారించడానికి ప్రభుత్వం యామికబుల్ సెటిల్‌మెంట్ చేయాలి. అందుకొరకు స్టే ఆర్డర్‌ను రద్దు చేయడం మాత్రమే కాకుండా కనీస వేతనాల చట్టాన్ని రివైజ్ చేయవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా, నేను క్లుప్తంగా చెబుతున్నాను. ఈ శాసన సభా సమావేశాలకు ముందే నును 304 నిబంధన క్రింద నోటీసు యిచ్చాను. శీతాకాలపు సమావేశాల్లో కూడా నోటీసు యిచ్చాను. గతంలో యన్. జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో, నల్గొండ జిల్లాలో అప్పటి మంత్రి దామోదర్‌రెడ్డికి సంబంధించి, స్లేలింగ్‌కు సంబంధించిన దానిలో శాసనసభ సమావేశాలు ముగిసే లోపల స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పారు. ఆనాడు చేయలేదు. దయచేసి తమరు రూలింగ్ యివ్వాలి. మా హక్కులను కాపాడాలి. ఈ సభలు ముగిసేలోపల అయినా స్టేట్‌మెంట్ యిప్పించవలసిందిగా కోరుతున్నాను. మంత్రి దామోదరరెడ్డి ఆస్తుల విషయంలో శ్రీ యన్. జనార్ధన్ రెడ్డి ఆనాడు స్టేట్‌మెంట్ యిస్తామన్నారు. ఈ సమావేశాలకు ముందుకూడా నోటీసు యిచ్చి వున్నాను. స్టేట్‌మెంట్ యిప్పిస్తారా, లేదా? తమరు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:— నేనెట్లా చెబుతాను? ఆ మంత్రి చెప్పాలి. 11:10 ఉ.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— తమరు ఆదేశించండి. మాహక్కులను కాపాడండి.

మిస్టర్ స్పీకర్:— అది అడగాలి. అంతే కానీ స్టేట్‌మెంట్ ఇప్పించండి అంటే...
శ్రీ టి. వెంకటేశ్వరరావు:— 304 నిబంధన క్రింద ఇచ్చిన నా నోటీసు మీదయినా చెయించండి. దాని మీదయినా చెప్పమనండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— నల్గొండ జిల్లాలో మేళ్లచెరువు మండలంలో రాక్ ల్యాండ్ మినరల్స్ అండ్ కెమికల్స్‌కు 10 సంవత్సరాల క్రితం రాష్ట్రప్రభుత్వం 200 ఎకరాల భూమిని లీజుకు ఇచ్చింది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— ఎవరూ నోట్ చేసుకుంటున్నట్లుగా లేదు.

మిస్టర్ స్పీకర్:— ఈ రోజు అందరు మంత్రులూ ఉన్నారు. తప్పకుండా చేసుకుంటారు.

సిహెచ్. విద్యాసాగరరావు:— ముఖ్యంగా హరిరామ జోగయ్యగారు నోట్ చేసుకోవాలి. లీజు పీరియడ్‌ను ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేయించాలి. కానీ ఆ విధంగా రెన్యువల్ కాలేదు కనుక ఈ 200 ఎకరాల భూమికి రాష్ట్రప్రభుత్వం లీజు రద్దయినట్లు భావించాలి. కానీ ఈ మధ్యన నిబంధనలకు వ్యతిరేకంగా ఇంకా ఆ 200 ఎకరాలు రాక్‌ల్యాండ్ మినరల్స్ అండ్ కెమికల్స్‌కు ఇచ్చినట్లుగా, ఇంకా లీజులో ఉన్నట్లుగా భావిస్తూ ఆ భూమిని దేవ్ సిమెంట్స్‌కు బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చింది. గతంలో జానకిరాంగారు మంత్రిగా ఉండగా అప్లికేషను పెడితే వారు అప్పుడు రిజెక్ట్ చేశారు. ఇప్పుడు హరిరామజోగయ్యగారు పి.వి. శరత్, జాయింట్ మెనేజింగ్ డైరెక్టరుకు రాజకీయ ప్రమేయంతో, అధికార దుర్వినియోగంతో, ఇంకా ఏవేవో ఉపయోగించి, నియమ నిబంధనలకు వ్యతిరేకంగా లీజు క్యాన్సిల్ చెయ్యబడిన ఆ 200 ఎకరాలనూ దేవ్ సిమెంట్స్ పేరుతో ఇచ్చారు. పి.వి. శరత్‌కుమార్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టరుగా 13.10.92 న ఛార్జ్ తీసుకున్నారు. వెంటనే అతడు అప్లయ్ చేశాడు. దాని మీద ఇచ్చేశారు. గతంలో కూడా 150 ఎకరాలు లీజుకు ఇచ్చారు. ఇప్పుడు ఈ 200 ఎకరాలతో కలిపి 350 ఎకరాలు మొత్తం భూమిని దేవ్ సిమెంట్స్‌కు ఇచ్చారు. ఎప్పుడు శరత్‌ను తృప్తిపరచాలా అనే ఉద్దేశంతో అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. గతంలో హైకోర్టులో కేసు పెండింగులో ఉంది. Sri P.V. Sharathkumar, Joint Managing Director who assumed change as Joint Managing Director on 13-10-92.. సువర్ణా సిమెంట్స్ అండ్ దేవ్ సిమెంట్స్ మధ్యలో ఉంది. ఈ విధంగా కేసు హైకోర్టులో పెండింగులో ఉండగా, అటువంటప్పుడు అన్ని నియమాలకూ తిలోదకాలిచ్చి అన్యాక్రాంతం చేశారు. పి.వి. శరత్ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావుగారి మనవడు. పి.వి. నరసింహారావుగారి భూముల కేసుల క్రింద కరీంనగర్ భూములకు సంబంధించి జడ్జిమెంటు

వచ్చింది. ఒకవైపు భూ కుంభకోణాలు, డిక్లరేషన్సు ఇవన్నీ ఉన్నప్పుడు, రాష్ట్రప్రభుత్వం ఈ విధంగా ఈ 200 ఎకరాలనూ ఇవ్వడం అధికార దుర్వినియోగం అవుతుంది. ప్రజలు వారికి అధికారం ఇచ్చారని రోశయ్యగారు అన్నారు. సమరసింహారెడ్డిగారు అన్నారు. We are having right to rule this Andhra Pradesh. It is none of your business to interfare అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అధికారపక్షానికి బాధ్యత ఉన్నట్లే, ప్రతిపక్షాలకు కూడా బాధ్యత ఉంది. మేము ఖచ్చితంగా విషయాలు చెబుతున్నాము. ప్రభుత్వం స్పందించాలి. 200 ఎకరాల భూమి లీజునూ వెంటనే క్యాన్సిల్ చెయ్యాలి.

శ్రీ సిహెచ్. వెంకటహరరామ జోగయ్య:- హరరామజోగయ్య దుర్వినియోగం అన్నారు....

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- దుర్వినియోగం అని అనలేదు. దానికి అవకాశం ఇచ్చారనే భావంతో చెప్పాను.

శ్రీ సిహెచ్. వెంకటహరరామ జోగయ్య:- కాకపోతే సరే. నోట్ చెసుకున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇది అన్యాయం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 26వ తేదీతో సమావేశాలు అయిపోతాయి. మళ్లీ అవకాశం రాదు. మంత్రులు స్పందించాలి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఏదయినా మాదే డెసిషన్ అంటే ఎట్లా?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- డెసిషన్ కాదు. 26వ తేదీతో శాసన సభ ముగుస్తుంది. మళ్లీ అవకాశం రాదు.

మిస్టర్ స్పీకర్:- యాక్షన్ తీసుకోడానికి ప్రయత్నం చేస్తారు. ఇప్పుడే సమాధానం వస్తుందా? నోట్ చేసుకోలేదంటారు. నోట్ చేసుకుంటే తరువాత సమాధానం అంటారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు సిద్ధంగా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:- సమాధానం మీకు పంపుతారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- ఇదేమిటి అధ్యక్షా? ప్రజలేమనుకుంటారు. ప్రజాస్వామ్యం లేదనుకుంటారు.

శ్రీ సిహెచ్. వెంకటహరరామ జోగయ్య:- అధ్యక్షా, సమాధానం ఇవ్వడానికి అనుమతించారా?

మిస్టర్ స్పీకర్:- నేను అనలేదు.

శ్రీ సిహెచ్. వెంకటహరరామ జోగయ్య:- ఆ నోట్ చేసుకోవడం అయింది. ఈ రోజు గం. 3.00 లకు ఫ్లోర్‌లీడర్స్ మీటింగ్ పెట్టాము. వారికి కావలసిన సమాచారం అక్కడ ఇస్తాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. చందర్ రావు(కోదాడ):- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో మళ్లీ అంటే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆయన నియోజక వర్గం సమస్య అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- ఏదయినా కానీ ఇప్పుడు అవకాశం ఉండదు. 3 గంటలకు మీటింగ్ పెట్టారు. అప్పుడు అడగండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. చందర్ రావు:- అందరినీ పిలుస్తారా?

మిస్టర్ స్పీకర్:- మిమ్మల్ని కూడా పిలుస్తున్నారు. కూర్చోండి. నర్సిరెడ్డిగారూ చెప్పండి.

శ్రీ నర్సిరెడ్డి:- అధ్యక్షా,

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా, ...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను కామెంట్ చేస్తే తప్పుగా ఉంటుంది. బి.ఎ.సి. డెసిషన్ ప్రకారంగా ఫ్లోర్ లీడర్స్ ప్రవర్తించకపోవడం విచారకరమైన విషయం. ఎవరు మాట్లాడాలి, ఎప్పుడన్నది తెలుసుకోకపోతే ఎట్లా? తెలియకపోతే తెలుసుకోండి.

కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, ...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఏం శాసన సభ్యులో! అనవలసి వస్తుంది. ఆ మాట అననివ్వకండి. నర్సిరెడ్డిగారు చెప్పండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మహబూబ్‌నగర్ జిల్లాలో అనావృష్టి పరిస్థితుల వల్ల బావులలో నీరు పూర్తిగా తగ్గిపోయింది. చెరువులో నీరు లేకుండా పోయింది. ఎటువంటి పంటలకు అవకాశం లేకుండా పోయింది. త్రాగే నీటికి కూడా చాలా ఇబ్బందిగా ఉంది. పశువులకు మేత లేదు. ఇవన్నీ ఉన్నాయని, ముఖ్యమంత్రిగారు గమనించి, వారు పదవిలోకి రాగానే మొట్టమొదటిసారిగా మా జిల్లాకు వచ్చినప్పుడు ఈ పరిస్థితులు వాస్తవమే, జిల్లా కరువు కాటకాలకు గురి అవుతోంది అన్నది గమనించి, స్వయంగా అక్కడి విషయాలు తెలుసుకున్న తరువాత ఇంకా తీవ్ర పరిస్థితి రాకుండానే, ఆరునెలల ముందే అక్కడున్న పరిస్థితిని బట్టి రు. 250 కోట్లు అప్పుడు ఇచ్చారు, ఆరు నెలల గడచిన తరువాత వేసవి తీవ్రత పెరిగిన తరువాత, ఇంకా చాలా ఇబ్బందులకు గురికావడం జరుగుతోంది. రైతు కూలీలు పని లేకుండా వలసపోతున్నారు. కరువు ప్రాంతంగా డిక్లేర్ చేస్తామని ప్రభుత్వము, జిల్లాకు వచ్చిన మంత్రులూ చెప్పారు. కానీ నేటి వరకూ ప్రకటించలేదు. కొద్ది కొద్దిగా సహాయం చేస్తున్నారు. ఇది చాలా అన్యాయమైన విషయం. జిల్లాప్రజలు చాలా బాధపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఆ పరిస్థితులను గమనించి, అర్థం చేసుకుని, వారిని ఆదుకోవాలి. అందుకు చెరువుల నిర్మాణం, బోరువెల్స్ వెయ్యడం, పశుగ్రాసం ఇచ్చి, ఇతర ప్రాంతాలకు పశువులను తరలించకుండా కాపాడడం వంటివి చేసి, తగు చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇప్పుడు కూడా పట్టించుకోకపోతే ఆకలిచావులు వచ్చే ప్రమాదం ఉంది. వెంటనే గమనించి తగు సహాయంతో ముందుకు రావాలి.

శ్రీ కె. ప్రభాకర రావు: నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- ఇది ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి, సంబంధించినది. మునిసిపల్ శాఖ మంత్రిగారు అయినా నోట్ చేసుకోవాలి. బి.ఆర్. అంబేద్కర్ శతజయంతి సందర్భంగా డా. పద్మావతి ఉత్తేజం పొంది, అంబేద్కర్ జీవిత చరిత్రను ఈ సందర్భంగా ప్రజలకు చూపడానికి ఫిల్మ్‌ను తీశారు. 25 సెప్టెంబరు, 1992న విడుదల అయింది. దానికి అన్ని రాజకీయ పార్టీలనుంచి, మేధావులనుండి, విద్యావంతుల
1:20 నుండి, పత్రికల నుండి కూడా సర్వత్రా ప్రశంసలు వచ్చాయి. అందడమే కాదు. సదరన్ కమిటీ ఫర్ నేషనల్ పనోరమా ఫర్ 1992 ఇండియన్ పనోరమాకు సిఫారసు చేయడం కూడా జరిగింది. నంది అవార్డుల కమిటీ వారు సరోజినీ అవార్డు కొరకు దీనిని బెస్టు ఫిల్మ్‌గా సెలక్టు కూడ చేశారు. ఈ ఫిల్మ్‌లో నటించిన ఆకాశ్‌రావ్ గారు ఆయనకు ప్రత్యేకమయిన బహుమతులు అందాయి. పద్మావతిగారికి మంచి ప్రొడ్యూసర్ కళాసాగర్ అన్న అవార్డులతో పాటు వంశీ, బర్కిలీ ఇలాంటి అవార్డులు కూడా 4 ఇచ్చారు. దీనికి ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషనువారు రు. 29 లక్షలు దీనికి ఇచ్చారు. ఇది కాక స్వయంగా తనకు ఉన్న సర్వస్వం అమ్మేసి మరొక రు. 25 లక్షలు కూడా దీనికి ఖర్చు చేశారు. ఫిల్మ్ అయితే

మంచిదే కాని కేవలం పీడిత జనానికి సందేశం ఇచ్చే ఫిల్మ్‌గా ఉండడం వల్ల కమర్షియలేజేషన్ దీనిలో లేదు. కనుకు దీనికి డబ్బు వచ్చే పద్ధతిలో ఈ ఫిల్మ్ రూపొందించ లేదు. కనుక దీనికి ఖర్చు పెట్టిన డబ్బు కూడా రాకుండా పోయింది. ప్రదర్శన ఖర్చులు కూడా రాలేదు. ఆ ఫిల్మ్ ప్రొడ్యూసర్ పద్మావతిగారు చాలా ఇబ్బందులలో ఉన్నారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఇచ్చిన రు.29 లక్షలు ఋణం, పీనల్ ఇంటరెస్టును గ్రాంట్‌గా మార్చేసి దీనికి తోడ్పడాలని కోరుతున్నాను. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ శత జయంతుత్సవాల సందర్భంగా దీనిని తీసారు. రు. 29 లక్షలు కాకుండా మిగతా 25 లక్షలు కూడా కార్పోరేషన్ వారే భరించి తీయవలసిన చిత్రం. ముఖ్యమంత్రిగారు, ఫైనాన్సు మినిస్టరు గారు చెప్పి ఎఫ్.డి.సి. వాళ్ళు ఇచ్చినలోను రు.29లక్షలను గ్రాంటు క్రింద మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- నోట్ చేసుకున్నాను. ముఖ్యమంత్రిగారికి సమాచారం అందజేస్తాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు(హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, తమరి ద్వారా హోంశాఖామాత్యుల వారి దృష్టికి తెస్తున్నాను. మనం కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్నాము. కొద్ది సంవత్సరాలుగా దీనిని అడుగుతున్నాము. ఇంతకు ముందు ఈ శాసన సభలో అనేక పర్యాయాలు చర్చించడం జరిగింది. జైలులో మగ్గుతున్న ఖైదీలు 10,7 సంవత్సరాల పైబడి ఉన్నవారు, చాలా మంది ముసలివారు ఉన్నారు. చాలా మంది ముసలి వాళ్ళు జైలులోనే చనిపోతున్నారు. అది ప్రభుత్వ దృష్టికి ఇంతకు ముందే వచ్చింది. అనేక పర్యాయాలు శాసన సభలో ప్రస్తావించడం గౌరవ ముఖ్యమంత్రిగారు మానవతా దృక్పథంతో 7 సంవత్సరాల పైబడి ఉన్న వాళ్ళను రిలీజ్ చెస్తాము ఏదో ఒక అకేషన్‌లో అని ఈ శాసన సభలో పరిశీలిస్తామని అనేక పర్యాయాలు చెప్పారు. కాబట్టి మీద్వారా హోం మినిస్టరు గారిని కోరేది మనం కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్నా తున్నాము. రేపు ఈ రాష్ట్ర ప్రభుత్వం జైలులో ఉన్న 10 సంవత్సరాలు, 7 సంవత్సరాలు పై బడిన ఖైదీలను విడిచిపెట్టడానికి ఎందుకు చర్యలు తీసుకోరు. రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు కూడా వస్తుందని మనవి చేస్తున్నాను. హోం శాఖ మంత్రిగారు ఒకసారి స్టేట్‌మెంట్ ఇచ్చారు. మేము పరిశీలిస్తామన్నారు. కాబట్టి కొత్త సంవత్సరం సందర్భంగా ఒక మంచి కార్యక్రమం చేయండి. జైలులో చాలా మంది చనిపోతున్నారు. ప్రాబ్లమ్ వస్తున్నది. జైలులో ఉన్నవారికి పరిబితి వస్తుంది కాబట్టి మానసికంగా వారు బయటకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని మీ ద్వారా హోం శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా,

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రూల్సుకి వ్యతిరేకంగా పోకండి. శాసన సభ్యులకు మరోక సారి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- నోట్ చేసుకున్నామనయినా చెప్పమనండి మంత్రిగారిని.

డాక్టర్ ఎం.వి.మైసూరా రెడ్డి:- ఇప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. మానవతా దృక్పథం అని మాట్లాడుతేంటే మాకు ఇబ్బందిగా ఉంటుంది. జీరో అవర్‌లో మీరేదయితే చెబుతారో ఆ ఆదేశంతో చేస్తాము. మానవతా దృక్పథం అంటే ఏమిటి సర్? వాళ్లను నేను జైలులో పెట్టానా? ఏదో ఒక కేసులో వారు ఉంటారు. దాని కోసం ఒక నోటీసు ఇవ్వమనండి. దాని మీద క్షుణ్ణంగా చెబుతాను. ప్రభుత్వానికి సంబంధం ఉన్నదా, లేదా ఒక నోటీసు రేయిజ్ చేస్తే బాగుంటుండి. లేకపోతే ఇక్కడే సమాధానం చెప్పమంటే కష్టం అవుతుంది.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో సభ్యులు లేవదీసిన అంశాలకు మంత్రులు నోట్ చేసుకున్నామని చెప్పాలని బి.ఎ.సి. లో డెసిషన్ తీసుకున్నాము. మంత్రులు నోట్ చేసుకుంటారని సి.ఎం. గారు ఫ్లోర్ ఆఫ్ ది హౌస్ కూడా చెప్పడం జరిగింది. బి.ఏ.సి.లో తీసుకున్న డెసిషన్ వద్దని చెప్పండి.

డాక్టర్ ఎం.వి. మైసూరా రెడ్డి:- బి.ఏ.సి లో తీసుకున్న డెసిషన్ వద్దని చెప్పడానికి నేను ఎవరిని?

మిస్టర్ స్పీకర్:- బి.ఏ.సి.డెసిషన్ ప్రకారం నడుపుతున్నాను.

శ్రీ కె. సాయిరెడ్డి(హుజూరాబాదు):- బి.ఏ.సి.లో సమాధానం చెప్పాలని ఇన్‌సిస్ట్ చేయడం బాగుండదని అనుకున్నాము. వీలయితే సమాధానం చెప్పవచ్చు. లేకపోతే లేదు. జీరో అవర్‌లో.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- వాళ్లందరికీ అవకాశం ఇస్తున్నారు. మాకు ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్:- ఎవరికీ రాదు. కూర్చోండి. ఐయామ్ నాట్ ఎలవింగ్ ఎనీబడీ కూర్చోండి.

(అంతరాయం)

شری سید سجاد :- اسپیکر صاحب آپ کے ذریعہ وزیر تعلیم کو توجہ دلانا چاہتا ہوں کہ ایس ایس سی کے امتحان کے پیپر افشاں ہو رہے ہیں۔ ہزاروں بچے آندھرا پردیش میں امتحان دے رہے ہیں۔ کیا وزیر تعلیم ایس ایس سی کے امتحان منسوخ کرتے ہوئے دوبارہ امتحان لینے کے تعلق سے کیا غور کر رہا ہے اور اس تعلق سے حکومت کا کیا موقف ہے۔

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, మన హానరబుల్ మెంబర్‌గారు తెలుగు నేర్చుకున్నట్లుగా కనబడుతున్నారు. ఆయనకు ముందుగా అభినందిస్తున్నాను. ఆంధ్రప్రభలో వచ్చింది ఈ విషయం. నేను చూశాను. పరీక్షలు వ్రాసి బయటకు వచ్చిన విద్యార్థులు ఇచ్చిన ప్రశ్నా పత్రం బయట ప్రింట్ చేసిన ప్రశ్నా పత్రానికి ఏమాత్రం సంబంధం లేదు. ఆంధ్ర ప్రదేశ్ పరీక్షా పత్రాలు లీక్ కావడం జరగలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారి కాన్‌సన్‌ట్రేషన్ పోతుంది. మంత్రి గారిని కొంచెం...

మిస్టర్ స్పీకర్:- ఐయామ్ నాట్ ఎలవింగ్ యు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్లా):- అధ్యక్షా, నేను గౌరవ హోం మినిస్టర్ గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మొన్న కొండపల్లి సీతారామయ్య గారిని అరెస్టు చేశారు. ఆయన చాలా అనారోగ్యంతో ఎక్కువ వయసు భారంతో ఇబ్బంది పడుతున్నారు. హోం మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఈ విషయం దృష్టిలో పెట్టుకుని అనేక కేసులు అంటున్నారు. కేసులున్న మాట వాస్తవమేకాదు. అయితే అది ఆయన అనుకున్నవి ఈ సమాజాన్ని మార్చడానికి ఆయన అనుకున్న రాజకీయ విధానాల ద్వారా ప్రచారం చేశాడు కానీ కొంతమందిని చంపాలని కానీ ఇంకొకరిని ఏదో చేయాలని కానీ కాదు. కొండపల్లి సీతారామయ్య గారిని వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను. వారిని జైలులో ఉంచితే ఇప్పటికే ఆయనను కోర్టుకి తేవాలి. అసలు కోర్టులో పెట్టారా, లేదా? తెలియదు. చాలా ముసలివాడు. దాదాపు అనారోగ్యంతో బాధపడుతున్నారు. అందుకని విప్లవకారులు వాళ్ల బాధ్యత వాళ్లు నిర్వహిస్తున్నారు. మన దృష్టిలో కొంత తప్పయితే కావచ్చు కాని కొండపల్లి సీతారామయ్యను వెంటనే బేషరతుగా విడుదల చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హోం శాఖ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు దీనిని ఆలోచించి వెంటనే విడుదల చేస్తారా? కొండపల్లి సీతారామయ్యగారు అనేకరకాలయిన ఇబ్బందులలో ఉన్నారు. అనారోగ్యంతో ఎంత బాధపడుతున్నారో మీకు మాకు తెలియదు. విడుదలకు ఒప్పకుంటూ హోంశాఖమంత్రిగారు ముఖ్యమంత్రిగారు ఆలోచించి వెంటనే కొండపల్లి సీతారామయ్యను విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు లేరు. మునిసిపల్ శాఖామాత్యుల వారు నోట్ చేసుకుని వారికి పంపిస్తారు.

·30 శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లోలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– కొండపల్లి సీతారామయ్యగారి రిపోర్ట్సు ప్రకారం ఆయనే సరండర్ అయ్యారు. యన్.వి. కృష్ణయ్య గారు వేరే రకంగా చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఐ యాం నాట్ ఎలవింగ్ ఎనీబడీ. నేను ఎలా చేయను.

శ్రీ యం. మహీధర్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది హోం శాఖమంత్రికి సంబంధించిన యిస్యూ?

శ్రీ టి. సీతారాం(ఆమదాలవలస):– వేర్ ఈజ్ ది హోం మినిష్టర్?

శ్రీ యం. మహీధర్‌రెడ్డి:– అధ్యక్షా. అంబేద్కర్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్న ఈ తరుణంలో ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి కందుకూరు పట్టణంలో దారుణ సంఘటన సంభవించింది. హరిజనులు, గిరిజనులు, వెనకబడిన తరగతులవారికి పూర్తి రక్షణ కల్పిస్తున్నారా అనే అనుమానం కూడా కలుగుతున్నది. కాలేజీ గొడవలకు సంబంధించి, జరిగిన ఘర్షణ ఆధారంగా కొంతమంది వ్యక్తులు, రౌడీ సంఘాలకు చెందిన వ్యక్తులు కలిసికట్టుగా యిద్దరు హరిజన యువకుల మీద దారుణంగా మారణాయుధాలతో దాడి చేయడం జరిగింది. గొల్లా విజయసారధి అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించడం జరిగింది. అధ్యక్షా, హోం మినిస్టర్‌గారు సభలో లేరు. తమరు వినాలి.

మిస్టర్ స్పీకర్:– నోట్ చేసుకుంటారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– నేను అనుమతించడంలేదు. నథింగ్ విల్‌గో ఆన్ రికార్డ్సు.

శ్రీ యం. మహీధర్‌రెడ్డి:– ఈ దాడులు ఒక పధకం ప్రకారం జరిగాయి. గాయపడిన రెండవ వ్యక్తిని గుంటూరు హాస్పిటల్‌లో చేర్చారు. కలెక్టర్, యస్.పి. సంఘటన స్థలాన్ని సందర్శించడం, సకాలంలో చర్యలు తీసుకోవడం జరిగినప్పటికి, ఇంత వరకు దోషులను పట్టుకోవడం మాత్రం జరగలేదు. బ్రతికిన రెండవ విద్యార్థి దోషులను గుర్తించి పేర్లు యిచ్చినా, వారి గురించి సెర్చి చెయడం. గాలింపు చర్యలు చేపట్టడం జరగలేదు. చనిపోయిన విద్యార్థి గొల్లా విజయసారధి పరీక్షలు వున్నందున టీ త్రాగడానికి సినిమా హాలుకువస్తే కాపు కాసి 20 మంది వ్యక్తులు మారణాయుధాలతో పట్టణం నడిబొడ్డున చంపడం చూస్తే ఏ యుగంలో మనం బ్రతుకుతున్నామనేది ప్రశ్నగా

మిగులుతోంది. ప్రభుత్వం, హోం శాఖమంత్రి స్పందించి వెంటనే చర్య తీసుకొని, దోషులను అందరిని అరెస్టు చేయాలని కోరుతున్నాను. మృతుల కుటుంబానికి లక్షరూపాయలు అందజేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు 304 తీసుకుందాము. ముద్దుకృష్ణమనాయుడుగారూ, మీరు మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

పిటిషన్స్ నాకు పంపించండి. దానిమీద మెన్షన్ లేదు.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, మస్కతి గారు ఫ్లోర్ లీడర్ అయినందుకు కంగ్రాట్యులేషన్స్ మీరు ఎనౌన్స్ చెయవలసి వున్నది. మాఅందరి తరపున వారికి శుభాకాంక్షలు.

మిస్టర్ స్పీకర్:– నేను అందరి తరపున కంగ్రాట్యులేషన్ చెబితే మీరందరూ చెప్పినట్లే అవుతుంది. సభ తరపున నేను కంగ్రాట్యులేషన్స్ చెబుతున్నాను.

డాక్టర్ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఒక సెకండ్ మెన్షన్ చేసి, తమకు పిటిషన్ పంపుతాను.

మిస్టర్ స్పీకర్:– మీరు పిటిషన్స్ పంపండి. నేను వ్రాసి పంపుతాను.

**రూలు– 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాజలాలను వినియోగించుటను గూర్చి.**

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, చాలా రోజుల తరువాత మన రాష్ట్రంలో అతి ముఖ్యమైన కృష్ణా నదీ జలాల వివాదం గురించి...

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్:

మిస్టర్ స్పీకర్:– ఏమి క్లారిఫికేషన్? సభ జరగాలని వుందా, లేదా? జీరో అవర్ తరువాత నా దగ్గరకు వచ్చి చెప్పాలి, అంతే. సభలో రెయిజ్ చేయకూడదు.

శ్రీ డి. చినమల్లయ్య:– మా సంగతి మీరు పట్టించుకోవడంలేదు. మాకు అన్యాయం జరుగుతూ వుంది. మా క్వశ్చన్స్ కూడా హౌస్‌లో ఏవీ రావు.

మిస్టర్ స్పీకర్:- అన్నిటిలో చినమల్లయ్య మాట్లాడినంత ఎవరూ మాట్లాడరు. దయచేసి కూర్చోండి.

శ్రీ డి. చినమల్లయ్య:- ఈ సెషన్‌లో మా సిపిఐ కి అన్యాయంజరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:- చినమల్లయ్య గారికి నోరు వుందని మాట్లాడుతున్నారు. ఆయన ఏమి మాట్లాడినా రికార్డులోకి పోదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈనాడు కరువు ప్రాంతాలకు సంబంధించి రాయలసీమలోని కరువు ప్రాంతాలు, అదే విధంగా తెలంగాణాలోని కరువు ప్రాంతాలు, ఆంధ్ర ఏరియాలోని కరువు ప్రాంతాలు, వీటన్నింటికి సంబంధించిన ముఖ్యమైన నది కృష్ణానది. కృష్ణా, తుంగభద్ర, భీమా ఈ నదులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహిస్తూ వున్నాయి. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలు కృష్ణకు ఒక ప్రక్క వున్నాయి. కృష్ణా, తుంగభద్ర ప్రక్కన రాయలసీమ, కొంత ఆంధ్రప్రాంతం వున్న విషయం మీ అందరికి తెలిసిందే. కృష్ణానది ఆంధ్రరాష్ట్రంలో చాలా ముఖ్యమైన నది. ఇరిగేషన్‌కు సంబందించి యిది చాలా ముఖ్యమైనది. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, ఈ మూడు రాష్ట్రాలకు సంబంధించి కృష్ణానది జలాల వివాదం ఎప్పటి నుండో వుంది. ఇంత పెద్ద సమస్య విషయంలో మూడు సంవత్సరాల తరువాత అసెంబ్లీలో చర్చకు అనుమతించారు. చాలా సంతోషం. ఇటువంటి అంశాన్ని చర్చించే సందర్భంలో ముఖ్యమంత్రిగారు కూడా సభలో వుంటే బాగుండేది. ఈ సమస్యకు పరిష్కారం చెప్పవలసింది ముఖ్యమంత్రిగారే.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు నా పర్మిషన్ తీసుకునే వెళ్లారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- సార్, మీరు పర్మిషన్ ఇచ్చి ఉంటారు. దానిని నేనేమి కాదనడం లేదు. ఏమి అబ్జెక్షన్ చెప్పడం లేదు. ఇంత పెద్ద సమస్యను చర్చిస్తున్నప్పుడు... ఎందుకంటే ముఖ్యమంత్రిగారు రేపు సమావేశానికి పోతున్నారు...

మిస్టర్ స్పీకర్:- 304 లో ఈ విషయం వస్తుందని వారికేమైనా కల వస్తుందా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- సార్, అటు రాయలసీమ, ఇటు తెలంగాణాలకు సంబంధించినది ఈ సమస్య. ముఖ్యమంత్రిగారు కూడా మహాబలేశ్వరంలో జరగబోయే ముఖ్యమంత్రుల సమావేశానికి వెళ్ళుతున్నారు. మరి అటువంటప్పుడు గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేకపోవడం దురదృష్టకరం అని మీకు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– సబ్జెక్టులోకి రండి·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, మీకు తెలుసు··· ఈ కృష్ణా నదీ జలాల మీద మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోఎప్పటి నుండో వివాదాలు చెలరేగుతున్నాయి· వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఎన్ని సమావేశాలు జరుపు కున్నప్పటికీ, అవి 'సామరస్యపూర్వకంగా పరిష్కరించబడలేదు· కాబట్టి సెంట్రల్ గవర్నమెంట్ వారు జస్టిస్ బచావత్ అధ్యక్షతన 1962లో కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబునల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది· వారు అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి, వారు ఏ ప్రాతిపదిక తీసుకొన్నారంటే, 75 పర్సెంట్ డిపెండబిలిటీ అంటే ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒక సంవత్సరం కరువు వస్తుంది, కాబట్టి రైతులకు మూడు సంవత్సరాలకు ఎస్యూర్డ్ వాటర్ ఇవ్వవచ్చునని, ఆ ప్రాతిపదికగా 1894–95 నుండి 1971–72 వరకు అంటే 78 సంవత్సరాలలో కృష్ణానదిలో ప్రవహించే నీటిని తీసుకొని అందులో 2060 టి·ఎం·సి·ల ఎస్యూర్డ్ వాటర్ అందులో ఉందని చెప్పి ఉన్నారు· 75 పర్సెంట్ డిపెండబిలిటీ క్రింద మూడు రాష్ట్రాలకు పంచడం జరిగింది· ఏ విధంగా పంచారంటే, 1960 సంవత్సరం నాటికి ఉన్న ప్రాజెక్టులు కాని, అండర్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న ప్రాజెక్టులను కాని వాటి అన్నింటిని కూడ·····

Mr. Speaker:- I have already asked the Floor Leaders and the Government also. His speach will continue after ten minutes Now it is tea break.

(The House then adjourned at 11-42 A.M.)

**సభతిరిగి ఉదయం 11–58 గం||లకు సమావేశమైనది·**

(శ్రీ కె· ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు·)

**సభాసమక్షములో వుంచిన పత్రములు·**

**Mr. Chairman** – All papers are deemed to have been laid on the Table of the House.

A.P. Excise Rules, 1969.

Copies of the following notifications with which certain amendments are issued to the Andhra Pradesh Excise Rules, 1969, as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

1. G.O.Ms.No. 838, Rev,(Ex-II) Dept. Dt.21-9-1991
2. G.O.Ms.No. 948, Rev,(Ex-II) Dept. Dt.24-10-1991
3. G.O.Ms.No. 229, Rev,(Ex-II) Dept. Dt.28-2-1991
4. G.O.Ms.No. 879, Rev,(Ex-II) Dept. Dt.22-8-1992
5. G.O.Ms.No. 880, Rev,(Ex-II) Dept. Dt.22-8-1992
6. G.O.Ms.No. 881, Rev,(Ex-II) Dept. Dt.22-8-1992
7. G.O.Ms.No. 1123, Rev,(Ex-II) Dept. Dt.10-11-1992

Annual Report of the A.P. Beverages Corporation Limited for the year 1987-89.

Copy of the Annual Report of the A.P. Beverages Corporation Limited for the year 1987-89 as required under Section 619-A (3) of the Companies Act, 1956.

G.O.Ms.No. 498 G.A. (Ser-A) Dt. 12-8-1991
G.O.Ms.No. 138 G.A. (Ser-A) Dt. 12-3-1992.

* * *

Copy in each of G.O.Ms.No. 498, G.A. (Services-A) dated 12-8-1991 and G.O.Ms.No. 138, G.A. (Services-A) Dt. 12-3-1992 in which certain amendments were issued to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 as required under Article 320 (5) of the Constitution of India.

G.O.Ms.No. 129 G.A.(Services-A) Dt.9-3-1992

Copy of G.O.Ms.No. 129 G.A. (Services-A) Dated 9-3-1992 with which Ad-hoc Regulation was made excluding direct recruitment to the post observer in the A.P. Public Service Research Laboratories from the purview of A.P. Public Service Commission as required under Article 320(5) of the Constitution of India.

(1) అభ్యర్థన నెం. XXV - గిరిజన సంక్షేమం
(2) అభ్యర్థన నెం. XXVI - గిరిజన ఉపప్రణాళిక
(3) అభ్యర్థన నెం. XXIV - సాంఘిక సంక్షేమం
(4) అభ్యర్థన నెం. XXVII - మహిళ, శిశుసంక్షేమం

Sri Kudipudi Prabhakara Rao:- Sir, with your permission and on behalf of Sri K. Bhim Rao, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 136,62, 47, 000/- undr Demand No. XXV - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 34,79,72,000/- under Demand No. XXVI - Tribal Sub-Plan."

Sri M. Narasimha Reddy:- Sir, With your permission on behalf of the Minister for Social Welfare Sri S. Chandrasekhar, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 508,39,72,000/- under Demand No. XXIV-Social Welfare.

Smt. M. Varalakshmi:- Sir, with yor permission, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs. 74,30,83,000/- under Demand No. XXVII - Women and Child Welfare."

Mr. Chairman:- Demands moved.
All Cut motions are deemed to have been moved.

**DEMAND No. XXIII-LABOUR AND EMPLOYMENT, Rs. 18,42,98,000**

**DEMANDS FOR GRANTS FOR THE YEAR 1993-94.**

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.18,42,98,000/- for Labour and Employment by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా రాజేందర్‌నగర్, మొయినాబాద్, శంషాబాద్, శంకర్‌పల్లి మండలాలలో ఉన్న పోల్ట్రీస్‌లో, ద్రాక్షతోటలలో పనిచేయుచున్న వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలను అమలు పర్చనందుకు నిరసనగా.

Sri P. Chalapathi Rao

To reduce the allotment of Rs. 18,42,98,000/- for Labour and Employment by Rs. 100/-

For failing to fill up the vacant posts in various Government Departments resulting on disrupted functioning in the State of Andhra Pradesh.

Sri M. Raghuma Reddy

To reduce the allotment of Rs. 47,33,71,000/- for Industries by Rs. 100/-

For having the highest number of strikes and Lockouts i the country in comparison with other States thus effecting the livlihood of our work force.

Sri A. Madhava Reddy.

To reduce the allotment of Rs. 47,33,71,000/- for Industries by Rs. 100/-

Sri D. China Mallaiah.

To reduce the allotment of Rs. 47,33,71,000/- for Industries by Rs. 100/-

రాష్ట్రములో పరిశ్రమలకు కరెంటు సరఫరాచేయబడుట లేనందున అనేక పరిశ్రమలు మూతపడుచున్నవి. పరిశ్రమలు మూతపడకుండా తగిన చర్యలు చేపట్టబడుట లేనందుకు నిరసనగా

**DEMAND NO. XXIV-SOCIAL WELFARE-Rs. 508,39,72,100**

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రములో గృహములు నిర్మించుటకు మంజూరుచేస్తున్న 8 వేలు రూపాయలు సరిపోనందున ఒక్కొక్క గృహమునకు 15 వేలు రూపాయలు చొప్పున పెంచమని కోరినను పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రములో హాస్టల్ విద్యార్థులకు ఇప్పటి ధరలనుబట్టి స్కాలర్‌షిప్‌లు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

హరిజనులకు, బలహీనవర్గాలకు ఇండ్ల స్థలములు కేటాయించుటకు సరయిన వ్యయం మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో హరిజనులకు నింపవలసిన పోస్టులు అన్ని డిపార్టుమెంటులలో ఇంత వరకు నింపబ (ఉద్యోగాలు) ఎటువంటి చర్యతీసికోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

వృద్ధాప్య పింఛనులను ఒక్కొక్కరికి నెలకు రు.300 నుండి కనీసం రు.100 లక్కైనా పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు ఆరోగ్య వసతి కల్పించేందుకు సంక్షేమ శాఖలో మెడికల్ విభాగాన్ని ఏర్పాటుచేసి నెలకొకసారి మెడికల్ చెకప్ చెయించే ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

గుంటూరు జిల్లా, కొల్లూరు మండలం, చింతల్లంక గ్రామ హరిజనవాడకు చెందిన నిరుపేదలు గత అనేక సంవత్సరాలుగా ఇండ్ల స్థలములు మంజూరు కొరకు అనేక పర్యాయములు నిజ్ఞప్తులు చేసుకున్నప్పటికీ, వారికి యిండ్ల స్థలములు మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలను పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

సాంఘిక సంక్షేమ హాస్టళ్ల భవనాల నిర్మాణానికి చాలినన్ని నిధులను కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

ఎస్.సి.లకు కేటాయించిన ఇళ్ల స్థలాలకు మెరక చేసుకొనేందుకు నిధులను మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

ఎస్.సి కోకాలనీలలో పౌరసదుపాయములు కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

ఎస్.సి. లప్పై జరిగే అత్యాచారాలను విచారించేందుకు ఉద్దేశించబడిన సంచార న్యాయ స్థానాలకు తగిన వాహనాలను మంజూరు చేయనుందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

కులాంతర వివాహములను చేసుకునేవారికి తగిన ప్రోత్సాహకాలను ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

అయ్యాల్సైన వృద్ధులందరికీ వృద్ధాప్య పింఛనులు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

హరిజనవాడల్లో కమ్యూనిటీహాళ్ల నిర్మాణం కోసం ఒక్కహాలు నిర్మాణ వ్యయాన్ని లక్ష రూపాయలకు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

బి.సి. విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్పులను మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

సాంఘీక సంక్షేమ హోష్టళ్ళ విద్యార్థులకు నాణ్యమైన పెట్టెలు, పళ్ళెములు గ్లాసులు దుప్పట్లు, దుస్తులు సకాలంలో సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

సాంఘీక సంక్షేమ హోష్టళ్ళలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, నోట్‌పుస్తకాలను విద్యాసంవత్సరం ప్రారంభంలోనే సరఫరా చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

బలహీన వర్గముల గృహనిర్మాణ పథకం కింద నిర్మించే గృహ వ్యయం రు.8 వేలు చాలనందున రు. 15 వేలకు పెంచనందుకు నిరసనగా.

630. Sri Md. Rajab Ali:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

హరిజన, గిరిజన, బడుగు వర్గాల ప్రజలక్కై పక్కా గృహాలకు, ప్రస్తుతం ఇస్తున్న 8000 ల నుండి నేటి ధరలకనుగుణంగా, దీన్ని పెంచి, 12000 వేలు శాంక్షన్ కావాలని కోరుతున్న పేద ప్రజల కోర్కెను మన్నించలేని ప్రభుత్వ విధానానికి నిరశనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో షెడ్యూలు కులాలు, గిరిజనులు మరియు వెనుకబడిన జాతుల వారు ఇండ్లులేక అతి నికృష్టంగా నివశించుట జరుగుతుంది. వారి నివాసాలక్కై స్థలాలు యివ్వటంలో మరియు పక్కా గృహాలను నిర్మించుటలో శ్రద్ధచూపని విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రవ్యాప్తంగా, బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాలు ఇప్పించుటలో జాప్యం చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రమంతటా హరిజన, గిరిజనులపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టుటలో వైఫల్యం చెందిన ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

634. Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

కృష్ణాజిల్లా మొవ్వ మండలం యద్దనపూడి హరిజనవాడకు అప్రోచ్‌రోడ్డును వేసి మెటలింగు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

సాంఘీక సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు సోప్ మరియు ఆయిల్ బిల్లును నెలకు రు.30 లకు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

కృష్ణాజిల్లా మొవ్వ మండలం యద్దనపూడి గ్రామ హరిజనులకు ఇళ్ల స్థలాలను సేకరించి పంపిణీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

కృష్ణాజిల్లా ఘంటసాల మండలం పల్లెవాని మాలపల్లి వాస్తవ్యులకు ఇళ్ల స్థలాలను సేకరించి పంపిణీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

కృష్ణాజిల్లా, మొవ్వ మండలం, నర్సింపాలెం హరిజనవాడకు జి.సి.హెచ్.కె రోడ్డు నుండి అప్రోచ్‌రోడ్డు వేయుటకు స్థలం సేకరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రజకుల దోబీఖానాలను నిర్మించేందుకు చాలినన్ని నిధులను మంజూరు చేయనందుకు నిరశనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

ప.గో. జిల్లా, పోడూరు మండలము, పండిత విల్లూరు గ్రామము పేదహరిజనపేటలో మంజూరు అయిన ఇండ్ల స్థలమును పూడ్చుటకు గ్రాంటు మంజూరు చేయనందుకు నిరశనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలంలోని బి.సి. హాస్టలు నిర్మాణము పూర్తి చేయనందుకు, బి.సి విద్యార్థులకు వసతి కలిగించనందుకు నిరశనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

ప.గో. జిల్లా, పోడూరు మండలం గుమ్మలూరు పంచాయితీ ప్రైడాన (బి.సి. ఏరియా) లో గృహములు నిర్మించులకు గృహాలు మంజూరు కానందుకు నిరసగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

ప.గో. జిల్లా పోడూరు మండలం పండితవిల్లూరు గ్రామములోని పేదహరినపేటకు ఇందిరా అవాస్ యోజన స్కీము క్రింద గృహములు నిర్మించుటకు గృహములు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలము, తూర్పుపాలెం పంచాయతీలో మంగళ్లకు, కాపులకు గృహములు నిర్మించుటకు గృహములు మంజూరుచేయనందుకు నిరశనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీం పట్నం నియోజకవర్గములోని బి.సి హాస్టల్స్‌లో ఎస్.సి. హాస్టల్స్‌లో నీటిసరఫరా, సరిగాలేనందుకు, హాస్టల్ విద్యార్థులకు సౌకర్యము కలిగించ నందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

రాష్ట్రంలో వ్యవసాయకూలీలకు, వృద్ధులకు పెన్షన్స్ క్రొత్తగా మంజూరి యివ్వ బడుటలేనందుకు పెరుగుచున్న ధరలకు సరిపడే విధంగా పెంచుటకు ప్రభుత్వం ఆలోచించ బడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

ఎస్.సి., ఎస్.టి.లపై జరుగుతున్న ఉన్నత కులాల దౌర్జన్యాలను అరికట్టులకు జిల్లాల వారీగా కమిటీలు వేసి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టబడలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

బి.సి. విద్యార్థులైన ఎల్.ఎల్.బి. చదివేవారికి అందరికి కాక కొందరికి మాత్రమే స్కాలర్‌షిప్ ఇస్తూ అందరికీ ఇవ్వలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

వెనుకబడిన కులాల విద్యార్థులకు ఉద్యోగులకు, రోష్టర్ పాయింటులలో జరిగిన అవకతవకలను సరిచేయుటకుగాను బ్యాక్‌లాగ్ పద్ధతి ప్రవేశపెట్టబడనందున అనేక బి.సి. పోస్టులు భర్తీచేయబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

వెనుకబడిన కులాల వారికి ఎస్.సి.ల మాదిరిగా ప్రత్యేకబడ్జెటు కేటాయింపులు చేయ బడుటలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

ఎస్.సి.ల మాదిరిగా చేతివృత్తుల వారికి మిగులు భూముల పంపకములో అదే విధంగా భూములలు కొనియిచ్చి లోన్ మరియు గ్రాంట్లు యిచ్చి వ్యవసాయభివృద్ధికి ఆర్థిక తోడ్పాటు యివ్వబడులేనందుకు నిరసనగా.

Sri K. Ramakanth:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

For not increasing the number of people in Andhar Pradesh who receive old age pension.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

For not providing an adquate number of working womens hostels in Andhra Pradesh.

Sri Siva Rama Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

For not increasing the cost of the weaker section house unit keeping rampant inflation in view in Andhra Pradesh.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

In protest due to the stopage of new social wefare hostels in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

In protest for not linking the meass charges in Government hostels for studets from ST, SC, and BC communities, from the market prices tp protect these section students from runaway inflation.

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

For reducing the weaker section housing programme into a farce in the State of Andhra Pradesh.

Sri M.V. Krishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

For failing to provide adequate government owned builings to house all the Social Welfare Hostels in the State of Andhra Pradesh.

B. Satyanarayana Murthy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

An expression of our regret in mentioning that the environment arround the welfare hostels in the State leave much to be desired.

Sri P.V. Krishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

For failing to include the community 'Koruakula' in the list of Backward Classes in the state of Andhra Prades.

Sri M.B. Chowhan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

1992-93 విద్యా సంవత్సరంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లాకు ఒకటి రెండు మంజూరుచేస్తూ ఈ బడ్జెట్ నుండి భవనాల నిర్మాణానికి, టీచింగ్, నాన్-టీచింగ్ స్టాఫ్‌కు తగు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri A. Sudarshan:- I beg to move:

To reduce the allotment of Rs.508,39,72,000/- for Social Welfare by Rs.100/-

In protest of the State Governments inability of spending in full the allotments made in the budget on social wefare in Andhra Pradesh.

Mr. Chairman :- Cut Motions moved:

DEMAND NO. XXV - TRIBAL WELFARE - Rs.136,62,47,000/-

Sri P. Ramaiah:- I beg to move:

To reduce the allotment of Rs.136,62,47,000/- for Social Welfare by Rs.100/-

ఏజన్సీ ప్రాంతాలలో గిరిజనులు సేకరించే అటవీ ఉప ఉత్పత్తులైన చింతపండు, చీపుర్లు, విప్పపువ్వు, జీగరు మొదలగువాటికి గిరిజన సహకార సంస్థ తక్కువ ధరలను చెల్లిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.136,62,47,000/- for Social Welfare by Rs.100/-

కృష్ణాజిల్లా, ఘంటసాల మండలం, తెలుగురావుపాలెం గిరిజన కాలనీలో కమ్యూనిటీ హాలును నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.136,62,47,000/- for Tribal Welfare by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గములో రెండు గిరిజన వసతి గృహాల గురించి విజ్ఞప్తి చేసినా గిరిజన అభ్యున్నతికి తోడ్పడనందుకు నిరసనగా.

Sri K. Rama Kanth:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.136,62,47,000/- for Tribal Welfare by Rs.100/-

For not providing safe and adequate hostel fecilities to boys and girls to serve the needs of students from the Scheduled Tribes in Andhra Pradesh.

Sri P. Aruna:- I beg to move:

To reduce the allotment of Rs.136,62,47,000/- for Tribal Welfare by Rs.100/-

For not implementing the Chief Minister's assurance in the Assembly for providing rupees 2 crores each for development of Tribal areas in the Seethampeta and Parvatipuram I.T.D.A.'s in the districts of Srikakulam and Vizianagaram.

Sri P. Narayanaswamy Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.136,62,47,000/- for Tribal Welfare by Rs.100/-

For not involving tribals in the afforestration programmes thus contributing to the failure of afforestation activity.

Sri D. Chinna Mallaih:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.136,62,47,000/- for Tribal Welfare by Rs.100/-

ఇందుర్తి నియోజకవర్గములో కల ట్రైబల్ లంబాడీలకు ఇండ్లవసతులు, నీటివసతులు, రోడ్ల నిర్మాణం పాఠశాల వసతులు కల్పించటములో వైఫల్యము చెందుతున్నందుకు నిరసనగా

Sri M.B. Chowhan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.136,62;47,000/- for Tribal Welfare by Rs.100/-

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు అవసరాలను తీర్చడానికి, గిరిజన ప్రాంతల్లో ఆశ్రమ పాఠశాలలు, పాఠశాలల భవనాలు మంజూరిచెయనందుకు, ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపడనందులకు నిరసనగా.

Mr. Chairman:- Cut Motions moved:

DEMAND NO. XXVI - TRIBAL SUB-PLAN - Rs.34,79,72,000/-

Sri N. Yethiraja Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.34,79,72,000/- for Tribal Sub-plan by Rs.100/-

For failing to create an extreemist free cliamate in the tribal areas of the State of Andhra Pradesh.

Mr. Chairman:- Cut Motions moved:

**DEMAND NO. XXVII - WOMEN AND CHILD WELFARE - Rs.74,30,83,000/-**

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.74,30,83,000/- for Women & Child Welfare by Rs.100/-

బలహీనవర్గాల మహిళలకు ప్రసూతి అలవెన్సు పథకాన్ని సక్రమంగా అమలు జరపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.74,30,83,000/- for Women & Child Welfare by Rs.10/-

గ్రామీణ ప్రాంతాలలో, ఎస్.సి., ఎస్.టి. తదితర బలహీనవర్గాలకు చెందిన మహిళలకు మరుగుదొడ్లు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.74,30,83,000/- for Women & Child Welfare by Rs.10/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గము శిశుసంక్షేమ పథకం (ఐ.సి.డి.ఎస్.) దుర్వినియోగాన్ని అరికట్టనందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.74,30,83,000/- for Women & Child Welfare by Rs.10/-

రాష్ట్రంలో సగభాగం మహిళలు వున్నా, ఉద్యోగాలలో స్థానిక సంస్థలలోని పదవులలో రాజకీయపరంగా రిజర్వేషన్లలో అవకాశం కల్పించబడు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.74,30,83,000/- for Women & Child Welfare by Rs.10/-

స్త్రీలకు, శిశువులకు రక్షణ కల్పించే నిమిత్తం పౌష్టికాహార పోషన కార్యక్రమాలు ప్రసూతి చికిత్సా కేంద్రాలు చేపట్టటములో వైఫల్యము చెందినందుకు నిరసనగా.